RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



భారత శక్తి®
తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:206 హైదరాబాద్, మంగళవారం, 18 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

# 'కోడ్' అమలులో లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులివ్వండి.. సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్: కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ అధికారులతో జరిపిన సమీక్షలో కీలక ఆదేశాలు జారీ చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున.. ఈ కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కొత్త కార్డులకు సంబంధించి పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. ఇప్పటికే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కొత్త వారితో పాటు కార్డులు ఉన్నవారు సైతం కొత్తగా సభ్యులను చేర్చేందుకు దరఖాస్తులు చేస్తున్నారు. ఈ విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు.



# పిట్రోడా 'చైనా' వ్యాఖ్యలపై కాంగ్రెస్ వివరణ

న్యూఢిల్లీ: చైనాతో మనదేశం మొదటిరోజు నుంచి ఘర్షణాత్మకంగానే ఉందని, చైనాను శత్రువులా చూడటం భారత్ మానుకోవాలని శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు వివాదం కావడంతో కాంగ్రెస్ పార్టీ వివరణ ఇచ్చింది. పిట్రోడా వ్యాఖ్యలు పార్టీ అభిప్రాయం కాదని, ఆయన మాటలు పార్టీ వైఖరిని ప్రతిబింబించడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ (వరణ ఇచ్చారు.



"చైనాపై శామ్ పిట్రోడా అభిప్రాయాలు భారత జాతీయ కాంగ్రెస్ అభిప్రాయం ఎంత మాత్రం కాదు. విదేశాంగ విధానం, భద్రత, ఆర్థికపరంగా చైనా ఇప్పటికీ సవాలుగానే ఉంది" అని జైరాం రమేష్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. చైనాపై భారత్ వైఖరిని కాంగ్రెస్ పదేపదే ప్రశ్నిస్తూనే ఉందని, 2020 జూన్ 19న చైనాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'క్లీన్ చిట్' ఇవ్వడాన్ని కూడా ప్రశ్నించిందని అయన తెలిపారు. చివరిగా 2025 జనవరి 28న కూడా చైనాపై కాంగ్రెస్ ఒక ప్రకటన చేసిందన్నారు. మనకెదురవుతున్న సవాళ్లపై చర్చించి, సమష్టిగా నిర్ణయం తీసుకునే అవకాశాన్ని ఇటీవల పార్లమెంటు తోసిపుచ్చడం విచారకరమని అన్నారు.

శామ్ పిట్రోడా ఓ ప్రముఖ వార్తసంస్థకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో, చైనాతో భారత్‌కు వచ్చే ముప్పు ఏమిటో తనకు అర్థం కావడం లేదని, చైనాను భారత్ మొదట్నించీ శత్రువుగానే చూస్తోందని, ఘర్షణాత్మక వైఖరి అవలంభిస్తోందని అన్నారు. ఈ విధానంతో దేశానికి కొత్త శత్రువులు పుడుతున్నారని, భారత్‌కు సరైన మద్దతు దొరకడం లేదని అన్నారు. భారత్ తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు.

# ఆ బిల్లుపై మోదీని ఒప్పించే దమ్ముందా.. సంజయ్?: మహేశ్ కుమార్ గౌడ్ సవాల్



హైదరాబాద్: భాజపా నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు తెస్తామని.. ఈ బిల్లును 9వ షెడ్యూల్‌లో పెట్టించే దమ్ముందా? అని సంజయ్‌ను ప్రశ్నించారు.

గాంధీ భవన్‌లో జరిగిన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. "బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీని ఒప్పించే దమ్ముందా.. బండి సంజయ్? దేశవ్యాప్త కులగణనకు మోదీని అడిగే సత్తా ఉందా? దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా భవిష్యత్తు బీసీలదే. భాజపా, భారాసలు బీసీ నేతను సీఎంని చేయగలవా? బీసీ నేతను సీఎం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉంది"అని అన్నారు.

# మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి...


## దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత

న్యూఢిల్లీ : ఫిబ్రవరి 17,

ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితవే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్ పో లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ ల్లో 20 ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు.

# దిల్లీలో భూకంపం.. 'బూమ్' శబ్దం ఎందుకొచ్చింది..?

దిల్లీ: దేశ రాజధాని దిల్లీ పరిసర ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజామున భూకంపం సంభవించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు



(సంభవించిన సమయంలో కొన్ని సెకన్ల పాటు పెద్ద శబ్దం వినిపించింది. అసలు ఆ శబ్దానికి గల కారణాలను నిపుణులు వెల్లడించారు.

తక్కువ లోతున ఉండే భూకంప కేంద్రం ఏర్పడినప్పుడు ప్రకంపన సమయంలో ఈ బూమింగ్ శబ్దాలు (%దీశీశీఎ ంశీబఅస%) వినిపిస్తుంటాయి. ఆ సమయంలో భూమిపై ప్రకంపనలు రావడంతోపాటు, స్వల్పకాలం వచ్చిన భూతరంగాలు గాలిలో కలిసి ధ్వని తరంగాలుగా ఏర్పడతాయని యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. అధిక ఫ్రీక్వెన్సీ కంపనాల కారణంగా 'బూమ్' శబ్దం వస్తుందని పేర్కొంది. కొన్నిసార్లు కంపనాలు జరగకపోయినప్పటికీ.. ఈ భారీ శబ్దాలు వెలువడేందుకు అవకాశం ఉంది. భూమి ఉపరితలం నుంచి 70 కి.మీ. లోతులో ఉంటే షాలో ఫోకస్ ఎర్త్‌క్వేక్స్‌గా పరిగణిస్తారు. కేంద్రం లోతు ఎంత తక్కువగా ఉంటే.. అంత ఎక్కువగా శబ్దాలు వినిపిస్తాయి. ఈరోజు దిల్లీ, బిహార్‌లో వచ్చిన ప్రకంపనల్లో భూకంప కేంద్రాలు 5 కి.మీ నుంచి 10 కి.మీ లోతులోనే ఉన్నాయి. దిల్లీ సీస్మిక్ జోన్ 4లో ఉంది.

దేశాన్ని నాలుగు భూకంప మండలాలుగా విభజించారు. మండలం-2 అనేది 4.9 కన్నా తక్కువ తీవ్రత ఉండే ప్రాంతం. దేశ భూభాగంలో ఇది 40.93 శాతం. కర్ణాటక పీఠభూమి, ద్వీపకల్ప ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. మూడో మండలం 5-5.9 తీవ్రతను కలిగిఉంటుంది. ఇది దేశ విస్తీర్ణంలో 30.79 శాతం. పంజాబ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బిహార్, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలతో పాటు కేరళ, గోవా, లక్షద్వీప్ దీవులు ఇందులో ఉన్నాయి.

భూకంప మండలం-4లో అధికస్థాయి భూకంపాలు (6-6.9) వస్తాయి. దేశంలో 17.49శాతం భూభాగం ఇటువంటిదే. ఇందులో జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, దిల్లీ, సిక్కిం, ఉత్తరప్రదేశ్‌లోని ఉత్తర ప్రాంతాలు, బిహార్, పశ్చిమ్ బెంగాల్, మహారాష్ట్ర పశ్చిమ తీరం, రాజస్థాన్‌లు ఉన్నాయి. మండలం-5లో 7కన్నా ఎక్కువ తీవ్రమైన భూకంపాలు సంభవిస్తాయి.



భారత శక్తి
VOICE OF INDIAN

# మహిళల భద్రత... అందరి బాధ్యత

స్త్రీలను అమ్మదేవతలుగా భావించి పూజించే ఆధ్యాత్మిక సాంస్కృతిక వారసత్వం మనది. కానీ, ఉమెన్ పీస్ అండ్ సెక్యూరిటీ ఇండెక్స్ 2023/24లో 177 దేశాల సరసన ఇండియాకు 128వ ర్యాంకు దఖలుపడింది. దేశీయంగా మహిళలకు ఏపాటి రక్షణ లభిస్తోందన్న దానికి ఆ స్థానమే సమాధానమిస్తోంది. మరీ ముఖ్యంగా అమ్మాయిల వెంటపడి వేధిస్తున్న ప్రేమోన్మాదులు ఎంతకైనా తెగిస్తున్నారు. పెళ్లికి ఒప్పుకోవడం లేదన్న కోపంతో నిరుడు హైదరాబాద్‌లోని గోపన్‌పల్లిలో యువతి ప్రాణం తీశాడొక దుర్మార్గుడు. ఏపీలోని బద్వేలులోనూ గతేడాది ఒక ఇంటర్ విద్యార్థిని అలాగే బలైపోయింది. ప్రేమను నిరాకరించిందని బాపట్ల జిల్లాలో ఒక ప్రబుద్ధుడు ఇటీవల బాలికతో పాటు ఆమె కుటుంబంపై కత్తితో దాడిచేశాడు. అదే కారణంతో తాజాగా అన్నమయ్య జిల్లాలో ఒక సైకో మరీ పైశాచికంగా ప్రవర్తించాడు. యువతి నోట్లో యాసిడ్ పోసి, కత్తితో పొడిచి ఉసురు తీసేందుకు యత్నించాడు. ఇలాంటి ఘోరాలు దేశవ్యాప్తంగా కోకొల్లలు. ప్రేమోన్మాదుల వికృత వేధింపులు భరించలేక ఎందరో అమ్మాయిలు బలవన్మరణాలకూ పాల్పడుతున్నారు. కరడుగట్టిన పితృస్వామ్య భావజాలమే దేశీయంగా మహిళా సాధికారతకు ప్రధాన ప్రతిబంధకమవుతోంది!

సర్కారీ లెక్కల ప్రకారం 2014లో ఇండియాలో మహిళలపై నేరాలకు సంబంధించి 3.37 లక్షల కేసులు నమోదయ్యాయి. ఎనిమిదేళ్లలో అవి 31శాతం మేర ఎగబాకాయి. అంతర్జాలం, సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న అశ్లీల చిత్రాలు, వీడియోలకు తోడు విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యం, మాదకద్రవ్యాల వినియోగంతో మనుషుల్లో పశుప్రవృత్తి కోరలు చాస్తోంది. ఆడ పిల్లల్ని వేధించడాన్ని, ఇష్టారాజ్యంగా ప్రవర్తించడాన్ని హీరోయిజంగా చూపిస్తున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌లూ యువతను దారితప్పిస్తున్నాయి. స్త్రీలను ఆటబొమ్మలుగా చిత్రీకరించే పెడపోకడలు పెరిగిపోతుండటంతో పనిప్రదేశాలూ బహిరంగ స్థలాలు.. ఇలా అన్నిచోట్లా మహిళల భద్రత ప్రశ్నార్థకమవుతోంది. సామాజిక మాధ్యమాల్లోనూ అమ్మాయిలపై రోత వ్యాఖ్యల దాడి నిరంతరంగా కొనసాగుతోంది. నవతరం నైతిక విద్యకు దూరమవుతున్న కొద్దీ దేశ భవిష్యత్తుపై చీకట్లు దట్టమవుతున్నాయి. బడి వయసు బాలురూ అమ్మాయిలపై హేయ నేరాలకు ఒడిగడుతుండటమే దీనికి నిదర్శనం. ఈ దుస్థితిని నివారించాలంటే పాఠశాల దశ నుంచే పిల్లలకు మంచీచెడులు బోధించాలి. సమాజంపై విస్తృతంగా ప్రభావం చూపించే సినిమాలు, ఇతర దృశ్యమాధ్యమాలు, కళారూపాలు ఏవైనా సరే, విలువలతో కూడిన ఆదర్శనీయ వ్యక్తిత్వాలకే నాయక స్థానమివ్వాలి!

పిల్లల వ్యక్తిత్వ నిర్మాణంలో, సమాజం పట్ల వారి దృక్పథాన్ని తీర్చిదిద్దడంలో కుటుంబానిదే కీలక పాత్ర. కుటుంబసభ్యుల వాత్సల్య ప్రోత్సాహాలే పిల్లల భవితను నిర్దేశిస్తాయి. తెలిసో తెలియకో లేదా పురుషాధిక్య ఆలోచనలతోనో ఇళ్లలో అబ్బాయిలను అతిగా ముద్దు చేసే ధోరణులు లింగ వివక్షను పెంచి పోషిస్తున్నాయి. మహిళల పురోగతికి అవే గొడ్డలిపెట్టు అవుతున్నాయి. తల్లిదండ్రుల మద్దతుతో ఎందరో అమ్మాయిలు నేడు అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారు. మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలనూ వెన్నుతట్టి ముందుకు నడిపించే అలాంటి వాతావరణం ప్రతి కుటుంబంలోనూ పాదుకొనాలి. అమ్మానాన్నలు ప్రేమాభిమానాలతో మెలిగితే బయట గోముఖవ్యాఘ్రాల గుప్పిట చిక్కే ప్రమాదం అమ్మాయిలకు తప్పుతుంది. ప్రేమోన్మాదుల ఆగడాలతో పాటు స్త్రీలపై అన్ని రకాల దాష్టీకాలను అరికట్టడంలో పోలీసుల సత్వర స్పందన, వేగవంతమైన విచారణలు, కఠిన శిక్షల విధింపు వంటివి తోడ్పడతాయి. అలాంటి చట్టబద్ధమైన పాలనకు ప్రభుత్వాలు పూనికవహిస్తేనే దేశీయంగా నిజమైన మహిళాభ్యుదయం సాకారమవుతుంది!

# టెక్నాలజీ సాయంతో గంజాయి పట్టివేత

నెల్లూరు, ఫిబ్రవరి 17,

నెల్లూరు గంజాయి రవాణాకు స్టాక్ పాయింట్‌గా మారిందన్న ఆరోపణలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఒరిస్సాతోపాటు ఏపీలోని విశాఖ ప్రాంతాల నుంచి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు నిత్యం గంజాయి అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. తరచూ హైవేపై పోలీసుల తనిఖీల్లో విలువల కొద్దీ పట్టుబడుతున్న గంజాయి నిల్వలే అందుకు నిదర్శనం. గంజాయి రవాణా స్టార్టింగ్ పాయింట్ నుంచి డెలివరీ పాయింట్ వరకు నేరుగా ఒకేసారి సరఫరా చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే నిత్యం వాటిపై నిఘా ఉండడం. విశాఖ నుంచి నేరుగా ఒక్కసారిగా తమిళనాడు లేదా కర్ణాటక లకు తరలించడం సాధ్యం కాకపోవడంతో నెల్లూరును స్టాక్ పాయింట్‌గా ఏర్పాటు చేసుకుని ఇక్కడి నుంచి అనువైన రోజున ఇతర రాష్ట్రాలకు తరలిస్తోంది గంజాయి మాఫియా. ఈ క్రమంలోనే పక్కా సమాచారం పోలీసులకు అందింది. ఇటీవల నెల్లూరు నగరంలో గంజాయి వాడకం ఎక్కువ కావడంతో నిత్యం ఏదో ఒకచోట అల్లర్లు, ఘర్షణలు, హత్యలకు కూడా దారి తీసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇందులో భయానకరమైన విషయం ఏంటంటే ఇటీవల కాలంలో విద్యార్థులు కూడా గంజాయి బానిసలుగా మారుతున్నారు. నెల్లూరు పోలీసులు నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్‌లో గంజాయి సేకరిస్తున్నది అధిక సంఖ్యలో విద్యార్థులుగా గుర్తించి పోలీసులే షాక్ అయ్యారు. నిత్యం నిఘా ఉంచిన గంజాయి విక్రయాలు ఎక్కడ జరుగుతున్నాయి. ఎక్కడినుంచి కొనుగోలు చేస్తున్నారు. గంజాయి సేవించడం అనేది ఎక్కడ జరుగుతుంది అన్న విషయంలో పోలీసులు చాలా రోజులుగా సమాచారం రాబట్ట లేకపోయారు. తాజాగా నెల్లూరు నగరంలోని మూతపడ్డ ట్రస్ట్ హాస్పిటల్ ఆవరణలో స్మైలింగ్ సహా గంజాయి సేవించే వారు అధికంగా వస్తూ పోతున్నట్లు గుర్తించారు. నేరుగా అక్కడకు పోలీసులు వెళ్లాలంటే దాడులకు




తెగబడే అవకాశం ఉంది. అలాగని ఫార్మర్లను పంపిన కూడా ప్రమాదం. కాబట్టి అక్కడ గంజాయి జాడ నిర్ధారించుకునేందుకు నెల్లూరు పోలీసులు టెక్నాలజీని ఉపయోగించారు. డ్రోన్ల సాయంతో ఆ పరిసరాలన్నీ వీడియో రికార్డ్ చేసి అక్కడ అనుమానిత వ్యక్తులు వస్తూపోతుండడం అలాగే గంజాయి సేవిస్తున్న విషయాన్ని నిర్ధారించుకున్నాక పోలీసులు ఒక్కసారిగా రైడ్ నిర్వహించారు. గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఒకడు.. సజ్జా సాయి. ఆటోడ్రైవర్‌గా ఉన్న సాయి నెల్లూరులో గంజాయి పెడలర్ గా వ్యవహరిస్తున్నాడు. అజీజ్ అనే మరో వ్యక్తి ఒరిస్సా నుంచి భారీగా గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు విచారణలో తేల్చారు. ఇక తోసిఫ్ అనే వ్యక్తి ఈ ఇద్దరి నుంచి తీసుకుని గంజాయి అమ్ముకుంటున్న వ్యక్తిగా గుర్తించారు. పోలీసులు జరిపిన దాడుల్లో ముగ్గురి నుంచి భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు నిత్యం గంజాయి సేవిస్తున్న వారిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్టు గుర్తించారు. వారందరికీ తల్లిదండ్రుల సమావేశంలో కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీసులు నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన వారిపై ఎవరెవరు అక్కడికి వచ్చి గంజాయి కొనుగోలు చేస్తున్నారో వారందరిపై కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు నెల్లూరు పోలీసులు

# మార్చిలో జనసేన వర్సెస్ వైసీపీ

విజయవాడ, ఫిబ్రవరి 17,

మార్చి సమీపిస్తోంది.. మరో 10 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. మార్చి 12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. అదే సమయంలో జనసేన ప్లీనరీ సైతం జరగనుంది. దీంతో అంతటా పొలిటికల్ హీట్ ఉంటుంది ఈ నెలలో. ఇప్పుడిప్పుడే వేసవి ప్రారంభమైంది. రాజకీయ వేడి కూడా ఉంది. ఇటువంటి తరుణంలో రెండు పార్టీలకు సంబంధించి కీలక కార్యక్రమాలు మార్చిలోనే ఉండడం విశేషం. దీంతో పోటా పూర్తిగా ప్రకటనలు ఉండనున్నాయి. అదే సమయంలో రాజకీయ విమర్శలు, వ్యూహాలు సైతం కొనసాగనున్నాయి. దీంతో మార్చిలో పొలిటికల్ హైట్ అండ్ సన్ వాతావరణం క్రియేట్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అధికార, విపక్షాలకు సంబంధించి ఒకే రోజు కార్యక్రమాల నిర్వహణ ఉండడంతో తప్పకుండా రాజకీయ అంశాలు, సంచలనాలు ఉండనున్నాయి. జనసేన ప్లీనరీని మార్చి 12 నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. పిఠాపురంలో ప్లీనరీ నిర్వహిస్తుండడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. లక్షలాదిమంది తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జనసేనకు ఈ ఎన్నికల్లో మంచి విజయం దక్కింది. కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది జనసేన. అందుకే ఈ ప్లీనరీ జనసేనకు ప్రత్యేకం. ఇదే వేదికగా జనసేన సంచలన నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అటు రాజకీయంగా కొన్ని రకాల నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే ఇదివరకు ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది వైయస్సార్ కాంగ్రెస్పార్టీ. 2012 మార్చి 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది.



పుష్కర కాలం దాటి 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుంది ఆ పార్టీ. అయితే తొలి ఆరేళ్లు బలమైన ప్రతిపక్షంగా ఉంది వైయస్సార్ కాంగ్రెస్. గత ఐదు సంవత్సరాలుగా అధికారపక్షంగా ఉండేది. అయితే ఈ ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఆ పార్టీ పరిస్థితి మారింది. ఇప్పటివరకు ఒక లెక్క.. మొన్నటి ఎన్నికల తర్వాత మరో లెక్క అన్నట్టు ఉంది ఆ పార్టీ పరిస్థితి. చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం ఇది. అందుకే అధినేత జగన్మోహన్ రెడ్డి దూకుడుగా అడుగులు వేస్తున్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవం నాడు ఆయన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఉగాది నుంచి ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో పార్టీకి చెందిన కీలక నేతలు రాజీనామాలు ప్రకటిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లతో పాటు తటస్థ నేతలు వైసిపి వైపు వస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇంకోవైపు కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన సైతం.. ప్లీనరీ వేదికగా సంచలన ప్రకటనలు చేసే పరిస్థితి ఉంది. దీంతో సర్వత్రా దీనిపై ఉత్కంఠ కొనసాగుతోంది. మార్చిలో పొలిటికల్ హీట్ కొనసాగే పరిస్థితి ఉంది. చూడాలి మరి ఎలాంటి పరిణామాలు జరగబోతాయో!

# షర్మిల దెబ్బకు కాంగ్రెస్ క్లీన్ బౌల్డ్

విజయవాడ, ఫిబ్రవరి 17, సహజంగా అధికారపార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటుంది. ప్రతిపక్షపార్టీలను ఎవరూ పట్టించుకోరు. అధికారంలో లేని వారిని విమర్శించి కూడా ప్రయోజనం లేదు. ఎందుకంటే వారు పవర్ లో లేరు కాబట్టి విమర్శలు చేసినా వారు చేసేది శూన్యమే. కానీ విచిత్రంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వం పట్ల సాఫ్ట్ కార్నర్ గా ఉండటం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. ఇలా అయితే ఉన్ననాలుగు ఓట్లు కూడా వచ్చే అవకాశం లేదని సొంత పార్టీ నేతలే అంటున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రఘువీరారెడ్డి, సాకే శైలజానాథ్, గిడుగు రుద్రరాజు వంటి వారు నాటి అధికార పార్టీనే లక్ష్యంగా చేసుకుని పోరాడిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలే గుర్తు చేస్తున్నారు.. కానీ వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ అయిన నాటి నుంచి తన సోదరుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడాన్ని తప్పుపడుతున్నారు. జగన్ పై ఎన్ని విమర్శలు చేసినా ఇప్పుడు ప్రయోజనం లేదు. ఎందుకంటే జగన్ అధికారంలో లేరు. ఆయనను విమర్శించినా జనం పెద్దగా పట్టించుకోరు. ఆయన చేతుల్లో ఏమీ లేదు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా ఓటమి పాలయి తన ఇంటికే పరిమితయ్యారు. అలాంటి జగన్ పై రోజూ విమర్శలు చేయడం వల్ల ఏం ప్రయోజనం చెల్లీ అంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. ఎన్నికల సమయంలో విమర్శలు చేసినా అర్థముంది. కానీ ఇప్పుడు జగన్ పై చేసే విమర్శలకు, ఆరోపణలకు విలువలేదన్న విషయం షర్మిలమ్మకు తెలియదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కానీ అవకాశమొచ్చినప్పుడల్లా జగన్ ను వైఎస్ షర్మిల విమర్శించడాన్ని ప్రజలు కూడా పార్టీ పరంగా చూడటం లేదు. ఇది వ్యక్తిగత ద్వేషంతోనే విమర్శలు చేస్తున్నారన్నది బలంగా ముద్రపడిపోయింది. జగన్ గత ఎన్నికలలో ఓటమి పాలయింది తన వల్లనే అనుకునే భ్రమలో



షర్మిల ఉందని, దాని నుంచి బయటకు వస్తేనే కొంత పార్టీతో పాటు ఆమెకు కూడా ప్రయోజనం అని నెట్టింట ప్రశ్నిస్తున్నారు. చచ్చిన పామును ఇంకా ఎంతకొట్టినా ప్రయోజనం ఏముంటుందని వారు అంటున్నారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ కు ఏపీలో ఒక్క శాతం ఓటు కూడా పెరగలేదు. ఎందరు పీసీసీ చీఫ్ లుగా మారినా కాంగ్రెస్ ను జనం ఆదరించలేదు. ఒక్క సీటును కూడా కాంగ్రెస్ పార్టీ గత మూడు ఎన్నికల్లో గెలుచుకోలేకపోయింది. పైగా వైఎస్ షర్మిల మిగిలిన పీసీసీ చీఫ్ లకు భిన్నంగా అధికార పార్టీ పట్ల మెతక వైఖరి తగదని సూచిస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించకపోగా, ప్రతపక్ష పార్టీపై చిందులు తొక్కినందున కాంగ్రెస్ తో పాటు కూటమి పార్టీలకు కూడా నష్టమేనని, అది జగన్ కు లాభిస్తుందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. కానీ షర్మిల మాత్రం తన తీరును మార్చుకోవడం లేదు. మీడియా సమావేశం పెట్టినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా అది జగన్ కు వ్యతిరేకంగానే ఉండటంతో పరోక్షంగా వైసీపీకి షర్మిల మేలు చేస్తున్నారన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం మెతక వైఖరిని ప్రదర్శించినంత మాత్రాన ఓట్లు పెరుగతాయా? చెప్పు చెల్లీ అని కాంగ్రెస్ నేతలే ప్రశ్నిస్తున్నారు. మరి షర్మిలమ్మ దీనికి సమాధానం ఏంచెబుతారో చూడాలి.

# మెట్రో సెకండ్ ఫేజ్ లో నయా టెక్నాలజీ

హైదరాబాద్, ఫిబ్రవరి 17,

హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్‌లో సరికొత్త టెక్నాలజీ ఆవిష్కరణలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. మేడ్చల్, శామీర్‌పేట్ కారిడార్లు కొత్త రూపురేఖలు సంతరించుకోబోతున్నాయి. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భూగర్భ కారిడార్ నిర్మాణానికి హైదరాబాద్ మెట్రో ప్లాన్ చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో హైదరాబాద్ మెట్రో సారథ్యంలో సాంకేతిక నిపుణులు, అధికారులు కొత్త మెట్రో మార్గాలను రూపొందించేందుకు కసరత్తు ప్రారంభించారు. 23 కిలోమీటర్ల ప్యారడైజ్– మేడ్చల్ కారిడార్, 22కిలో మీటర్ల జేబీఎస్– శామీర్‌పేట్ ప్రతిపాదిత కారిడార్ అలైన్‌మెంట్లకు సంబంధించిన కసరత్తు పూర్తి చేశారు. జేబీఎస్ నుండి మేడ్చల్, జేబీఎస్ నుండి శామీర్ పేట్ మెట్రో కారిడార్ లకు డీపీఆర్ ల తయారీకై అవసరమైన వివిధ రకాల సర్వే పనులు జోరుగా సాగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్‌ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. డీపీఆర్ ల తయారీకి ముఖ్యంగా మూడు రకాలైన అధ్యయనాలు అవసరమని మెట్రో అధికారులు గుర్తించారు. ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు (జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్), పర్యావరణ ప్రభావ అధ్యయనం (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్). ట్రాఫిక్ సర్వేకి సంబంధించిన అధ్యయనంలో ఈ కారిడార్ లలో ప్రస్తుతం జరుగుతున్న రోజు వారీ ప్రయాణాల సంఖ్య, భవిష్యత్‌లో జరగబోయే రోజు వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణాల్లో ఎంత శాతం మెట్రో రైలుకు మారే అవకాశం, వివిధ మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల ప్రయాణ సాంద్రత వంటి అనేక అంశాలు మెట్రో అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న గాలి పరిశుభ్రత, గాలిలో ఉన్న ధూళికణాల శాతం, కాలుష్య కారకాల నిర్ధారణ, శబ్ద కాలుష్యం, నీటి వనరులు, వృక్ష, జంతుజీవాల జీవ వైవిధ్యం, జీవనాధారభ్రుతులపై ప్రాజెక్టు చూపే ప్రభావం వంటి అంశాలు పరిశీలన చేయవలసి ఉంటుందని హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఇక భూసామర్థ్య పరీక్షల్లో ఈ మార్గాలలో ఉండే వివిధ రకాల మట్టి మరియు రాతి పొరల నమూనాలు, వివిధ నిర్మాణాలకు కావాల్సిన భూ సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. భూగర్భంలో నిక్షిప్తమైన నీటి లెవెల్స్ అంచనాలు, భూకంపాలు ఏర్పడే అవకాశాలు వంటి విషయాలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి మెట్రో స్తంభాలు, స్టేషన్లు, ఇతర నిర్మాణాలను ఎంత బలంగా డిజైన్ చేయాలో నిర్ణయిస్తారు. సాధారణంగా ప్రతి అర కిలోమీటర్‌కు ఒక బోర్ హోల్ చొప్పున భూసామర్థ్య పరీక్షల నమూనాలు తీసుకోవడం జరుగుతోంది. ఒక్కొక్క బోర్ హోల్ ను ఏభై నుండి వంద అడుగుల లోతు వరకు డ్రిల్లింగ్ చేసి, ఏ స్థాయిలో భూమి గట్టి తనంగానీ లేదా రాతి పొరలు తగులుతాయో పరిశీలిస్తామని మెట్రో ఎండీ చెప్పారు. ఇప్పటికే హెచ్ఎండీఏ, జాతీయ రహదారుల సంస్థ వారు కొన్ని భూ సామర్థ్య అధ్యయనాలు చేపట్టడం వల్ల, ఇప్పుడు మెట్రో సంస్థ వారు జేబీఎస్ ? మేడ్చల్ మార్గంలో 25 చోట్ల, జేబీఎస్ ? శామీర్ పేట్ మార్గంలో 19 చోట్ల ఈ భూసామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని మెట్రో ఎండీ తెలిపారు. వీటిలో మేడ్చల్ మార్గంలో 14 చోట్ల, శామీర్ పేట్ మార్గంలో 11 చోట్ల ఇప్పటికే పరీక్షలు పూర్తయ్యాయని ఈ నెలాఖరులోగా మొత్తం అన్ని జాగాల్లో ఈ పరీక్షలు పూర్తవుతాయని చెప్పారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణించే విధంగా ఈ మెట్రో కారిడార్లను నిర్మించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ అధ్యయనాలు అన్నీ పూర్తి చేసి మార్చి నెలాఖరుకు శంషాబాద్ విమానాశ్రయం ? ఫ్యూచర్ సిటీ మార్గంతో సహా ఈ మూడు మెట్రో మార్గాల డీపీఆర్ లను సంపూర్ణ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి సమర్పిస్తామని హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాత డీపీఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని వెల్లడించారు.

# యాదాద్రిలో బీఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు

యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 17,

జిల్లా కెసిఆర్ జన్మదిన సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాజీ మంత్రులు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ ది అని ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్మరణీయంగా ఉన్నారని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ వస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని, మన నిధులు, మన వనరుల కోసం పోరాటం చేసిన యోధుడు కేసీఆర్. అంబేద్కర్, గాంధీ మార్గంలో ప్రత్యేక రాష్ట్రం సాధించిన వ్యక్తి కేసీఆర్. సబ్బండ ప్రజల సమస్యలను తెలిసిన నాయకుడు కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక మొదటి సీఎం అయ్యాడు. తెలంగాణ జాతిపిత, బాపుగా కేసీఆర్. ఏడాది కాలంలో దుర్మార్గం పాలన తెలంగాణాలో కొనసాగుతుంది. సమైఖ్య రాష్ట్రంలో కుట్రలు చేసిన వారి చేతుల్లో తెలంగాణ రాష్ట్రం ఉంది. కేసీఆర్ ఆనవాళ్ళు తూడిచేయడం ఏవరి తరం కాదు. ఈ ఏడాది కాలంలో మత్తడి దుంక్కె చెరువులు లేకుండా చేశారు. నల్లగొండ జిల్లాలో మళ్లీ ఆకలి చావులు, ఆత్మహత్యలు, ఫ్లోరైడ్ సమస్యను తీసుకు వస్తున్నారు. కేసీఆర్ ఆనవాళ్ళు ఉన్న ప్రతి చోటా కార్యక్రమాలు చేస్తున్నాం. తెలంగాణాకే తమమానికంగా యాదగిరి క్షేత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. కేసీఆర్ నిండు నూరేళ్ళు ఉండాలని యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని కోరుకున్నానని అన్నారు.

# తెలంగాణలో ఊపందుకున్న క్యాస్ట్ పాలిటిక్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 17, (న్యూస్ పల్స్)రాకీయాల్లో కులాల ప్రస్తావన చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అసలు ప్రధాని మోదీ బీసీ కులానికి చెందిన వ్యక్తి కాదని వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్‌పై బీజేపీ భగ్గుమంది.ఇటీవల తెలంగాణలో కులగణన జరిగింది. ఈ నివేదికను సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అప్పటినుంచి ప్రభుత్వంపై విమర్శలు పెరిగాయి. ప్రభుత్వానివి కాకి లెక్కలని బీఆర్ఎస్ విమర్శించింది. కానీ బీజేపీ మాత్రం కొత్త అంశాన్ని తెరపైకి తీసుకొచ్చింది. ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ లాంటివారు ప్రశ్నించారు. దీనికి తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా.. బీసీలు.. ముఖ్యంగా హిందువులు నష్టపోతారని సంజయ్ పదేపదే వ్యాఖ్యానిస్తున్నారు. బీజేపీ ఓబీసీలను ముఖ్యమంత్రులను, ప్రధానులను చేస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం మోసం చేస్తుందని కమలం నేతలు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్.. ప్రధాని కుల ప్రస్తావన తీసుకొచ్చారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టుకతో బీసీ కాదు. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. నేను చాలా జాగ్రత్తగా ఈ పదం వాడుతున్నా. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. మోదీది పుట్టుకతో ఉన్నత కులం. కానీ 2001లో ముఖ్యమంత్రి అయ్యాక ఆయన కులాన్ని బీసీ కులాల్లో కలుపుకున్నారు అని’ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 14న శుక్రవారం నాడు రేవంత్ ఈ కామెంట్స్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు వరుసగా కౌంటర్లు ఇచ్చారు. రాహుల్ గాంధీ కులం ఏంటని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ కులగణనపై తాము ప్రశ్నిస్తుంటే.. మోదీ కుల ప్రస్తావన ఎందుకని ప్రశ్నించారు. ఇదే అంశంపై రెండ్రోజులుగా బీజేపీ నేతలు మాటల దాడి చేస్తున్నారు. దీంతో తెలంగాణ రాజకీయం అంతా కులాల చుట్టూ తిరుగుతోంది.ప్రధాని నరేంద్ర మోదీ.. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని వాద్ నగర్ ప్రాంతంలో జన్మించారు. మోద్ ఘాంచి అనే కులంలో మోదీ పుట్టారని బీజేపీ నేతలు చెబుతున్నారు. మోదీ పుట్టినప్పుడు ఆయన కులం జనరల్ (ఓసీ) జాబితాలోనే ఉంది. కానీ.. మండల్ కమిషన్ సిఫారసు మేరకు మోద్ ఘాంచి కులాన్ని గుజరాత్ ప్రభుత్వం ఓబీసీల జాబితాలో చేర్చింది.’మండల్ జాబితా 91(ఎ)లో మోద్ ఘాంచి కులం ఉంది. 1994 జూలై 25న ఓబీసీ కులాల జాబితాలో మోద్ ఘాంచి కులాన్ని చేర్చుతూ.. గుజరాత్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇదే అంశాన్ని జాతీయ బీసీ కులాల కమిషన్ వెల్లడించింది’ అని ఇటీవల కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ‘మోద్ ఘాంచి కులాన్ని గుజరాత్‌లో ఓబీసీ జాబితాలో చేర్చే సమయంలో.. నరేంద్ర మోదీ ఏ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన సంస్థ కోసం పనిచేసేవారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీనే గుజరాత్‌లో అధికారంలో ఉంది’ అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

# కమిషన్లు, కుట్రలు తప్ప కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమి లేదు

## కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్

కరీంనగర్ ఫిబ్రవరి 17:

టీచర్, గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అర్హతే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. టీచర్లు గ్రాడ్యుయేట్ల పక్షాన ఎన్నడైనా పోరాటాలు చేశారా? అని ప్రశ్నించారు. 317 జీవోకు వ్యతిరేకంగా ఎన్నడైనా కేసీఆర్ సర్కార్ తో కొట్లాడారా? గ్రూప్ 1 సహా నిరుద్యోగుల పక్షాన ఎన్నడైనా జైలుకు వెళ్లారా? మరి కాంగ్రెస్ అభ్యర్థులకు ఎందుకు ఓట్లేయాలి? అని ప్రశ్నించారు. టీచర్లు, నిరుద్యోగుల



సమస్యలపై నిరంతరం కొట్లాడింది, జైలుకు వెళ్లింది, లాఠీదెబ్బలు తిన్న చరిత్ర బీజేపీదేనని స్పష్టం చేశారు.

కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఎమ్మెల్సీ నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తలతో కేంద్ర మంత్రి బండి సంజయ్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కరీంనగర్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడితే సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు అనేక మంది బీజేపీ కార్యకర్తలపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పలు కేసులు పెట్టి వేధించిందని తెలిపారు. అయినా వెనుకాడకుండా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కార్యకర్తలకు హ్యాట్సాఫ్ చెప్పారు. కమిషన్ల కోసం నాడు బిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ పనిచేస్తుందని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ప్రతి పనికి సంబంధించి బిల్లులో 14 నుండి 18 శాతం కమిషన్ అడుగుతున్నారని తెలిపారు. కమిషన్ ఇవ్వకుండా బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. టీచర్ల కోసం నిరంతరం కొట్టాడింది మనమే... ప్రతినెలా సక్రమంగా టీచర్లకు జీతాలు చెల్లించాలని బీజేపీ పోరాడిన ఫలితంగా నేడు అందరికీ జీతాలు వస్తున్నాయని తెలిపారు.

# ఆచితూచి వ్యవహరిస్తున్న కాపులు

కాకినాడ, ఫిబ్రవరి 17,

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడిప్పుడే పదవిలో కుదురుకుంటున్నారు. ఆయన డిప్యూటీ ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టి ఎనిమిది నెలలు మాత్రమే అవుతుంది. గత కొన్ని నెలల నుంచి ఆయన తనకు అప్పగించిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల పై ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఈ శాఖను ప్రక్షాళన చేయడం మొదలు పెట్టారు. ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి వరకూ భారీ మార్పులు చేసి, బదిలీలు చేసి కొంత మంచి అధికారులను నియమించారు. ఈ శాఖ ద్వారా ప్రజలకు మరింత, మెరుగైన సేవలు చేయాలన్న లక్ష్యంతో పవన్ కల్యాణ్ ఏరి కోరి గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖను అడిగి తీసుకున్నారు. ప్రజలకు ఏదో చేయాలన్న తపన ఆయన ప్రతి అడుగులో కనిపిస్తుంది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేయాలన్న తపనతో ముందుకు వెళుతున్నారు. ఆయన మరేదీపెద్దగా పట్టించుకోవడం లేదు. కేవలం లడ్డూ వివాదంపై తలదూర్చడం మినహా మిగిలిన రాష్ట్ర రాజకీయాల్లో ఆయన పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. అలాగే నిధుల కోసం ఢిల్లీకి పరుగులు తీయడం, కేంద్ర మంత్రులను కలవడం వంటి వాటికి దూరంగా ఉన్నారు. హంగూ ఆర్భాటాలను ప్రదర్శించడం లేదు. కేవలం తన కార్యాలయం, పార్టీ ఆఫీసు అంత వరకే పవన్ కల్యాణ్ పరిమితమయ్యారు. ఆ ఒక్కటీ తప్ప మరే ఆలోచనను ఆయన చేయడం లేదు. ఆయన లక్ష్యం ఒక్కటే. తాను తీసుకున్న శాఖకు హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేయాలన్నదే. కానీ ఇది కొంత క్యాడర్‌కు, ఆయన పార్టీ జనసేన, కూటమి పార్టీ గెలుపునకు అద్భుతమైన విజయాన్ని అందించడంలో కీలకమైన కాపు సామాజికవర్గంలో మాత్రం కొంత అసంతృప్తి కనిపిస్తుంది. అసహనమూ బయలుదేరిందంటున్నారు.ఆయన వద్దకు వెళ్లిన కొందరు మాత్రమే వ్యక్తిగతంగా ప్రయోజనం, లబ్ది పొందుతున్నా రు కానీ, కాపు సామాజికవర్గం గురించి పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం అందించిన కాపు సామాజికవర్గానికి ఏదో ఒక ప్రయోజనం చేకూరుస్తారని పవన్ కల్యాణ్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కాపులు. ముఖ్యమంత్రి కాకపోయినా ఉప ముఖ్యమంత్రి అయినా పెద్దగా రెస్పాన్స్ లేదు. ఎనిమిది నెలలు దాటుతున్నా... అయితే కాపు సామాజికవర్గం నుంచి కూడా ఈ విషయంలో పెద్దగా ఎవరూ బయటపడలేదు. అందరూ మౌనంగానే ఉన్నారు. ఎనిమిది నెలలయినా తమ గురించి, తమ కమ్యునిటీ గురించి పట్టించుకోవడం లేదన్న కొంత అసంతృప్తి అయితే ఉభయగోదావరి జిల్లాల్లో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేశాయి. ఆ జిల్లాలపై కూడా ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టింది లేదు. పర్యటించింది కూడా తక్కువే. మంత్రి వర్గ సమావేశాల్లోనూ తమ కమ్యునిటీ ప్రయోజనాల గురించి ప్రస్తావించిన సందర్భం లేకపోవడం వారిని ఒకరకంగా ఇబ్బంది పెడుతుంది. ప్రస్తుతానికి వారు సైలెంట్ గా ఉన్నప్పటికీ, కొద్దికాలమైన తర్వాత అయినా తమను గురించి పట్టించుకుంటారన్న ఆశతో ఉన్నారు. మరి పవన్ ఏం చేస్తారో అన్నది వేచిచూడాల్సిందే.

# చింతమనేని చిరాకులేల...

ఏలూరు, ఫిబ్రవరి 17, దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఫైర్ బ్రాండ్ లీడర్. ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఉంటారు. ఆయన వివాదంలో లేకపోతేనే ఆశ్చర్యపోవాలి. అధికారంలో ఉన్నా లేకపోయినా చింతమనేని రూటే వేరు. తనపై అటెన్షన్ ఉండాలని చింతమనేని ఆకాంక్షిస్తారని భావించాలి. అందుకే తరచూ వివాదాలే రాజకీయంగా ఆయన ఎదుగుదలకు అడ్డంకిగా మారాయన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచి వినపడుతున్నాయి. చింతమనేని ప్రభాకర్ సీనియర్ రాజకీయ నాయకుడు. 2019 ఎన్నికల్లో చింతమనే ప్రభాకర్ దెందులూరు నుంచి ఓటమి పాలయ్యారు. ఆయనపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. జైలుకు కూడా వెళ్లి వచ్చారు నేతలకు దిశానిర్దేశం నాడు పార్టీని ఇబ్బందుల్లో... 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని బెదిరించిన వైనం చింతమనేని ప్రభాకర్ ను రాజకీయంగా ఇబ్బందులపాలు చేసింది. అంతేకాదు పార్టీ ప్రతిష్టను కూడా దిగజార్చింది. అయినా తగ్గేదేలే అన్నట్లు ఆయన తీరు ఉంటుంది. చింతమనేని ప్రభాకర్ నిత్యం ప్రజల్లో ఉంటారు. అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ కొంత మంచిపేరు తెచ్చుకుంటారు. కానీ ఆ మంచి పేరు వివాదాలతోనే తనకు తానే చెరిపేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీని మాత్రమే నమ్ముకున్న చింతమనేని 2019 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కూడా హాట్ కామెంట్స్ చేసి ఒకవర్గానికి దూరమయ్యారన్న వ్యాఖ్యలు పార్టీలో ఇప్పటికీ వినిపిస్తున్నాయ. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సీనియర్ నేతగా ఉన్న పుటికీ ఆయనకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్దగా పదవులు దక్కలేదు. 2009, 2014లో వరసగా దెందులూరు నియోజకవర్గం నుంచి గెలిచిన చింతమనేని ప్రభాకర్ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినా పార్టీ కోసం జెండా వదలలేదు. కార్యకర్తలకు అండగా నిలబడటంలో ముందున్నారు.



అనేక కేసులు తనపై నమోదవుతున్నా చింతమనేని ప్రభాకర్ బెదరలేదు. భయపడలేదు. అలాగే అధికార పార్టీకి తలవంచే నైజం కాదు. అదే చింతమనేని ప్రభాకర్ లో ప్లస్ పాయింట్ అని తెలుగు తమ్ముళ్లు అంటారు? తాజాగా మరో వివాదం... తాజాగా మరో వివాదం ఆయన తన నెత్తిమీదకు తెచ్చుకున్నారు. ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన చింతమనేని ప్రభాకర్ తనకారుకు అడ్డంగా నిలిపారని స్వయంగా తానే దిగి డ్రైవర్ ను దుర్భాషలాడిన వీడియో సామాజికమాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఆ వాహనం మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిది కావడంతోనే అసలు సమస్య. దీంతో పార్టీ అధినేత చంద్రబాబును కలసి జరిగిన ఘటనపై ఆయన వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభనేని వంశీ తర్వాత కొడాలి నాని కూడా జైలుకు వెళతారని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మరికొందరు నేతలు జైలుకు వెళతారన్న చింతమనేని అబ్బయ్య చౌదరి సాఫ్ట్ వేర్ కాదని, హార్డ్ వేర్ అని అన్నారు. మొత్తం మీద మరోసారి చింతమనేని వివాదానికి కేరాఫ్ అడ్రస్ గా మారడంతో పార్టీ నేతలు కూడా కొంత ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా చింతమనేనికి క్లాస్ పీకినట్లు తెలిసింది.

# సెయింట్ ఆన్స్ పాఠశాలలో ర్యాగింగ్ కలకలంపై జిల్లా కలెక్టర్ సీరియస్ వార్డెన్ పై వేటు

పాడేరు, ఫిబ్రవరి 17: స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థినిపై ముగ్గురు పదవ తరగతి విద్యార్థినిలు తమపై తప్పుడు ఫిర్యాదు చేశారు అని విద్యార్థినిని కొట్టినట్లు వివిధ మాధ్యమాలలో ప్రసారమైన వార్తకు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ వెంటనే స్పందించి విచారణ జరపాలని డీఈవో పి



బ్రహ్మాజీరావును ఆదేశించారు. డీఈవో ఆదేశాల మేరకు ఎంఈఓ విశ్వ ప్రసాద్ విచారణ జరిపి నివేదిక అందించారు. ఆ నివేదిక ఆధారంగా వసతి గృహం నిర్వాహకురాలైన శ్రావ్యను విధుల నుండి తొలగించారు. అదేవిధంగా ముగ్గురు బోర్డర్లను వసతి గృహం నుండి తొలగించి ఇళ్లకు పంపించవేశారు.

# బుడంపాడు నారాకోడురు రహదారి పై ఘోర ప్రమాదం

గుంటూరు ఫిబ్రవరి 17:



బుడంపాడు నారాకోడురు రహదారి పై ఘోర ప్రమాదం జరిగింది. ఆటోని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దాంతో సంఘటన స్థలంలోనే ముగ్గురు కూలీలు మృత్యువాత పడ్డారు. ఆటోలో మొత్తం పదిమంది ప్రయాణికులు వున్నారు. క్షతగాత్రులను హుటాహుటిన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు యువకులు మృతి

సంగారెడ్డి ఫిబ్రవరి 17

కోహీర్ (మం) సిద్దాపూర్ తండా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు. ప్రమాదంలో శంకర్ రాథోడ్(25), పవన్ జటోత్ (26) దుర్మరణం పాలయ్యారు. × మృతులు జహీరాబాద్ (మం) అర్జున్ నాయక్ తండా వాసులు. సిద్దాపూర్ తండా వెళ్తుండగా బైకును ఎదురుగా తాండూరు డిపో ఆర్టీసీ బస్సు ఢీకొంది. కోహీర్ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# లోకేష్ కోసం పవన్ తగ్గుతున్నారా...

విజయవాడ, ఫిబ్రవరి 17, ఎం గా ఉంటే ఏ రేంజ్ పరిపాలన అందిస్తాడో అని అందరూ మాట్లాడుకున్నారు. కేవలం గ్రామా పంచాయితీలను అభివృద్ధి చేయడమే కాదు, రాష్ట్రము లో ఏ సమస్య ఎదురైనా పవన్ కళ్యాణ్ తన గళాన్ని వినిపిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించాడు. దీంతో తెలుగు దేశం పార్టీ క్యాడర్ లో, లీడర్స్ లో కాస్త అభద్రతా భావం కలిగింది.ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ పాలన ఏ స్థాయిలో ఉందో మనమంతా చూస్తూనే ఉన్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల సమయంలోనే ఆయన పాలనలో గ్రామా పంచాయితీలు 70 సంవత్సరాలుగా చూడని అద్భుతమైన పురోగతిని చూసింది. పవన్ కళ్యాణ్ లాంటి లీడర్ అధికారం లో ఉంటే ఇలాంటి అద్భుతాలే జరిగతాయని ప్రజలు మాట్లాడుకున్నారు,ఆయన ఇమేజ్ జనాల్లో విపరీతంగా పెరిగిపోయింది. డిప్యూటీ సీఎం గా ఉంటేనే ఇన్ని చేస్తున్నాడంటే, ఇక సీఎం గా ఉంటే ఏ రేంజ్ పరిపాలన అందిస్తాడో అని అందరూ మాట్లాడుకున్నారు. కేవలం గ్రామా పంచాయితీలను అభివృద్ధి చేయడమే కాదు, రాష్ట్రము లో ఏ సమస్య ఎదురైనా పవన్ కళ్యాణ్ తన గళాన్ని వినిపిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించాడు. దీంతో తెలుగు దేశం పార్టీ క్యాడర్ లో, లీడర్స్ లో కాస్త అభద్రతా భావం కలిగింది. క్రేజ్ మొత్తం కూటమి లో పవన్ కళ్యాణ్ కి మాత్రమే దక్కుతుంది, నారా లోకేష్ ని అసలు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు, తండ్రి చాటు బిడ్డగానే ఆయన మిగిలిపోయేలా ఉన్నాడు అంటూ టీడీపీ మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. దీంతో టీడీపీ క్యాడర్, టీడీపీ ఎమ్మెల్యే లు నారా లోకేష్ ని డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ బాగా పెరిగింది. సోషల్ మీడియా లో అటు టీడీపీ అభిమానుల మధ్య, ఇటు జనసేన అభిమానుల మధ్య ఈ అంశంపై పెద్ద ఎత్తున గొడవలు కూడా జరిగాయి. నారా లోకేష్ ని డిప్యూటీ సీఎం చేయడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, కానీ పవన్ కళ్యాణ్ ని మాత్రం సీఎం చేయాలి అనే డిమాండ్ ని తెర మీదకు తీసుకొచ్చారు. ఈ అంశం ఇరు పార్టీల అదిష్టానాల వరకు వెళ్లడంతో వెంటనే స్పందించి ఫుల్ స్టాప్ పెట్టారు. పవన్ కళ్యాణ్ అయితే రిపబ్లిక్ డే రోజున అభిమానులు ఓర్పు వహించాలి అంటూ పెద్ద లేఖనే రాసుకొచ్చాడు.ఆరోజు నుండి వరుసగా 15 రోజుల పాటు పవన్ కళ్యాణ్ అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. మళ్ళీ చాలా కాలం తర్వాత ఇప్పుడు మళ్ళీ ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీ అయ్యాడు. ఈ 15 రోజులు ఎందుకు ఆయన అంత మౌనం వహించాడు?, నిజంగా ఆరోగ్యం బాగాలేక కనిపించలేదా, లేదా లోకేష్ ని హైలైట్ చేయడానికి, ఈయన లొ ప్రొఫైల్ ఇక నుండి మైంటైన్ చేయాలనీ ఫిక్స్ అయ్యాడా? అనే సందేహాలు అభిమానుల్లో తలెత్తుతున్నాయి. నిన్న జరిగిన మ్యూజికల్ నైట్ లో పవన్ కళ్యాణ్ నారాలోకేష్ గురించి మాట్లాడుతూ ‘ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తుని తీర్చి దిద్దడంలో కీలకమైన అడుగులు వేస్తున్న లోకేష్ గారికి’ అంటూ సంబోదించాడు. ఇది పవన్ కళ్యాణ్ యాదృచ్చికంగా అన్న మాటలా?, లేకపోతే భవిష్యత్తులో మనం లోకేష్ ని మోయాలి అంటూ తన అభిమానులను ప్రిపేర్ చేయడానికి ఇప్పటి నుండే రెడీ చేస్తున్నాడా అనే సందేహిస్తున్నారు.

ఓజీ క్రేజీ మాములుగా లేదుగా

పవన్ కళ్యాణ్ నటిస్తున్న చిత్రాలలో ఓజీ క్రేజ్ రోజురోజుకి బౌండరీలు దాటుతుంది. ఆ సినిమా పేరు వినిపిస్తే చాలు, ఏ సభా ప్రాంగణం అయినా ప్రకంపనలతో హోరెత్తిపోతుంది. ఇంత క్రేజ్ ఒక సినిమాకి చూసి మన తెలుగు ఆడియన్స్ చాలా కాలమే అయ్యింది. ‘పుష్ప 2?కి కూడా విడుదలకు ముందు ఈ స్థాయి క్రేజ్ ని చూడలేదు. సుజిత్ కి కేవలం రెండు సినిమాల అనుభవం మాత్రమే ఉంది. ఏ స్టార్ హీరో అయినా పెద్ద డైరెక్టర్ తో చేస్తే క్రేజ్ వస్తుంది, అది సహజం. కానీ పవన్ కళ్యాణ్, సుజిత్ తో సినిమాని ప్రకటించినా ఇంత క్రేజ్ రావడానికి ప్రధాన కారణం, నేటి తరం ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా పవన్ కళ్యాణ్ సినిమా తీస్తుండడం వల్లే. ఈమధ్య కాలంలో పవన్ కళ్యాణ్ ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లినా అభిమానులు ఓజీ, ఓజీ అని నినాదాలు చేయడం ఆయన్ని ఎంతగా ఇబ్బంది పెట్టాయో మన అందరికీ తెలిసిందే. విజయవాడ లో సీఎం చంద్రబాబు నాయుడుసతీమణి నారా భువనేశ్వరి గారి ఆద్వర్యం లో తలసేమియా వ్యాధి బాధితులకు సహాయం చేయడం కోసం , ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఒక మ్యూజిక్ నైట్ ని నిర్వహించారు. ప్రముఖ సంగీత దర్శకుడు



తమన్ ఒక్క పైసా రెమ్యూనరేషన్ కూడా ఆశించకుండా, ఈ మ్యూజిక్ నైట్ ని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ పేరుతో నిర్వహించాడు. ఈ ఈవెంట్ కి సీఎం చంద్రబాబు నాయుడు మరియు ఆయన కుటుంబ సభ్యులతో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. అయితే ఈ ;ప్రోగ్రాం మొత్తంలో పవన్ కళ్యాణ్ క్రేజ్ ఒక రేంజ్ లో డామినేట్ చేసింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తమన్ మ్యూజిక్ ఈవెంట్ ని ప్రారంభించేముందు స్టేడియం మొత్తం ‘ఓజీ..ఓజీ’ నినాదాలతో హోరెత్తిపోయింది.ఆ ప్రకంపనలు చూసి పవన్ కళ్యాణ్ మౌనం గా అలా చూస్తూ ఉండిపోగా, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మాత్రం షాక్ కి గురయ్యారు. ఆ రేంజ్ లో దద్దరిల్లిపోయేలా చేసారు. తమన్ కూడా ఆ క్రేజ్ ని చూసి నవ్వుకొని, ఓజీ గురించి పాట రూపం లో మాట్లాడుకుందామని ఆయన ఓజీ గ్లిమ్స్ ఆడియో ట్రాక్ ని పాడుతాడు. దీనికి సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. దానికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా అంతటా తెగ వైరల్ గా మారింది. ఇతర హీరోల అభిమానులు సైతం ఆ వీడియో ని చూసి ఇదేమి క్రేజ్ రా బాబు అని పవన్ కళ్యాణ్ ని ట్యాగ్ చేసి దండం పెడుతున్నారు. మరోవైపు కొంతమంది అభిమానులు తొందరగా ఈ సినిమాని పూర్తి చేసి విడుదల చెయ్యి అన్న, హైప్ మీటర్ ఇప్పటికే బ్లాస్ట్ అయిపోయింది అంటూ చెప్పుకొస్తున్నారు.

## మార్చి 22 నుంచి ఐపీఎల్

ముంబై, ఫిబ్రవరి 17

అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. 2 నెలలకుపైగా జరిగే ఈ మెగాటోర్నీ షెడ్యూల్ ను బీసీసీఐ అధికారికంగా రిలీజ్ చేసింది. మార్చి 22 నుంచి మే 25 వరకు ఈ టోర్నీ మ్యాచ్ లు జరుగుతాయి. ఆరంభ మ్యాచ్ డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరుగుతుంది. ఈసారి హైదరాబాద్ లో ఒక క్వాలిఫయర్, ఎలిమేనటర్ మ్యాచ్ జరుగుతుంది. గతేడాది జరిగిన మెగా వేలంలో కనకవర్షం కురిపించి, తమకు నచ్చిన ఆటగాళ్లను జట్టులోకి తీసుకున్నాయి ఫ్రాంచైజీలు. దీంతో ఈ సారి ఎలాగైనా టైటిల్ కొట్టాలని ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే చెన్నై, గుజరాత్ లాంటి జట్లు ట్రైనింగ్ సెషన్లు కండక్ట్ చేశాయి. మరికొన్ని అదే దారిలో ఉన్నాయి. ఐపీఎల్ సిస్టర్ లీగ్ డబ్ల్యూపీఎల్ స్టార్టైనా క్రమంలో అభిమానులు అంతా టీ20 మూడ్ లోకి వెళ్లిపోయారు. తమ అభిమాన ప్లేయర్లను ఎప్పుడెప్పుడు మైదానంలో చూస్తామా..? అని ఆరాట పడుతున్నారు.తాజాగా షెడ్యూల్ కూడా విడుదల అవడంతో అభిమానులు ఫుల్ యాక్టివ్ మోడ్ లోకి వచ్చారు. తమ టీమ్ కు సంబంధించిన డేట్లను మెమరైజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ఐపీఎల్ టైటిల్ ను ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఐదేసి సార్లు నెగ్గి టోర్నీలో అత్యంత విజయవంతమైన జట్లుగా నిలిచాయి.

ఈడెన్ గార్డెన్స్ లో ఫైనల్..

లీగ్ షెడ్యూల్ తో పాటు నాకౌట్ మ్యాచ్ లను కూడా ఈసారి ప్రకటించారు. మే 20న క్వాలిఫయర్ -1, 21న ఎలిమినేటర్ మ్యాచ్ లు హైదరాబాద్ లో జరుగుతాయి. మే 23న క్వాలిఫయర్-2, మే-25న ఫైనల్ మ్యాచ్ లు ఈడెన్ గార్డెన్స్ జరుగుతాయి. ఇక సన్ రైజర్స్ హైదరాబద్ జట్టు విషయానికొస్తే తొలి మ్యాచ్ ను మార్చి 23న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఆడనుంది. సొంతగడ్డపై ఏడు, వేరే జట్ల వేదికలపై ఏడు మ్యాచ్ లను ఆడుతుంది. సొంతగడ్డపై రాజస్థాన్ తో పాటు లక్నో సూపర్ జెయింట్స్ (మార్చి 27న), గుజరాత్ టైటాన్స్ (ఏప్రిల్ 6), పంజాబ్ కింగ్స్ (ఏప్రిల్ 12), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 23), ఢిల్లీ క్యాపిటల్స్ (మే 5), కోల్ కతా నైట్ రైడర్స్ (మే 10న)తో ఆడుతుంది.

పరాయి గడ్డపై..

ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ వేరే జట్లతో అవే మ్యాచ్ లను ఆడుతుంది. ఢిల్లీ క్యాపిటల్స్ (మార్చి 30న), కోల్కతా నైట్ రైడర్స్ (ఏప్రిల్ 3), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 17), చెన్నై సూపర్ కింగ్స్ (ఏప్రిల్ 25), గుజరాత్ టైటాన్స్ (మే 2), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (మే 13న), లక్నో సూపర్ జెయింట్స్ తో (మే 18న) ఆఖరి లీగ్ మ్యాచ్ ను ఆడనుంది. ఇక ఈసారి లక్నో, గుజరాత్, ముంబై, ఢిల్లీ, కోల్ కతా జట్లతో రెండేసి మ్యాచ్ లను ఆడనుంది. రాజస్థాన్, చెన్నై, పంజాబ్, బెంగళూరుతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. ఇక గతేడాది సీజన్ లో అద్భుత ఆటతీరుతో ఫైనల్ కి చేరిన సన్ రైజర్స్ రన్నరప్ గా నిలిచింది. ఈసారి మాత్రం చాంపియన్ గా నిలవాలని అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లోనూ మరింత పటిష్ట పరుచుకుంది.

## జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అందోళన

సంగారెడ్డి జోగిపేట వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. గత మూడు నెలలుగా కాంట్రాక్టర్ పెండింగ్ జీతాలు చెల్లించడంలేదని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేసారు. ఉద్యోగుల నిరసనకు ఆందోలు సీపీఐ ఇంచార్జ్ విద్యాసాగర్ మద్దతు తెలిపారు. కాంట్రాక్టర్ పెండింగ్ జీతాలు చెల్లించకుంటే ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

# షర్మిళ వర్సెస్ సునీత...



కడప, ఫిబ్రవరి 17, వైయస్ వివేకానంద రెడ్డి హత్య జరిగి ఆరేళ్లు అవుతోంది. కానీ ఇంతవరకు కేసు కొలిక్కి రాలేదు. దీంతో ఆయన కుమార్తె సునీత తీవ్ర అసహనంతో ఉన్నారు.వైఎస్ షర్మిల, సునీతల మధ్య విభేదాలు తలెత్తయా? ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోందా? షర్మిల వైఖరిపై సునీత ఆగ్రహంగా ఉన్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ముఖ్యంగా వివేకానంద రెడ్డి హత్య అంశం మరుగున పడిపోయింది. ఇది సునీతకు మింగుడు పడడం లేదు. అదే సమయంలో వైయస్ షర్మిల సైతం సైలెంట్ అయ్యారు. దీనిపైన ఎక్కువగా ప్రశ్నిస్తున్నారు సునీత. దీంతో అక్కా చెల్లెలు మధ్య మాటల యుద్ధం ప్రారంభమైనట్లు తెలుస్తోంది. రాజకీయ ఎదుగుదలకు వివేకానంద రెడ్డి హత్యను వాడుకున్నారని.. ఇప్పుడు న్యాయం చేయలేకపోతున్నారని సునీత మండిపడుతున్నట్లు సమాచారం. కడప పొలిటికల్ సర్కిల్ ఇదే చర్చ నడుస్తోంది.2019 మార్చి 15న దారుణ హత్యకు గురయ్యారు వైయస్ వివేకానంద రెడ్డి అప్పట్లో ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రచార అస్త్రంగా మారింది. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే నిందితులకు కఠిన శిక్ష పడుతుందని వివేక కుమార్తె సునీత ఆశించారు. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి సీన్ మారింది. అప్పటివరకు సిబిఐ దర్యాప్తు కోరిన జగన్ అవసరం లేదని తేల్చి చెప్పారు. అసలు నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయనపై ఆరోపణలు వినిపించాయి. అప్పటినుంచి వివేక కుమార్తె సునీత న్యాయపోరాటానికి దిగారు. అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూడా ఆమె పావులు కలిపారు. సుప్రీం కోర్టు వరకు వెళ్లారు. అయితే సోదరుడు జగన్మోహన్ రెడ్డితో రాజకీయంగా విభేదించారు షర్మిల. అటు బాబాయి వివేకానంద రెడ్డి హత్య అంశంలో సోదరి సునీతకు మద్దతు తెలిపారు.2024 ఎన్నికలకు ముందు వివేకానంద రెడ్డి హత్య అంశాన్ని ప్రచార అస్త్రంగా మార్చుకున్నారు వైయస్ షర్మిల, సునీతలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంత డ్యామేజ్ చేయాలో అంతలా చేశారు. వ్యతిరేక ప్రచారంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయానికి ఒక కారణం అయ్యారు. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోంది. వివేకానంద రెడ్డి హత్య కేసు ఒక్క అంచు కూడా ముందుకు కదలడం లేదు. వైయస్ సునీత సీఎం చంద్రబాబు తో పాటు హోం శాఖ మంత్రి వంగలపూడి అనితను కూడా కలిశారు. హత్య కేసు విచారణ వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే నెలలు గడుస్తున్నా కేసు విచారణలో మాత్రం ఎటువంటి పురోగతి లేదు. దీంతో వైఎస్ సునీతలో అసహనం పెరుగుతోంది. ఆమె న్యాయపోరాటం సాగిస్తున్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కేసు విషయంలో ఆశించిన స్థాయిలో పావులు కదపడం లేదు.మరోవైపు వైయస్ షర్మిల సైతం వివేకానంద రెడ్డి హత్య అంశాన్ని విడిచిపెట్టారు. గత ఎనిమిది నెలలుగా ఆమె నోటి నుంచి వివేకానంద రెడ్డి హత్య మాటలు రావడం లేదు. దీంతో వైయస్ సునీత షర్మిలపై తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై గత రెండు రోజులుగా వాట్సాప్ మెసేజ్ ల రూపంలో ఇద్దరి మధ్య యుద్ధం నడుస్తున్నట్లు అంతర్గతంగా ప్రచారం జరుగుతోంది. వివేకానంద రెడ్డి హత్య విషయంలో ఎందుకు సైలెంట్ అయ్యావు అంటూ సునీత షర్మిలను ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోందని.. ముమ్మందు ఇది ఎంతవరకు దారితీస్తుందోనని అనుమానాలు ఉన్నాయి. అయితే ముమ్మందు పరిణామాలు ఎలా ఉంటాయో చూడాలి.

# ఆర్టీఐ చట్టంతో బ్లాక్ మెయిల్

కర్నూలు, ఫిబ్రవరి 1, ఆర్టీఐ పిటిషన్‌లు వేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్న వ్యక్తులను కర్నూలు జిల్లా ఆదోని పోలీసులు పట్టుకున్నారు. ఓ ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకుడిని బెదిరించిన ఈ కేటుగాళ్లు పోలీసులకు చిక్కారు. ఆదోని మండలం బసాపురం వాసులు రఘునాథ్, ఆడివేష్ ఆర్టీఐ పిటిషన్లు వేస్తూ దందాలు సాగిస్తున్నారు. వివిధ ఆసుపత్రులపై పిటిషన్లు వేయడం లోపాలు గుర్తించి వారి నుంచి డబ్బులు వసూలు చేయడం పనిగా పెట్టుకున్నారు. అదే మాదిరిగా ఓ ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యానికి ఫోన్ చేసి దమ్కీ ఇచ్చారు. రూ. 50లక్షలు డిమాండ్ చేశారు. దీనిపై ఆ యాజమాన్యం పోలీసులకు చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణకు వెళ్లే సరికి వారిపై కూడా నిందితులు తిరగబడ్డారు. వెంటనే వారిని అరెస్టు చేసిన రిమాండ్‌కు తరలించారు. దొంగ నోట్ల చలామణి ముఠా గుట్టు రట్టు చేశారు ఏపీ పోలీసులు. ఓ మెకానిక్ ఇచ్చిన సమాచారంతో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి కోటి రూపాయలకుపైగా నకిలీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు. నోట్ల తయారీకి ఉపయోగించే సామగ్రిని కూడా పోలీసులు సీజ్ చేశారు. గుంటూరు కేంద్రంగా ఈ ముఠా నకిలీ నోట్లు ముద్రిస్తూ వస్తోంది. పదిహేను రోజుల క్రితం హరిబాబు అనే వ్యక్తి తన వ్యాన్‌ను రిపేర్ చేయాలని రాంబాబును కలిశాడు. రాంబాబు తన స్నేహితుడు ఆకుల పవన్‌తో కలిసి వ్యాన్‌ను చెక్ చేశారు. రిపేర్‌కు పదివేలు అవుతుందని చెప్పారు. వెంటనే జేబులో ఉన్న రెండు వేల రూపాయలను హరిబాబు వాళ్లకు ఇచ్చేశాడు. మిగిలిన డబ్బులు రిపేర్ పూర్తి అయిన తర్వాత ఇస్తానని చెప్పాడు. వ్యాన్ రిపేర్‌కు కావాల్సిన స్పేర్ పార్ట్‌లు కొనేందుకు షాప్ వద్దకు వెళ్లాడు రాంబాబు. పార్ట్స్ తీసుకొని డబ్బులు ఇచ్చాడు. అవి ఫేక్ నోట్స్ అని షాపువాళు చెప్పడంతో షాక్ తిన్నాడు. వెంటనే బిక్కవోలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ అనపర్తి, బిక్కవోలు, రంగంపేట పోలీసులతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఇలా పలు ప్రాంతాల్లో ఫేక్ కరెన్సీ చెలామణి చేస్తున్న నలుగురిని పోలీసులు వారం రోజు క్రితం అరెస్టు చేశారు. వారి నుంచి 756 నకిలీ 500 రూపాయలు అంటే మూడు లక్షల 78 వేలు రూపాయల నోట్లు స్వాధీనం చేసుకున్నారు. వాళ్లని రిమాండ్‌కు తరలించారు. వేగం పెంచిన పోలీసులు శుక్రవారం సాయంత్రం అసలు సూత్రధారి అయిన కర్రీ మణికుమార్‌ను గుంటూరులో అరెస్టు చేశారు. అతని వద్ద 39,700 నకిలీ 500, 200, 100 రూపాయల నోట్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 1,02,80,000రూపాయలు. వీటితోపాటు కంప్యూటర్, అఖజ, లామినేటర్, పెన్ డ్రైవ్లు, స్కానర్లు, ాాఎ పేపర్ షీట్‌లు జప్తు చేశారు. వివిధ వ్యాపారాలు చేసిన నష్టపోయిన వీళ్లంతా టీంగా ఏర్పడి ఈ నకిలీ నోట్లు చెలామణికి యత్నించినట్టు పోలీసు విచారణలో తేలింది. ఇంకా ఈ ముఠాలు ఎవరెవరు ఉన్నారు ఇంకా మూలాలు ఏంటన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

## సికింద్రాబాద్ అయిపోయో... ఇక హైదరాబాద్...

హైదరాబాద్, ఫిబ్రవరి 17, (న్యూస్ పల్స్)

నాంపల్లి రైల్వే స్టేషన్ భవనాలను త్వరలో కూల్చి వేయనున్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద ఈ స్టేషన్ ను కూల్చి వేసి కొత్త స్టేషన్ ను నిర్మించనున్నారు. రూ.309 కోట్ల వ్యయంతో అప్‌గ్రేడ్ పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో మరమ్మతుల పనులు కొనసాగుతున్నాయి. భాగ్య నగరానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనాలను అధికారులు ఇప్పటికే నేలమట్టం చేశారు. ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. 1952లో కట్టిన సికింద్రాబాద్ స్టేషన్ ప్రధాన భవనాలను రైల్వే అధికారులు రెండు రోజుల క్రితం కూల్చివేశారు. అలాగే రాబోయే కొద్ది రోజుల్లో నాంపల్లిలోని చారిత్రాత్మకమైన హైదరాబాద్ దక్కన్ స్టేషన్ ను కూడా త్వరలో మరమ్మతుల చేపట్టనున్నారు.అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద నాంపల్లి రైల్వే స్టేషన్ ఎంపికైంది. దాదాపు రూ.309 కోట్ల వ్యయంతో అప్ గ్రేడ్ పనులు ప్రారంభించనున్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ భవనంపై ఓ రైల్వే సీనియర్ అధికారి మాట్లాడారు. స్టేషన్ ప్రధాన భవనం అధ్వాన్నంగా ఉందన్నారు. పైన స్లాబ్ నుంచి పెచ్చులు కింద ఊడి పడుతున్నాయని తెలిపారు. 'దీంతో రైల్వే సిబ్బంది ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రైల్వే స్టేషన్ కు ప్రతి రోజు దాదాపు 40 వేల మంది వరకు రాకపోకలు కొనసాగిస్తుంటారు. హైదరాబాద్ స్టేషన్ మరమ్మతులు పనులు త్వరగ చేపట్టి.. ప్రయాణికులు సౌకర్యవంతంగా స్టేషన్ కు వచ్చేలా చూడాలి' అని అధికారి తెలిపారు.నాంపల్లి రైల్వే స్టేషన్ ను 1907లో ఉస్మాన్ అలీ ఖాన్ కాలంలో నిర్మించారు. అయితే నాంపల్లి రైల్వే స్టేషన్ ను కూల్చి వేయాలనే నిర్ణయం కొందరిని నిరుత్సాహపరుస్తుంది. ప్రసిద్ధి చెందిన నాంపల్లి దక్కన్ రైల్వే స్టేషన్ వారి జ్ఞాపకాలను బాధకు గురిచేస్తుంది.2022 జూలైలో జరిగిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల సందర్భంగా నాంపల్లి రైల్వే స్టేషన్ లో ఫోటో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర సమరయోధుల చిత్రాలు ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారు. అలాగే స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఈ స్టేషన్ నుంచి రైళ్లలో ప్రయాణించిన రోజులను ప్రజలు గుర్తు చేసుకున్నారు.

## ఇద్దరు మహిళా దొంగల హల్ చల్

నాగర్ కర్నూలు

అచ్చంపేట నియోజకవర్గంలో ఇద్దరు మహిళలు ఇంట్లోకి చొరబడి బంగారు చోరి చేసారు. టీచర్స్ కాలనీలో ధరణి అనే మహిళను బెదిరించి బంగారు ఇద్దరు గుర్తుతెలియని మహిళలు కాజేసారు. బురకాలు ధరించి న్యూ ఎక్సీడ్ స్కూల్ థర్డ్ ఫ్లోర్ కు వెళ్లి అక్కడ ఉన్న మహిళను రూమ్ కిరాయి కావాలంటూ అడిగారు ముసుగు లో వచ్చిన మహిళలు. అద్దెకు రూములు లేవని చెప్పిన చెప్పింది మహిళ. తర్వాత వాటర్ కావాలంటూ అడిగారు ముసుగు మహిళలు.

నీటి కోసం లోపలికి వెళ్ళగా ఇంట్లోకి వచ్చి మహిళా మెడకు కండువా వేసి చంపబోయారు. తనను ఏం చేయవద్దు కావాలంటే బంగారు తీసుకోని అంటూ ముసుగు మహిళలతో వేడుకొంది..దాంతో 12 తులాల బంగారు తీసుకొని అక్కడి నుండి ఊడయించారు. విషయం తెలుసుకొని పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. .సీసీటీవీ ఫుటేజ్ లో రికార్డ్ అయిన దృశ్యాలు ను పరిశీలిస్తున్నారు.

# జయలలిత ఆస్తులు తమిళ ప్రభుత్వానికే

## 4 వేల కోట్లు వరకు ఉంటుందని అంచనా

చెన్నై, ఫిబ్రవరి 17, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే అధినేత్రి దివంగత జయలలితకు సంబంధించిన ఆస్తులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు సీబీఐ కోర్టు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యింది. ఈ నేపథ్యంలోనే 27 కేజీల జయలలిత బంగారు ఆభరణాలతోపాటు వజ్రాలు, వజ్రాల హారాలు, పచ్చలు, వెండి వస్తువులన్నీ కలిపి 3 భారీ ట్రంకు పెట్టెల్లో బెంగళూరు నుంచి చెన్నైకి చేరుకున్నాయి. ఈ ఆభరణాల్లో 1.2 కిలోల బంగారు వడ్డానం, 1.5 కిలోల బంగారు ఖడ్గం, బంగారు కిరీటం, బంగారు పెన్ను తదితర వస్తువులు ఉన్నాయి. ట్రెజరీ బాక్సుల్లో మొత్తం రూ.2,20,384 పాత కరెన్సీ నోట్లను కూడా తీసుకొచ్చారు. ఈ నోట్లను తీసుకొని చెల్లుబాటయ్యే కరెన్సీని తమిళనాడు ప్రభుత్వానికి అందజేయాలని ఆర్బీఐని కోర్టు కోరింది. కోర్టు జప్తు చేసిన చీరలు, చెప్పులు ముందుగానే తిరిగి ఇచ్చేసిన విషయం తెలిసిందే.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జయలలిత 2014లో దోషిగా తేల్చారు. ఆమె ఆస్తులతోపాటు చెన్నై, తంజావూరు, చెంగల్‌పట్టు, తిరువళ్లూరు, తిరువారూరు, తూత్తుకుడిలో 1526.16 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఆరు కంపెనీల ఆస్తులను కూడా అధికారులు జప్తు చేశారు. ఆ తర్వాత హైకోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అయితే 2016లో రాష్ట్రానికి సంబంధించిన అప్పీలు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగానే జయలలిత కన్నుమూశారు. జప్తు చేసుకున్న సమయంలో ఈ ఆస్తుల విలువను 913.14 కోట్లుగా అధికారులు మదింపు వేయగా.. అది నేడు కనీసం రూ.4,000 కోట్లుగా ఉండొచ్చని అనధికారికంగా తెలుస్తోంది.అధికారులు జప్తు చేసినవాటిల్లో పొలాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 11,300 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టీవీలు, 8 వీసీఆర్‌లు, 740 జతల పాదరక్షలు, 610 వెండి వస్తువులు, 27 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నాయి. 7,040 గ్రాముల 468 వజ్రఖచిత బంగారు ఆభరణాలతో కలిపి మొత్తం 1606 వస్తువులను ట్రంకు పెట్టెల్లో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియ శుక్రవారం జరిగింది. శనివారానికి ఆ రాష్ట్ర అధికారులు సరిచూసుకోవడంతో న్యాయసంబంధ వ్యవహారం పూర్తిగా ముగిసిందని కిరణ్ జవళి వివరించారు.బెంగళూరు పరప్పన అగ్రహార జైలులో ఇప్పటి వరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10,000 చీరలు, 750 జతల చెప్పులు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు తదితరాలను తీసుకు వెళ్లేందుకు భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్ఎన్ మోహన్ సమక్షంలో వాటిని అధికారులకు అప్పగించారు.



మేమే వారసులం.. మాకే ఆస్తులు అప్పగించాలి

తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్ణాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు అత్యున్నత సుప్రీకోర్టులో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం కొట్టేసింది. అక్రమాస్తుల కేసు విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు, ఆస్తులు భద్రపరచడం, సిబ్బంది నియామకం తదితరాలకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.13 కోట్లు కర్ణాటకకు సమకూరినట్లు కర్ణాటక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ జవళి తెలిపారు.

# దీపాదాస్ మున్షీపై వేటు ఎందుకు...?

హైదరాబాద్, ఫిబ్రవరి 17

కొన్నిరోజులుగా తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మార్పు ఉంటుందని వార్తలు గట్టిగా వినిపించాయి. అనుకున్నట్లు కాంగ్రెస్ అధిష్టానం.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యతను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించింది. ఒకట్రెండు రోజుల్లో మీనాక్షి నటరాజన్.. తెలంగాణ కొత్త ఇన్‌ఛార్జ్‌గా.. రాష్ట్ర అధినాయకత్వంతో భేటీ కాబోతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరరాజన్ ముందు ఉన్న సవాళ్లు ఏంటనే చర్చ సాగుతోంది. బాధ్యతలు చేపట్టగానే ఆమె ముందు ఉన్న మెయిన్ టాస్క్.. లోకల్ బాడీ ఎన్నికలు. ఈ బాధ్యతలను అధిష్టానం ఆమెపై ఉంచింది. ముందుగా ఇందులో నటరాజన్.. తన మార్క్ చూపించి.. శ్రేణుల్లో ధైర్యాన్ని నింపాల్సి ఉంది. వీటితో పాటు ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేల ఎపిసోడ్ ఆమె ముందున్న మరో బిగ్ టాస్క్. నేతలను వ్యక్తిగతంగా కలిసి అందరి సమస్యలు తెలుసుకుని అందరిని కలుపుకుంటూ ముందుకు వెళ్లాల్సి ఉందనేది నేతల మాటగా తెలుస్తోంది.మరోవైపు.. పార్టీలో పాత, కొత్త నేతల మధ్య కొన్ని వివాదాలు ఉన్నాయి. వాటిని సరిదిద్దుతూనే .. కొన్ని అంశాల్లో ఆచూతూచి అడుగులు వేయాల్సిన అవసరం ఉ ందనే చర్చ సాగుతోంది. ప్రభుత్వానికి..టీపీసీసీ కి మధ్య వారధిగానూ ఆమె సేవలు అత్యంత కీలకం కానున్నాయనేది పొలిటికల్ వర్గాల్లో సాగుతున్న చర్చ. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను.. ప్రజల్లోకి తీసుకువెళ్తూనే ప్రభుత్వ పథకాలను పార్టీ పరంగా క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడం లాంటివి కూడా కీలకంగా మారనున్నాయి. ఎప్పటికప్పుడు సమన్వయంతో కార్యచరణ రూపొందించడం కూడా కొత్త బాస్ ముందున్న టాస్క్‌గా తెలుస్తోంది.మొదటి నుంచీ పార్టీ కోసం కష్టపడి జెండా మోసిన వారికి.. పార్టీలోనూ.. ప్రభుత్వంలోనూ సముచిత గౌరవం కల్పించేలా చొరవ తీసుకోవాల్సి ఉంది. పార్టీని నమ్ముకుంటే.. ఎప్పటికైనా మంచి జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించేలా కొత్త సారథి చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే..గతంలో పనిచేసిన అనుభవంతో మీనాక్షి.. ఈ టాస్క్‌లు పెద్ద లెక్క కాదనే వాదనలు ఉన్నాయి. నిజాయితీగా పనిచేసే వారికి సముచిత స్థానం ఇవ్వాలనే ఆలోచనతోనే.. కేంద్ర అధినాయకత్వం మీనాక్షిని తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా పంపిందట. సో ఆశించిన విధంగా పార్టీ మరింత బలోపేతం అయ్యే అవకాశాలున్నాయని పొలిటికల్ వర్గాల్లో సాగుతోంది.ఇప్పటివరకు దీపాదాస్ మున్షీ.. కేరళ రాష్ట్రంతో పాటు తెలంగాణకు అదనపు బాధ్యతలు అందించారు. ప్రస్తుతం ఆమెను.. కేరళకు ఫుల్ టైమ్ ఇన్‌ఛార్జ్ అవకాశం కల్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజురోజుకీ వస్తున్న ఆదరణ నేపథ్యంలో ఇక్కడ ఫుల్ టైమ్ బాధ్యతల కోసం మీనాక్షిని.. కాంగ్రెస్ నియమించింది. మరోవైపు.. మున్షిపై.. కొన్ని నెలలుగా భిన్నమైన అభిప్రాయాలు కూడా వ్యక్తమైనట్లు తెలుస్తోంది. సమయానికి నేతలకు అందుబాటులో లేకపోవటం ఆమెకు మైనస్‌గా మారిందనే టాక్ ఉంది. కీలక సమయాల్లో ఆమె పాత్ర లేకపోవడం .. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లోను అంటీముట్టనట్టుగా వ్యవహరించారనే గుసగుసలున్నాయి. ఆయా అంశాలను పరిగణలోకి తీసుకుని ఏఐసీసీ.. మీనాక్షిని రంగంలోకి దించిందనే చర్చ సాగుతోంది.

మొదటిసారిగా లోకల్ బాడీ ఎన్నికలకు మహేష్ కుమార్ గౌడ్ సిద్ధమయ్యారు. తన మార్క్ కనబర్చాలని ఆయన ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో..కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ కూడా రావడంతో?పార్టీపరంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకపోలేదు. లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీని గెలుపుతీరాలకు చేర్చి.. అధిష్టానానికి భరోసా కల్పించడం సహా క్యాడర్, లీడర్లలో ఉత్సాహం నింపాల్సి ఉంది. తెలంగాణలో పార్టీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. మీనాక్షీ ఎలాంటి యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తారనేది చూడాల్సి ఉంది.

# కట్నం కోసం కోడలికి హెచ్ ఐవీ ఇంజక్షన్

లక్నో, ఫిబ్రవరి 17,

పెళ్లి అనేది ప్రతి ఒక్కరి కల. పెళ్లి తర్వాత ప్రతి ఒక్కరూ కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు. వారికో సొంత ప్రపంచం ఏర్పడుతుంది. కానీ వివాహమే ఒకరి మరణానికి కారణమైతే? ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక మహిళ విషయంలో కూడా ఇలాంటిదే జరిగింది. ఆమె అత్తమామలు కట్నం తీసుకురావాలని పెళ్లి అయిన నాటి నుంచే వేధింపులు మొదలు పెట్టారు. వాళ్లు అడిగినంత కట్నం ఇవ్వలేకపోవడంతో.. ఆమెకు హెచ్ఐవి సోకిన ఇంజక్షన్ ఇచ్చారు. ఆ తర్వాత పోలీసు శాఖతో సహా మొత్తం జిల్లాలో కలకలం చెలరేగింది. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు ఈ వార్తపై పలు రకాల కామెంట్స్ చేస్తున్నారు.ఆ మహిళ అత్తమామలపై క్రిమినల్ ఫిర్యాదు నమోదు చేయాలని సహారన్‌పూర్ కోర్టు యుపి పోలీసులను ఆదేశించింది. ఆ మహిళ అత్తమామలు కట్నం డిమాండ్‌ను తీర్చకపోవడంతో ఆమెకు హెచ్ఐవి సోకిన ఇంజక్షన్ ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు సహారన్పూర్ నివాసి అని సహరన్పూర్ ఎస్పీ (గ్రామీణ) సాగర్ జైన్ తెలిపారు. ఆమె భర్త, బావమరిది, వదిన, అత్తపై ఐపీసీ సెక్షన్ 307 కింద కేసు నమోదు చేశామని తెలిపారు. ఇది కాకుండా నిందితులపై 498ం, 323, 328, 406 సెక్షన్లు కూడా విధించబడ్డాయి.ఆ మహిళ తండ్రి తన కుమార్తెకు ఫిబ్రవరి 2023లో సంప్రదాయబద్ధంగా వివాహం చేసినట్లు తెలిపారు. ఈ పెళ్లికి దాదాపు 45 లక్షల రూపాయలు ఖర్చు పెట్టినట్లు చెప్పాడు. వరుడికి కట్నంగా సబ్-కాంపాక్ట్ ు౨ఎ౨, రూ.15 లక్షల నగదు ఇచ్చారు. కానీ దీని తర్వాత అత్తమామలు రూ. 10 లక్షల నగదు, ఒక పెద్ద ు౨ఎ౨ కావాలని డిమాండ్ చేయడం మొదలు పెట్టారు. అందుకోసం తన కూతురును తీవ్ర చిత్ర హింసలకు గురిచేశారని తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. 25 మార్చి 2023న, ఆ మహిళను వేధించి, ఇంటి నుండి వెళ్లగొట్టిన తర్వాత, పంచాయతీ నిర్ణయంతో ఆమెను తిరిగి ఆమె అత్తమామల ఇంటికి పంపించారు. కానీ కట్నం మీద ఆశ మాత్రం వాళ్లకు చావలేదు. వారు కోడలి మీద కోపంతో ఎలాగైన చంపాలని నిర్ణయించుకుని ఆమెకు ఊఎ౨ ఇంజెక్షన్ ఇచ్చారు.

ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయిన వెంటనే, నెటిజన్లు తీవ్రంగా రెస్పాండ్ అయ్యారు. విషయం వైరల్ కావడంతో దేశ మంతా చర్చనీయాంశంగా మారింది. నెటిజన్లు అలాంటి వ్యక్తులను అస్సలు వది పెట్టకూడదని.. వారి ఆత్మ వణికిపోయే విధంగా శిక్షించాలని కామెంట్ చేశారు. మరొక యూజర్ ?కట్నం గురించి కలలో కూడా ఆలోచించడానికి భయపడే విధంగా శిక్ష విధించాలన్నారు. మరొక నెటిజన్? ఆరోపణలు నిజమైతే శిక్ష మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ కామెంట్ చేశాడు.

# యాదాద్రిలో మహాకుంభాభిషేకం ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

యాదాద్రి ఫిబ్రవరి 17,

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే మహాకుంభాభిషేకం ఏర్పాట్లను అధికారులతో ఎండోమెంట్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు..

ఆలయంలో జరిగే పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎక్కడినుండి ఎక్కడ వరకు భక్తులను అనుమతించాలి మహా కుంభాభిషేకం సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయడమే కాకుండా కొండపైకి వచ్చే వాహనాలను కూడా నియంత్రించేందుకు దేశ నలుమూలల నుండి చాలామంది భక్తులు యాదాద్రి రానున్నమని అంతేకాకుండా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడం జరిగింది.

సూర్యాపేట జిల్లా కేంద్రము శివారులో.. "పెద్దగట్టు లింగమంతుల స్వామి" జాతర సందర్భంగా.. స్వామి వారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా.. మంత్రి ఉత్తమ్ కు.. ఆలయ అర్చకులు, అధికారులు స్వామివారికి ఘన స్వాగతం పలికారు. లింగమంతుల జాతరకు ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించిందని.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. రాష్ట్రం, రైతులు అంతా సుభిక్షంగా ఉండాలని పెద్దగట్టు గొల్లగట్టు లింగమంతుల స్వామి వారిని వేడుకున్నట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# మెడికల్ కాలేజీ ముందు కేసీఆర్ జన్మదిన వేడుకలు

నల్గొండ ఫిబ్రవరి 17,

నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీ ముందు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శ్రేణులతో ఆనందం పంచుకున్నారు. కెసిఆర్ పేరు లేకుండా చేయాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం శతకం విధాల ప్రయత్నాన్ని చేసి విఫలమైందని అయన అన్నారు.

గత పది ఏళ్ల కాలంలో కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనం అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో.. నల్లగొండ సూర్యపేట జిల్లా కేంద్రాల్లోని మెడికల్ కాలేజీ భవనాలు నిర్మాణం, భువనగిరిలో మెడికల్ కాలేజీ మంజూరు.. సూర్యాపేట, భువనగిరి జిల్లా కేంద్రాల్లో కొత్త కలెక్టరేట్ భవనాలు సహా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలలో కేసీఆర్ ఉన్నారని జగదీష్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# తెరపైకి ఫాల్కన్ స్కామ

హైదరాబాద్, ఫిబ్రవరి 17, నగరంలో మరో భారీ స్కామ్ వెలుగు చూసింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో కేటుగాళ్లు భారీ మోసానికి తెరతీశారు. అమాయకులకు అధిక లాభాలు ఆశ చూపి ఏకంగా రూ.850 కోట్లు కొట్టేశారు. తక్కువ మె?త్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని అమాయకులను కేటుగాళ్లు నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ బురిడీ కొట్టించారు. మె?బైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు.

హైదరాబాద్‌లో క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్పేరుతో 2021లో కొంతమంది కంపెనీ పెట్టారు. చిన్న తరహా పెట్టుబడుల పేరుతో ఫోంజి స్కీమ్ ను తీసుకువచ్చారు. ఏజెంట్లను నియమించుకుని అమాయకులకు వల పన్నారు.చిన్న తరహా పెట్టుబడుల పేరుతో ఫాల్కన్ సంస్థ మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఒక్క హైదరాబాద్?లోనే ఫాల్కన్ సంస్థ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు తెలిసింది. ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ డైరెక్టర్ కావ్య నల్లూరితో పాటు సంస్థ వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెలును పోలీసులు చీటింగ్ కేసులో అరెస్ట్ చేశారు.తక్కువ మె?త్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయంటూ నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ ప్రజలను బురిడీ కొట్టించారు. మె?బైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు. దేశవ్యాప్తంగా 6,979 మంది బాధితుల నుంచి 17 వేల కోట్లు వసూలు చేసిన ఈ ఘరానా మోసం గురించి తెలిసి పోలీసులే కంగుతిన్నారు. బ్రిటానియా, గోద్రెజ్, అమెజాన్ వంటి సంస్థలో పెట్టుబడుల పేరుతో మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫాల్కన్?కు అనుబంధంగా 14 సంస్థలు ఏర్పాటు చేసి ఈ వసూళ్లకు పాల్పడ్డారు.కేవలం 45 నుంచి 180 రోజుల్లోనే 11 నుంచి 22 శాతం రిటన్స్ వస్తాయని చెప్పడంతో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. ఒక్కొక్కరి వద్ద రూ.25 వేల నుంచి రూ.9 లక్షల వరకూ పెట్టుబడుల పేరుతో వసూలు చేశారు కేటుగాళ్లు. అందినకాడికి దోచుకున్న తర్వాత ఈ ఏడాది జనవరి 15 క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులంతా సైబరాబాద్ పోలీసులను ఫిర్యాదు చేశారు.దీంతో సంస్థ వైస్ ప్రెసిడెండ్ పవన్ కుమార్ ఓదెల, డైరెక్టర్ కావ్య నల్లూరిని అరెస్ట్ చేశారు. పట్టుపడిన ఇద్దరూ అమర్ దీప్ కుమార్, అర్యాన్ సింగ్, యుగంధర్ సింగ్ అనే ప్రధాన నిందితులతో కలిసి వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో గుర్తించారు. వీరంతా సేకరించిన రూ.1,700 కోట్లలో రూ.850 కోట్లు తిరిగి చెల్లించారని, మిగతా రూ.850 కోట్లకు కుచ్చుటోపీ పెట్టారని వెల్లడించారు. ఆ నగదును 14 షెల్ కంపెనీలకు దారి మళ్లించారని తెలిపారు. ఇదిలా ఉండగా.. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ సంస్థకు చెందిన ముగ్గురు కీలక వ్యక్తులు ఇప్పటికే దుబాయ్?కు పారిపోయారు. చైర్మన్ అమర్?దీప్ కుమార్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆర్యన్ సింగ్, సందీప్ దుబాయ్?కు పారిపోయారు. ఈ ముగ్గురిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. మొత్తం ఈ సంస్థకు చెందిన 20 మందిపై సైబర్ క్రైం పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సంస్థకు చెందిన ఆరుగురు ఉద్యోగులు ఇండియాలోనే ఉన్నారని భావిస్తున్న పోలీసులు వీరి కోసం వెతుకులాట సాగిస్తున్నారు. ఈ ఎఫ్ఐడీ సంస్థకు చెందిన బిజినెస్ హెడ్ పవన్?ను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కంపెనీకి ఇద్దరు డైరెక్టర్లుగా ఉన్నారు. ఒకరు అమర్ దీప్ కుమార్, మరొకరు వి.కావ్య. మిగిలిన వాళ్లంతా కంపెనీలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కావడం గమనార్హం. పోలీసులు ఏ1గా అమర్ దీప్ కుమార్ పేరును, ఏ2గా కావ్య పేరును చేర్చారు. ఇన్వెస్టర్ల నుంచి ఒక మొబైల్ యాప్ ద్వారా ఈ ఎఫ్ఐడీ సంస్థ డబ్బులను కలెక్ట్ చేసింది.కనిష్టంగా 15 రోజులు.. గరిష్టంగా ఆరు నెలల కాల పరిమితి వరకూ పెట్టుబడులు పెట్టొచ్చని ఇన్వెస్టర్లను ఈ సంస్థ నమ్మించింది. కొన్ని నెలల పాటు ఇన్వెస్టర్లకు లాభాలను చూపించింది. ఒక పెద్ద మొత్తం కాగానే కుచ్చుటోపీ పెట్టింది. ఈ కంపెనీ ఆఫీస్ హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో ఉంది. జనవరి 10 నుంచి ఈ కంపెనీ ఇన్వెస్టర్లకు డబ్బులు ఎగ్గొట్టింది.

# స్వామి వివేకానంద గురువర్యులు, కాళి ఉపసకుడు రామకృష్ణ పరమహంస -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

శ్రీ రామకృష్ణ పరమహంస అసలు పేరు గధాధర్ ఛటోపాధ్యాయ. ఇతను ఫిబ్రవరి 18, 1836న జన్మించాడు. 19 వ శతాబ్దపు "బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనం" లో ఈయన ప్రభావము చాలా ఉంది. ఆగష్టు 16, 1886న మరణించాడు. ఈయన ఒక ఆధ్యాత్మిక గురువు. విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి.



తనకి ఇష్టం లేకపోయినా గాని శిష్యుల కోరిక మేరకు శ్రీరామకృష్ణ పరమహంస ఒకరోజు పల్లకిలో కూర్చుని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్తున్నారు. వారు వెళ్తున్న మార్గంలో ఒక వేశ్య వాడ వచ్చింది, చీకటి పడింది. విటుల కోసం ఎదురుచూస్తూ వేశ్యలు వారి ఇంటి గుమ్మం ముందు నిల్చుని ఉన్నారు. ఆ దృశ్యాన్ని రామకృష్ణ పరమహంస పల్లకిలో నుండి చూశారు. వెంటనే ఆ పల్లకి నుండి రామకృష్ణ పరమహంస బయటికి వచ్చి ఆ వేశ్యల దగ్గరికి వెళ్ళి వారి పాదాలకు మనస్ఫూర్తిగా, భక్తిభావనతో నమస్కారం చేస్తున్నారు. ఏమి జరుగుతుందో తెలియని ఆశ్చర్యంలో మునిగిపోయిన శిష్యులందరూ రామకృష్ణ పరమహంస గారిని తిరిగి పల్లకిలో కూర్చోబెట్టి కాళిమాత ఆలయానికి తీసుకువచ్చారు. శిష్యులందరూ.. "ఏంటిది గురువు గారు.. పల్లకి నుండి దూకి వేశ్యల కాళ్ళమీద పడి మొక్కడం ఏంటండి.." అని వినమ్రంగా అడిగారు.. దానికి పరమహంస "వాళ్ళు వేశ్యలుగా కనపడ్డారా మీకు.. నాకు మాత్రం సాయంత్రం వేళలో అన్ని చోట్ల అందరి రూపంలో నిలబడి నా తల్లి కాళిమాత నన్ను ఆప్యాయంగా పిలుస్తున్నట్టుగా అనిపించింది.." అని అన్నారు. ఈ సమాధానం వినేసరికి శిష్యులందరి హృదయంలో జ్ఞాన సూర్యుడు ఉదయించాడు.

ప్రతి ఒక్కరి పుట్టుకకు ఒక కారణం ఖచ్చితంగా ఉంటుంది. ఇక్కడ పనికిరాని వాడు అంటూ ఎవరూ లేరు. ఒకరు స్వాతంత్రం సాధించడానికి పుడితే ఇంకొకరు సైంటిస్ట్ గా నూతన ఆవిష్కరణల కోసం పుట్టారు. ఒకరు డాక్టర్ గా ప్రాణాలను రక్షించడానికి పుడితే మరొకరు జవానుగా దేశ రక్షణ కోసం పుట్టారు. తమలోని శక్తిని, తమ విలువను పరిపూర్ణంగా తెలుసుకున్న వారే మహాత్ములుగా ఎదిగారు.. వారే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. రామకృష్ణ పరమహంస గారి జన్మకు కారణం సకల ప్రాణులను చైతన్య పరచడం. ఆధ్యాత్మిక తత్వమే సకల జనులను ఉన్నతులగా తీర్చిదిద్దుతుందని, ఆధ్యాత్మిక తత్వమే జనులకు ఉన్నతులగా తీర్చిదిద్దుతుందని, ఆధ్యాత్మిక తత్వమే జనులకు పరిపూర్ణ మనశ్శాంతిని కల్పిస్తుంది.. అని ఆచరించి, జీవించి, బోధించి ఎంతోమంది జీవితాలను కేవలం కొన్ని క్షణాలలో మార్చిన గురువు రామకృష్ణ పరమహంస. తల్లిదండ్రులు పరమహంసకు పెట్టిన పేరు గదాధర్, పశ్చిమ బెంగాల్ లోని కామార్పుకూర్ అనే మారుమూల గ్రామంలో అతిపేద తల్లిదండ్రులకు వారు జన్మించారు. పరమహంస గారికి చిన్నతనం నుండి చదువులు గాని, డబ్బు సంపాదించడం అనే వాటి మీద అస్సలు ఇష్టం ఉండకపోయేది. కాని లలితకళలు, చిత్రలేఖనం, ప్రకృతిని చిన్నతనం నుండి మనస్ఫూర్తిగా ప్రేమించేవారు. పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయులు చెప్పే పాఠాల కన్నా సాధువుల బోధనలే శ్రద్ధగా వినేవారు. అప్పటి వరకు వారి జీవితం సాధారణంగానే సాగిపోయింది కాని కొంత కాలానికి పరిస్థితుల మూలంగా దక్షిణేశ్వరంలోని కాళిమాత దేవాలయంలో పూజారిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత వారి జీవితం సమూలంగా మారిపోయింది.

పూజారిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి గర్భగుడిలో ఉన్న కాళిమాత ప్రతిమను చూస్తూ "ఈ రూపంలో ఉన్నది నిజంగా కాళిమాత యేనా లేదంటే ఉట్టి జీవంలేని రాయి మాత్రమేనా" అని తదేకంగా చూసేవారు. ఇందులో నిజంగా దేవత ఉంటే ఖచ్చితంగా నాకు కనిపించాలి, మాట్లాడాలి, నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి అని కాళిమాత ప్రత్యక్షం కావాలని ప్రార్ధనలను ప్రారంభించారు. చిన్నపిల్లవాడిని కన్నతల్లి ఒంటరిగా ఒదిలిపెడితే ఆ పిల్లవాడు అమ్మకోసం ఎలా ఏడుస్తారో అలా అమ్మ దర్శనం కోసం కన్నీటితో వేడుకునేవారు.. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ఆలయం, అడవి అన్న ప్రాంతం లేకుండా కాళిమాత దర్శనం అయ్యేంత వరకు ప్రార్ధన ఆపలేదు. ఒక దివ్య రోజునాడు కాళిమాత దర్శనం పరమహంసకు కలిగింది. ఇలా ఒక్కరోజు జరగలేదు.. ఆయన ఎప్పుడు ఆర్తితో పిలిచినా గాని కన్నబిడ్డను చేరుకునే తల్లిలా ప్రేమతో అమ్మవారు దర్శన భాగ్యం కల్పించేవారు.

రామకృష్ణ పరమహంస, శారదామాతలకు చిన్నతనంలోనే వివాహం జరిగినా కాని సంతానం, సంసార బంధంతో సమస్త మానవాళికి చెయ్యవలసినవి చెయ్యలేమని దంపతులిద్దరూ శారీరకంగా జీవితాంతం కలవకుండా బ్రహ్మచర్యం పాటించారు. రామకృష్ణ పరమహంస గారి గురువు తోతాపురి. ఆయన బోధనలతో పరమహంసకు తాను ఎవరో తన పుట్టుకకు అర్ధం ఏమిటో తెలుసుకున్నారు. ఇక అప్పటి నుండి తన బోధనలను విశ్వవ్యాప్తం చేశారు. హిందూ మతం నుండి మాత్రమే ?

# ప్రతి విద్యార్థి హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లిప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా కట్టుదిట్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో బాలికల హాజరు శాతం, మధ్యాహ్నం భోజన పథకం అమలు, విద్యార్థినులకు అందుతున్న విద్య బోధన తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థు లు, పనిచేసే ఉపాధ్యాయుల హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలని, హాజరు వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.భవిష్యత్తులో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి బిల్లులు త్వరగా జనరేట్ చేసి చెల్లింపులు జరిపేందుకు కూడా ఎఫ్.ఆర్.ఎస్ హాజరు పరిగణలోకి తీసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

# దళిత ఆత్మగౌరవ పతాక భాగ్యరెడ్డి వర్మ -నేడు భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

దళితులు పంచములు కాదు.. ఆది హిందువులు అంటూనే జోగిని, దేవదాసి వంటి దురాచారాలను రూపుమాపేందుకు ఉద్యమించారు. మన్యం సంఘాన్ని స్థాపించి దళితుల్లో చైతన్యం తెచ్చారు. జగన్ మిత్ర మండలి పేరిట దళిత బాలబాలికలకు విద్య నేర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారు. పలు సేవా కార్యక్రమాలతో దళిత జనోద్ధారకుడిగా, సంఘ సంస్కర్తగా, వైతాళికుడిగా నిలిచారు.. భాగ్యరెడ్డి వర్మ. మాదరి భాగయ్యగా జన్మించి.. సమాజ సేవా కార్యక్రమాలతో భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధి చెందిన ఆయన వర్ధంతి ఈ రోజు..

నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో అనగారిన వర్గాల గొంతుక భాగ్యరెడ్డి వర్మ.. 1888 సం. మే 22 నాడు మాదిరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు జన్మించారాయన.. తొలిపేరు



భాగయ్య.. అయితే వారి కుల గురువు భాగ్యరెడ్డి అనే పేరు పెట్టారు.. (రెడ్డి అంటే పాలకుడు అనే అర్థం కూడా ఉంది) చిన్నప్పటి నుండి సామాజిక స్పృహను అలవరచుకున్న భాగ్యరెడ్డిపై ఆర్యసమాజం, బ్రహ్మసమాజం, బౌద్ధం ప్రభావం కూడా ఉంది. అంటరానితనం, దేవదాసీ వ్యవస్థ, మద్యపానం తదితర రుగ్మతలపై పోరాటాలు చేయడమే కాదు, స్వయంగా దళితులకు విద్య, ఉపాధి, సామాజిక హోదాల కోసం తన వంతు కృషి చేశారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాను చూసి ఆర్యసమాజం వర్మ అనే బిరుదును ఇచ్చింది.. అలా భాగ్యరెడ్డి వర్మ పేరు వచ్చింది.

అంబేద్కర్ కన్నా ముందే దేశ వ్యాప్తంగా దళితులకు అనాదిగా జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తిన మహానాయకుడు భాగ్యరెడ్డి వర్మ.. తదనంతర కాలంలో బాబా సాహెబ్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నారు ' మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందువులం..' అని సగర్వంగా చాటారు.. అనగారిన కులాలను ఆది హిందువులు అని పిలవాలని పిలుపునిచ్చారు. భాగ్యరెడ్డి వర్మ సూచన మేరకు హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలు వారిని ఆది హిందువులుగా గుర్తించాయి. ప్రారంభంలో జగన్ మిత్ర మండలి, ఆ తర్వాత కాలంలోఆది హిందూ మహా సభ పేరిట తన సేవా కార్యక్రమాలు నిర్వహించారు.. 1910లో చాదర్ఘాట్ దగ్గర ఆది హిందూ పాఠశాల ప్రారంభించారు. మహాత్మా గాంధీ ఈ పాఠశాలను సందర్శించారు. కాలక్రమంలో ఆది హిందూ పాఠశాలలు 26కు విస్తరించాయి.

భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ (తెలంగాణ) సంస్థానానికే పరిమితం కాలేదు.. 1917లో విజయవాడలో అంటరాని కులాల సదస్సును నిర్వహించారు. ఆంధ్ర జిల్లాల్లో కూడా పర్యటించి అనగారిన వర్గాల్లో చైతన్యం తీసుకు వచ్చారు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.. భాగ్యరెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో కన్నుమూశారు. 51 ఏళ్లకే ఆయన అకాల మరణంతో ఆది హిందూ ఉద్యమం, అనగారిన వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి విఘాతం కలిగించింది. భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను గుర్తు చేసుకుందాం..

# కేసీఆర్ను చూసి నాకు ఏడుపొచ్చింది

హైదరాబాద్ ఫిబ్రవరి 17,

కేసీఆర్ ను చూసి నాకు ఏడుపొచ్చిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. అప్పటికి 11 రోజులైంది. కంట్రోల్ లో లేడు. వణుకుతున్నాడు. పట్టుదల మాత్రం వీడలేదు. నా కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి. ఎంతో బాధపడ్డాం. కానీ ఆయన మాత్రం కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ఏర్పాటు ప్రకటన ప్రారంభమైంది అంటేనే దీక్ష విరమిస్తా అన్నాడని గుర్తు తెచ్చుకున్నారు.

# నందినగర్ అంజనేయ స్వామి ఆలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్ ఫిబ్రవరి 17,

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు బంజారాహిల్స్ లో ఘనంగా జరిగాయి. వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంది నగర్ లోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కెసిఆర్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నంది నగర్ గ్రౌండ్ నుంచి తెలంగాణ భవన్ వరకు లాంగ్ లైవ్ కెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ భారీ పాదయాత్ర నిర్వహించారు.

## కృష్ణలంకలో అగ్నిప్రమాదం

విజయవాడ

విజయవాడ కృష్ణలంకలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కృష్ణలంకలోని నిర్మల శిశు భవన్ వద్ద మూడు పోర్షన్ల తాటాకుల ఇల్లు అగ్నికి ఆహుతి అయింది. ఆదివారం రాత్రి 12:30 గంటల సమయంలో ఘటన జరిగినట్లు సమాచారం. మూడు పోర్షన్ లలో ఒక కుటుంబం అద్దెకు ఉంటుండగా ఆ ఇంట్లో తొలుత అగ్నిప్రమాదం జరిగింది. ఆ మంటలు క్రమేనా మిగతా రెండు పోర్షన్లకు సైతం అంటుకోవడం వలన మంటలు చెలరేగి ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది గంటపాటు శ్రమించి ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపు చేశారు. మూడు పోర్షన్లలోని సామాన్లు దగ్ధమయ్యాయి ప్రాణ నష్టం జరుగ లేదు.

==========================

# కోనేరు కోనప్ప దారెటు

అదిలాబాద్, ఫిబ్రవరి 17, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో సంచలనం అంటే సిర్పూర్ నియోజకవర్గానిదే.. ఎప్పుడు ఏది జరిగినా రాష్ట్రవ్యాప్త చర్చకు దారి తీస్తుంది. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది.. రాజకీయపరంగా ఎప్పుడూ సైలెంట్ గా ఉండే మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచనాలకు దారి తీస్తున్నాయి. ఆయన మాట్లాడిన మాటలు కాంగ్రెస్ పార్టీలో ఉన్న విభేదాలు బయటపెట్టినట్లయ్యిందని పలువురు చర్చించుకుంటున్నారు. సొంత పార్టీలోనే అసమ్మతి రాజుకోవడంతో కోనప్పా మండిపడుతున్నారు.తాను చెప్పిన పనులతో పాటు గతంలో నియోజకవర్గానికి తాను తీసుకువచ్చిన పనులు సైతం రద్దు చేస్తుండటం ఆయన కోపానికి ఆజ్యం పోసినట్లయ్యింది. దీంతో ఏం చేయాలనే విషయంలో ఆయన మల్లగుల్లాలు పడుతున్నారు. దీనికి తోడు ఇటివలే ఆయన తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించడం రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది. కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన తర్వాత బీఎస్పీ పార్టీలో చేరి, ఆ తర్వాత బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుని అటు నుంచి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. ఇప్పుడు ఆ పార్టీలోనే ఆయనకు ఇబ్బందులు తప్పడం లేదు.. స్థానికుడైన ఎమ్మెల్సీ దండే విఠల్ సైతం ఇక్కడ రాజకీయంగా పాగా వేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప, దండే విఠల్ మధ్య ప్రచ్ఛనయుద్ధం సాగుతోంది.నిన్న మొన్నటి వరకు ఉప్పు, నిప్పులా ఉన్న కోనేరు కోనప్ప, ఆయన అల్లుడు శ్రీనివాస్ కలిసిపోయినా.. దండే విఠల్ రూపంలో కోనప్పకి కాంగ్రెస్ లో అడ్డంకిగా మారారు. కోనప్ప రాజకీయంగా ముందుకు సాగాలని చూసినా దండే విఠల్ కు పదవి ఉండటం, కోనప్పకి అలాంటిదేమి లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. అదే సమయంలో అధిష్టానం నుంచి సరైన మద్దతు లేకపోవడంతో ఏం చేయాలో ఆలోచనలో పడ్డారు. ఇక ఇదంతా ఒక్కెత్తు కాగా, ఆయన ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో విడుదల చేయించిన నిధులు, అభివృద్ధి పనులను సైతం రద్దు చేయించడం ఆయనకు పుండు మీద కారం చల్లినట్లైంది. వీటన్నంటిని గమనించిన కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీనీ వీడేందుకు సిద్ధమయ్యారు.ఇటీవల ఓ సభలో తాను వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఏ రాజకీయ నిర్ణయమైనా ప్రజల ముందే తీసుకుంటానని స్పష్టం చేశారు. కేసీఆర్ దేవుడిలా వంతెన, రోడ్లు, అభివృద్ధి పనులు మంజూరు చేస్తే వాటిని రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలోని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న



పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నా వెంట ఉంటూ నన్నే ముంచిన ఘటాలు ఉన్నారని అన్నారు. గుడిపేట, వీర్ధండి బ్రిడ్జి నిర్మాణానికి ప్రజలు ఉద్యమం చేయాలన్నారు. పదవిలో ఉన్న నాయకులు మీ ఊరికి వస్తే నిలదీయండంటూ పిలుపునిచ్చారు. కోనేరు కోనప్ప తిరిగి బీఆర్ఎస్ పార్టీకి దగ్గరయ్యే అవకాశం ఉ ఒదంటూ రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఇటీవలే కేస్లాపూర్ నాగోబా జాతరకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి వచ్చి నాగోబాను దర్శించుకున్నారు. అప్పుడే ఈ విషయం తేటతేల్లైంది కానీ, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటివలే ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడిన మాటల్లో రెండు, మూడు సార్లు కేసీఆర్ ను పొగడడం, రాష్ట్ర ప్రభుత్వాన్ని, అందులో ఉన్న మంత్రులు, నాయకులను తిట్టడం దానికే సంకేతం అని పలువురు స్పష్టం చేస్తున్నారు.కేసీఆర్ దేవునిలా వంతెనలు, రోడ్లు మంజూరు చేశారని ఆయన ప్రసంగంలో చెప్పుకొచ్చారు. అదే సమయంలో కేసీఆర్ దయతోనే ఈ ప్రాంత రైతులకు వేల సంఖ్యలో విద్యుత్ కనెక్షన్లు ఇప్పించగలిగానని చెప్పుకొచ్చారు. ఇలా కేసీఆర్ ను పొగుడుతూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని తిడుతూ తాను మాత్రం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఇంకా చాలా దూరం ఉన్న సమయంలో కోనేరు దారెటు..? అనేది కొద్ది రోజుల తర్వాత కానీ తెలియదు..!

## గ్రాడ్యుయేట్స్ బంగారు భవిష్యత్తు కోసం ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించండి

### న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

సంగారెడ్డి ఫిబ్రవరి 17, సంగారెడ్డి జిల్లా, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల నాయకుల సమక్షంలో పట్టబద్రుల ఎలక్షన్లో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోరిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల ని ఘనంగా శాలువాతో సన్మానించి విత్ డ్రా నామినేషన్ ఫామ్ ను అందజేసిన సందర్భంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు తెలియజేస్తూ ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ, సిద్దిపేట ఓయూ పీజీ కాలేజీలో, మరియు మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్, జిల్లాలలో గ్రాడ్యుయేట్స్ యొక్క పరిస్థితులు తినడానికి తిండి లేక, సరైన మౌలిక వసతులు లేక బాధపడుతున్న పట్టభద్రుల యోగక్షేమాల కోసం తేదీ 10 ఫిబ్రవరి రోజున కరీంనగర్ జిల్లాలో స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో పోటీ చేయుటకు నామినేషన్ విజయవంతంగా దాఖలు చేయడం జరిగింది, అదేవిధంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని దృష్టిలో ఉ ంచుకొని, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి నాయకత్వాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని పట్టభద్రుల సంక్షేమం కోసం ఉ పయోగించుటకు, అహర్నిశలు పట్టభద్రుల సమస్యలు పరిష్కరించుటకు బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోసం విత్ డ్రా చేసిన నామినేషన్ పత్రాన్ని తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి కి అందజేశారు.ఈ సందర్భంలో మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల సమస్యలను పరిష్కరించేందుకు నాలుగు ఉమ్మడి జిల్లాల పర్యటన కొనసాగిస్తామని అందుకు పట్టభద్రులు అందరూ ఏకతాటిపై ఐక్యతతో కాంగ్రెస్ పార్టీని బలపరిచి మెదక్, నిజాంబాద్,అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎలక్షన్లో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ిం.

## కాన్పూర్ ఐఐటీలో చదవి... చివరకు... మస్తాన్ సాయి కథ చాలా ఉంది

హైదరాబాద్, ఫిబ్రవరి 17,

తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని నెలలుగా వినిపిస్తున్న పేరు మస్తాన్ సాయి. మొదట డ్రగ్స్ కేసులో అరెస్టైన మస్తాయి సాయి ఆపై అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు రికార్డ్ చేసి వేధింపులకు గురిచేస్తున్నాడని మరికొన్ని సెక్షన్లు కేసులో చేర్చారు. యువతులను ట్రాప్ చేసి వారికి కూల్ డ్రింక్స్ లో మత్తు మందు ఇచ్చి వందల మంది నగ్న వీడియోలు రికార్డ్ చేసి హార్డ్ డిస్కులో స్టోర్ చేశాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. మరోవైపు డ్రగ్స్ విక్రయాలతో పాటు అతడికి నిర్వహించిన డ్రగ్స్ టెస్టులోనూ పాజిటివ్ గా తేలింది. రాజ్ తరుణ్ మాజీ లవర్ లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో పాటు డ్రగ్స్ కేసు, అమ్మాయిల వీడియోలు అంటూ మస్తాన్ సాయి చిక్కు?ల్లో ఇరుక్కున్నాడు. సాధారణంగా డ్రగ్స్ కేసులు, అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేశాడనో, సెలబ్రిటీలతో వివాదంలో చిక్కుకుంటోనే అందరి ఫోకస వారిపై ఉంటుంది. ఇంతకీ అతనెవరు అతడి బ్యాక్గ్రౌండ్ ఏంటన్న విషయాలు సెర్చ్ చేస్తుంటారు. ప్రస్తుతం మస్తాన్ సాయి ఏం చేసేవాడు, అతడి బ్యాక్గ్రౌండ్ పై ఇంటర్నెట్లో చెక్ చేసిన వారు అతడు ఐఐటీయన్ అని తెలిసి షాకవుతున్నారు.

మస్తాన్ సాయిది అసలు పేరు రవి బావాజి మస్తాన్రావు. గుంటూరు జిల్లా మస్తాన్ సాయి స్వస్థలం. అతడి తల్లిదండ్రులు గుంటూరులోనే ఉంటారు. మస్తాన్ సాయి కుటుంబసభ్యులు గుంటూరు మస్తాన్ దర్గా ధర్మకర్తలుగా ఉన్నారు. చదువులో టాలెంటెడ్ అయిన మస్తాన్ సాయి ఐఐటీ కాన్పూర్ లో బీటెక్ పూర్తి చేశాడు. హైదరాబాద్లో ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ జాబ్ కూడా చేశాడు. ఆపై సొంతంగా చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ రన్ చేశాడని సమాచారం. ఈ క్రమంలో పబ్లకు వెళుతూ లగ్జరీ లైఫ్నకు అలవాటు పడిన మస్తాన్ సాయి పార్టీలతో కాలక్షేపం చేసేవాడు. ఆపై డ్రగ్స్ దందా మొదలపెట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. పబ్లకు వెళ్తూ మొదట డ్రగ్స్ తీసుకోవడం మొదలుపెట్టి, ఆపై అదే బిజినెస్ గా మార్చుకుని టాలీవుడ్కు చెందిన పలువురితో పరిచయాలు పెంచుకున్నాడు. రిచ్ పర్సన్లా కనిపిస్తూ అమ్మాయిలను ట్రాప్ చేసేవాడు. మరోవైపు కొన్ని సోషల్ అకౌంట్లతో యాక్టివ్ గా ఉంటూ సినిమాల్లో నటించాలని ఆశపడే అమ్మాయిలను ట్రాప్ చేశాడని ఆరోపణలున్నాయి. ఇన్స్టాగ్రామ్ లో చాట్ చేసి వారికి తెలియకుండానే కూల్ డ్రింక్స్ లో మత్తు మందు కలపడం, డ్రగ్స్ చాక్లెట్లు ఇచ్చి వారిని లోబర్చుకునేవాడు. మత్తులో ఉన్న యువతులను అశ్లీల వీడియోలు తీయడం, వారితో ఏకాంతంగా గడిపిన సమయంలోనూ సీక్రెట్గా వీడియోలు రికార్డ్ చేసి స్టోర్ చేశాడు. నగ్న వీడియోలు ఉన్నాయంటూ బ్లాక్మెయిల్ చేసి వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తూ లగ్జరీ లైఫ్ లీడ్ చేసేవాడు. కొందరు అమ్మాయిల్ని బెదిరించి వారికి తెలియకుండా మళ్లీ వీడియోలు రికార్డు చేసి హార్డ్ డిస్కులో స్టోర్ చేశాడని పోలీసుల విచారణలో ఒక్కో విషయం వెల్లడవుతోంది. తరుణ్ మాజీ లవర్ లావణ్యతో 2022 నుంచి మస్తాన్ సాయికి పరిచయం ఉంది. తనకు తెలియకుండానే మస్తాన్ సాయి డ్రగ్స్ కు అలవాటు చేశాడని లావణ్య ఆరోపించింది. రాజ్ తరుణ్ తో తన రిలేషన్ బ్రేక్ కావడానికి కారణం అయ్యాడని.. తనను సైతం లైంగికంగా వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. రాజ్తరుణ్ చెప్పాడని లావణ్య వీడియోలను డిలీట్ చేశాడని సమాచారం. ఓ వివాహ వేడుకకు వచ్చిన సమయులో లావణ్యపై లైంగిక దాడికి యత్నించాడని లావణ్య తెలిపింది. చాలా మంది అమ్మాయిల వీడియోలు తీసి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని నార్సింగి పోలీసులకు గత ఏడాది ఫిర్యాదు చేసింది. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు గుంటూరు వెళ్లి మస్తాన్ సాయిని అరెస్ట్ చేయడం తెలిసిందే.కేసు, నగ్న వీడియోల కేసులో మస్తాన్ సాయి కస్టడీ ముగియడంతో రంగారెడ్డి కోర్టు ఇటీవల 14 రోజుల రిమాండ్ విధించింది. పోలీసులు మస్తాన్ సాయిని చంచల్గూడ జైలుకు తరలించారు. అయితే కస్టడీ విచారణలో నిందితుడు మస్తాన్ సాయి కీలక విషయాలు బహిర్గతం చేసినట్లు సమాచారం. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న హార్డ్ డిస్క్లో వందల మంది యువతుల అశ్లీల వీడియోలను పోలీసులు గుర్తించారు. పార్టీలో కూల్ డ్రింక్ లో డ్రగ్స్ కలిపి, వారు మత్తులోకి జారుకున్నాక నగ్నంగా వీడియోలు తీసి బెదిరింపులకు పాల్పడ్డాడని పోలీసులు గుర్తించారు. వారి పేర్లతో ఫోల్డర్స్ క్రియేట్ చేసి.. వాటితో బెదిరింపులకు పాల్పడి కొందరిపై అత్యాచారానికి పాల్పడినట్లు అతడిపై ఆరోపణలున్నాయి. మస్తాన్ సాయి ఇంట్లోనూ పార్టీలు జరిగేవని, అవి డ్రగ్స్ పార్టీలేనా.. అయితే ఎవరెవరు వచ్చేవారనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. బిగ్ బాస్ కంటెస్టెంట్, ఆర్జే శేఖర్ బాషాతో పాటు టాలీవుడ్ హీరో నిఖిల్ సైతం ఈ కేసులో చిక్కుకున్నాడు. వీరి వీడియోలు సైతం మస్తాన్ సాయి వద్ద ఉ ండటంతో ఈ కేసు కలకలం రేపుతోంది. మరోవైపు రాజ్ తరుణ్ వర్సెస్ లావణ్య వివాదం ఎలాగూ ఉంది.

# కమలంలో పీక్స్ కు చేరిన అంతర్గత పోరు...

హైదరాబాద్, ఫిబ్రవరి 17, ( తెలంగాణ బీజేపీలో మళ్లీ రచ్చ మొదలైందంటూ వార్తలు గుప్పుమంటున్నాయి. పార్టీలో సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా అధ్యక్షుల నియామకంపై విమర్శలు?పీక్ స్టేజ్కు చేరుకున్నాయి. మొదటి విడతలో 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించిన కాషాయ పార్టీ? రెండో విడతలో నలుగురు పేర్లు ప్రకటించింది. దీంతో అధ్యక్షుల సంఖ్య 23కి చేరింది. మిగిలిన జిల్లాల్లో అధ్యక్ష ఎంపికను పెండింగ్లో పెట్టి ఊరిస్తూ వస్తోంది. అయితే అధ్యక్షుల ప్రకటనలో ఊరిస్తోందా.. లేక అనుకున్న వారికి ఇచ్చేందుకు యత్నాలా అనే వార్తలు గుప్పుమంటున్నాయి. తాజాగా ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలతో? ఆ వాదనలకు ఆజ్యం పోసినట్లు అయ్యిందనే కామెంట్స్ జోరుగా వినిపిస్తున్నాయిమహిళలకే పెద్దపీట వేస్తామంటూ ప్రేమ ఒలకబోసిన కమలం పార్టీ..ఇప్పటి వరకూ ప్రకటించిన 23 జిల్లాల అధ్యక్షుల్లో కేవలం ఒక్క మహిళకే అవకాశం ఇచ్చి..విమర్శలపాలవుతోంది. సంగారెడ్డి జిల్లా మినహాయిస్తే? హేమా హేమీలున్న జిల్లాలోనూ మహిళలకు.. ఒక్కరంటే.. ఒక్కరికీ కూడా అవకాశం ఇవ్వకపోవడంతో మహిళా నేతల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందట. అంతేకాదు? పార్టీలో పనిచేసే వారికి కాకుండా? ఇతరులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు కూడా ముందు నుంచే వినిపిస్తున్నాయి.సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని భారతీయ జనతా పార్టీ చెబుతోంది. గ్రామీణ స్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నామని చెప్పుకుంటోంది. అందుకు భిన్నంగా నేతల తీరు కనిపిస్తోందని సొంత పార్టీలో చర్చ జరుగుతోందట. ఇప్పటికే.. బూత్, మండల స్థాయిలో కమిటీలను సైతం ఏర్పాటు చేశామని.. అందులో భాగంగానే ఆయా జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తున్నామని రాష్ట్రనాయకత్వం చెబుతున్న మాట. ఇప్పటికే 19 జిల్లాలకు అధ్యక్షులను నియమించామని చెబుతున్న కాషాయ పార్టీ.. చెబుతున్న లెక్కలకు.. చేసే పనులకు పొంతన లేకుండా వ్యవహరిస్తోందని.. సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారట. తాజాగా మరో నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించడంతో మళ్లీ రచ్చ మొదలైందని పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. పార్టీలో ఫైర్ బ్రాండ్గా పేరు తెచ్చుకున్న రాజాసింగ్ వంతు వచ్చింది. ప్రకటించిన నాలుగు జిల్లాల్లో గోల్కొండ జిల్లాకు సంబంధించిన అధ్యక్షుడు నియామకం అంశంలో.. ఆయన రాష్ట్ర బీజేపీ నాయకత్వాన్ని ఎడాపెడా ఉతికి ఆరేశారట. ఎంఐఎం, బీఆర్ ఎస్ తో కుమ్మక్కై తిరిగిన.. ఉమా మహేంద్రకు? అధ్యక్ష పదవి ఎలా కట్టబెడతారంటూ మండిపడ్డారట. ఇప్పటికే అధ్యక్షులను ప్రకటించిన జిల్లాల్లో? మెజారిటీ జిల్లాల్లో అసంతృప్తి?. పీక్ స్టేజీలో ఉన్న నేపథ్యంలో రాజాసింగ్ చేసిన కామెంట్స్.. హాట్గా మారాయనే వార్తలు గుప్పుమంటున్నాయి. అసలే.. ఎంపిక విషయంలో ఇబ్బందుల్లో ఉన్న అధిష్టానానికి? రాజాసింగ్ లాంటి వ్యక్తి ప్రశ్నలతో ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందంటూ ప్రచారం సాగుతోంది.తెలంగాణ బీజేపీ అంటే అందరికీ ఠక్కున గుర్తొచ్చేది ఎమ్మెల్యే రాజాసింగ్ పేరు. ఆ పార్టీలో ఆయన ఫైర్ బ్రాండ్గా పేరు తెచ్చుకున్నారు. ప్రత్యర్థులను తనదైన శైలిలో ఇరకాటంలో పెట్టే వ్యక్తిగా రాజాసింగ్కు ఫాలోయింగ్ కూడా ఉంది. అలాంటి వ్యక్తి.. సొంతపార్టీపై చేసిన హాట్ కామెంట్స్.. రాష్ట్ర నాయకత్వానికి కొరకరాని కొయ్యగా మారాయనే టాక్ నడుస్తోంది. రాజాసింగ్ అంటే..ఒక మతానికి ఫైర్ బ్రాండ్గా చెబుతుంటారు. బీజేపీకి సంబంధించిన హిందువులు? ఆయన్ను అమితంగా ఇష్టపడుతారు. అలాంటి నేతకు.. ఇప్పుడు పార్టీలో ఆదరణ కరువైందనే వార్తలు



గుప్పుమంటున్నాయి. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడ కూడా రాజాసింగ్ కనిపించకపోవటంతో? వస్తున్న వార్తలకు మరింత బలం చేకూరునట్లు అవుతోంది.ఇక్కడే.. అసలైన ట్విస్ట్ ఉంది. నిజంగానే పార్టీ నేతలు? రాజాసింగ్ను దూరం పెడుతున్నారా.. లేక పార్టీ వ్యవహారాలు నచ్చక ఆయనే దూరంగా ఉంటున్నారా అనే చర్చ జోరుగా సాగుతోంది. ఉన్న ఫలంగా మరోసారి.. రాజాసింగ్ సొంత పార్టీపై సంచలనమైన వ్యాఖ్యలు చేయడంతో? ఆ పార్టీలో సంస్థాగతంగా ఏం జరుగుతోందో తెలియని గందరగోళ పరిస్థితుల్లోకి పార్టీ శ్రేణులు వెళ్లారనే టాక్ బలంగా వినిపిస్తోందిజిల్లాల అధ్యక్షుల నియామక అంశంలో? ఎంపీలు, ఎమ్మెల్యేలు.. వారి వారి నియోజకవర్గాలలో కొందరి పేర్లు ప్రతిపాదిస్తూ వారికే అధ్యక్ష పదవులు ఇవ్వాలని అధిష్టానానికి సూచనలు చేశారట. అందులో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా తన నియోజకవర్గంలోని గోల్కొండ జిల్లాకు ఎస్సీ లేదా బీసీ నేతని జిల్లా అధ్యక్షుడుగా నియమించాలని అధిష్టానానికి సూచనలు చేసినట్టుగా తెలుస్తోంది. కానీ.. ఎంఐఎం, బీఆర్ఎస్ తో తిరిగిన ఉమా మహేందర్క అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారట. అంతేకాదు.. రెండు రోజులు పార్టీ నాయకత్వానికి డెడ్ లైన్ కూడా ఇచ్చారనే ప్రచారం సాగుతోంది. ఈలోగా అధ్యక్షుడి అంశంలో పార్టీ నిర్ణయం మార్చుకోకపోతే .. తామేంటో చూపిస్తామంటూ హెచ్చరికలు కూడా జారీ చేశారట.గోల్కొండ జిల్లా అధ్యక్షుడి ఎంపికపై రాజాసింగ్ ఆడియో రిలీజ్ చేశారు. అందులో.. తనపై ఎంత కుట్ర కోణం దాగి ఉందో తెలుస్తుందంటూ హాట్ కామెంట్స్ చేశారు. అధిష్టానానికి మాతో పని లేదని అనుకుంటున్నారా..? మాతో అవసరం లేదని అనుకుంటున్నారా.. అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసేశారు. హిందూ ధర్మాన్ని ఆచరించడం నేర్చుకున్నాను తప్ప? కొంతమంది చేస్తున్నట్టుగా బ్రోకరిజాన్ని నేర్చుకోలేదనంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. హిందూ ధర్మం కాని బ్రోకరిజం వల్లే?? తెలంగాణలో ఎప్పుడో అధికారంలోకి రావాల్సిన పార్టీ వెనుకబడిపోయిందనేది రాజాసింగ్ వాదనగా తెలుస్తోంది. కొంతమంది ఉన్నంతకాలం.. తెలంగాణలో అధికారంలోకి రావడం కష్టమేనంటూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు రాజాసింగ్. అవసరమైతే? పార్టీ నుంచి వెళ్లిపోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని.. తమకు పదవులు ముఖ్యం కాదంటూ.. పార్టీ నాయకత్వానికి చురకలు అంటించారు రాజాసింగ్.గత అసెంబ్లీ ఎన్నికల్లో.. బీసీ ముఖ్యమంత్రి నినాదంతో కమలదళం ఎన్నికలకు వెళ్లింది. మిషన్-90 లక్ష్యంతో.. 90 స్థానాలు సాధిస్తామని చెప్పుకొచ్చిన కమలం నేతలు?తొమ్మిది సీట్లు కూడా సాధించలేకపోయారు. అదే అంశంపైనా రాజాసింగ్ ఫైనల్ టచ్ కూడా ఇచ్చేపారేశారు. తన బ్రాడ్ కాస్టింగ్ మీడియా గ్రూపులో.. పార్టీని, పార్టీ నాయకత్వాన్ని టార్గెట్ చేస్తూ మెసేజ్ రిలీజ్ చేశారు. పార్టీలో బీసీ నినాదంపైనా రాజాసింగ్ గట్టిగానే విమర్శలు చేశారు. బీసీల పార్టీ అంటారు. బీసీ ముఖ్యమంత్రి అంటారు.. కానీ?స్టేట్ అధ్యక్షుడు, బీజేపీఎల్పీ ఫ్లోర్ లీడర్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా వేరే కులస్తులను నియమించారని.. ఇంకెక్కడి బీసీలంటూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు.. కాంట్రవర్రీగా మారాయట. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనపై ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకునే అవకాశం ఉందని పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.జిల్లాల అధ్యక్షుల నియామకం కావొచ్చు.. బీజేపీలో బీసీలకు ప్రాధాన్యత అంశంలో కావొచ్చు? రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను బిజెపి అధిష్టానం ఎలా తీసుకుంటుందనే అంశం ఉ త్కంఠగా మారింది. తన అవసరం పార్టీకి లేదా.. పార్టీ నుంచి వెళ్లమంటే ?ఈ క్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్లిపోతానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై.. రాష్ట్రనాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోనుందే చర్చ సాగుతోంది.

## శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై హోంమంత్రి సమీక్ష

శ్రీకాళహస్తి ఫిబ్రవరి 17,



మహాశివరాత్రి పురస్కరించుకుని శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై హోంమంత్రి అనిత సమీక్ష జరిపారు. భక్తులు ఎక్కువగా తరలి రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, వసతి సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. శ్రీకాళహస్తికి వచ్చి స్వామిని దర్శించుకునే ఆడపడచులకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పసుపుకుంకుమలు ఇవ్వడం అభినందనీయం.

స్వామిని దర్శించుకుని ఆశీర్వాదం పొందిన అనంతరం మమ్మల్ని భక్తులు కూడా ఆశీర్వదించి వెళ్లాలని కోరుతున్నానని అన్నారు.

బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నాం. అంబులెన్స్, ఫైర్, మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్స్ వంటి అత్యవసర సేవలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అప్రమత్తంగా ఉంచాలని అన్నారు. వీఐపీ పాస్ లు స్వామిని దర్శించుకున్న అనంతరం తిరిగి తీసుకుంటాం.ఎ

# కుల గణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోంది

## ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు

## క్రైస్తవుల్లో ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను మోసం చేస్తున్నారు

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపాటు





కరీంనగర్, ఫిబ్రవరి 17(భారత శక్తి):రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో తెలియని పరిస్థితి నెలకొందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. సీఎంగా ఉంటూ అవినీతిని, తప్పులను నిరోధించాల్సింది పోయి తప్పులు చేయాలని కోరడాన్ని తీవ్రంగా పరిగణించారు. ముఖ్యమంత్రే రాష్ట్రంలో అవినీతి, తప్పులు జరుగుతున్నాయని ఒప్పుకుంటున్నారని, రాష్ట్రంలో మంత్రుల మధ్య, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందనీ అభిప్రాయపడ్డారు. ఇక కొందరు మంత్రులైతే సొంత దుకాణాలు ఓపెన్ చేసి ప్రతి పనికి 15 శాతం చొప్పున కమీషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాకీల కాంగ్రెస్ సర్కార్ ను బండకేసి బాదాలని ప్రజలకు పిలుపునిచ్చారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కరీంనగర్ లోని కొండా సత్య లక్ష్మీ గార్డెన్ లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లోని బీజేపీ మండలాధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీ కొత్త మండలాధ్యక్షులుగా నియమితులైన తరువాత తొలిసారిగా ఎదురవుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ దమ్ము చూపించాలని, పీపుల్స్ పల్స్ సహా అనేక సర్వే సంస్థలు ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని స్పష్టం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ కు అభ్యర్థులు దొరకక బయటనుండి అద్దెకు అభ్యర్థులను తెచ్చుకున్నారని, బీఆర్ఎస్ పోటీలోనే లేదన్నారు. దీంతో 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవడం తథ్యంమన్నారు.ఎన్నికల ఫలితాల తరువాత నుండి మళ్లీ అధికారంలోకి వచ్చేదాకా రాష్ట్రంలో బీజేపీయే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించబోతోందనీ ఆశాభావం వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క బీజేపీ మాత్రమే ఉందనీ నిరుద్యోగులు, టీచర్లు ఉద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు పోయింది మేమేనని,317 జీవోపై దీక్ష చేస్తే నా ఆఫీస్ గేటును గ్యాస్ కట్టర్లతో కట్ చేయించి టియర్ గ్యాస్ వదిలి అద్దాలు పగలకొట్టి లాఠీఛార్జ్ చేయించారని చెప్పారు. అద్దాలు కాలికి గుచ్చుకుని రక్తమోడుతున్నా కనికరం లేకుండా బరబరా గుంజుకుపోయి జైలుకు పంపారనీ,ఉద్యోగుల పీఆర్సీ, టీఏ, డీఏల కోసం, ప్రతినెలా జీతాలివ్వాలని కొట్లాడి ఫాంహౌజ్ లో పడుకున్న కేసీఆర్ ను ఇందిరా పార్క్ కు గుంజుకొచ్చిన చరిత్ర బీజేపీదేనని గుర్తుచేశారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్ అని, ప్రతి నిరుద్యోగికి రూ.56 వేల భ్రుతి బాకీ పడ్డరు. ప్రతి టీచర్, ఉద్యోగికి 4 డీఏలు, పీఆర్సీ బాకీ పడ్డరు. ప్రతి మహిళకు తులం బంగారం, స్కూటీ బాకీ పడ్డరు. రైతులకు రుణమాఫీ, బోనస్, రైతు భరోసా పైసలు బాకీ పడ్డరనీ వివరించారు.ప్రతి ఉద్యోగికి సరెండర్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్ పైసలు బాకీ...ఎటు చూసినా బాకీ...బాకీ...బాకీ... ఇది బాకీల ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బండకేసి బాదాలని పిలుపునిచ్చారు.కులగణన పేరుతో కాంగ్రెస్ పార్టీ కొరివితో తలగొక్కోంటోందనీ, బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపితే కేంద్రం ఎట్లా ఆమోదిస్తుంది? మేమేమైనా ఎడ్డోళ్లమా? ముస్లింలను బీసీల్లో ఎట్లా కలుపుతారనీ, మేం మొలదారం కట్టుకుంటాం. మాకు గోత్రం ఉంటది. వాళ్లతో మాకు పోలికేంది? ముస్లింలను బీసీ జాబితా నుండి తీసివేస్తే ఆ బిల్లును ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటామని, లేకుంటే ఆమోదించే ప్రసక్తే లేదనీ హితవు పలికారు. కొందరు క్రైస్తవులను బీసీల్లో కలిపి అన్యాయం చేస్తున్నారని, అలాగే మరికొందరు ఎస్సి సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను నష్టం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎంపీలు రఘునందన్ రావు, జి. నగేష్, ఎమ్మెల్యేలు కటేపెల్లి వెంకటరమణారెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ బాబు, మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్, రామచంద్రారెడ్డి, బిడిగే శోభ, జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ మేయర్లు సునీల్ రావు, దిమ్ శంకర్ లు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఇక ఉద్యమాలకు సిద్ధం కావాలి

## జర్నలిస్టులకు కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి

## ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు డిమాండ్



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), పిబ్రవరి 17: ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల స్థలాన్ని తక్షణమే జర్నలిస్టులకు అప్పగించి స్థలాలను పంపిణీ చేయాలని, అందుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేయాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధికారులను డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారని, గత సర్కార్ జర్నలిస్టులకు 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసి జీవోను విడుదల చేసిందని, కానీ రోజురోజుకు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం హౌసింగ్ సొసైటీ కి తక్షణమే భూమిని అప్పగించి జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు జర్నలిస్ట్ యూనియన్లు, హౌసింగ్ కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీతో సమన్వయంగా వ్యవహరించి సమస్య పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. సభ్యత్వాలు రాని జర్నలిస్టులకు తక్షణమే సభ్యత్వాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాల సాధన కోసం ఇకపై దశల వారి ఆందోళనలు నిర్వహించాలని, అందుకు అవసరమైన జేఏసీ ని ఏర్పాటు చేయాలని కోరారు. దశలవారి ఉద్యమం లో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన చొరవ మూడు యూనియన్లు, హౌసింగ్ కమిటీ తీసుకోవాలని సూచించారు. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల భూమిని జర్నలిస్టులకు అప్పగించే అంశంలో తీవ్ర నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా జర్నలిస్టులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి జె ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సీనియర్ డెస్క్ జర్నలిస్టులు నారాయణ రావు, ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే జానీ పాషా, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, మేడి రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సూర్య బ్యూరో సత్యనారాయణ, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, శ్రీదేవి, జర్నలిస్టు నాయకులు సంతోష్, అంతోటి శ్రీనివాస్, పానకాలరావు, తిరుపతి రావు, గోవింద్, వెంకటరెడ్డి, హుస్సేన్, వెంకటాద్రి, నాగేష్, గణేష్, సూర్య, శ్రీధర్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేను ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## పాపటపల్లి రైల్వే స్టేషన్లో 60 ఏండ్ల చెట్టుని అక్రమంగా నరికి అమ్ముకున్న వారిపై చర్యలు చేపట్టాలి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 17: పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పాపటపల్లి గ్రామానికి చెందిన కొదుమూరి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొదుమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సొంత గ్రామం పాపటపల్లి అయిన్నప్పటికీ హైదరాబాద్ లో జీవిస్తున్నానన్నారు. పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల మా భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వసం చేశారని ఆరోపించారు. అధికారులు ఫెన్సింగ్ ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అదేవిధంగా పాపటపల్లి రైల్వే స్టేషన్ లో 60 ఏండ్లుగా ప్రయాణికులకు నీడనిచ్చే చెట్టును అక్రమంగా నరికి మా చేను ఫెన్సింగ్ ను ధ్వసం చేసి తద్వారా రవాణా చేశారని ఆరోపించారు. జిల్లా అధికారులు, ఫారెస్ట్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణచేసి న్యాయం చేయాలని




శ్రీనివాసరావు కోరారు.

# మందమర్రిలో రాష్ట్రస్థాయి యోగ పోటీలు

## డైఫ్స్ వ్యవస్థాపకుడు ముల్కల . శంకర్



మందమర్రి టౌన్, ఫిబ్రవరి 17(భారత శక్తి): డ్రీమ్ యోగ అండ్ ఫిట్నెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇన్విటేషన్ తెలంగాణ యోగ కప్ 2025 పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకుడు ఎం.శంకర్ తెలిపారు.సోమవారం స్థానిక యోగ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నాలుగు అంశాలతో కూడిన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏజ్ వైస్ కాంపిటీషన్, గ్రాండ్ ఛాంపియన్షిప్, సూర్య నమస్కార పోటీలు, యోగా పుత్రిక పుత్ర అవార్డు (యోగ విన్యాస) పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ పోటీలలో రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 400 మంది పోటీలో పాల్గొనే యోగ అభ్యాసకులు. 70 మంది యోగ గురువులు 20 మంది న్యాయ నిర్ణీతలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే వారికి ఒకరోజు ముందు నుండే వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణలో యోగ యోగ విద్య ఇంటింటికి వ్యాప్తి చెందాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. దాతల సహకారంతో ఈ యోగ పురస్కార వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్టు ఆయన వివరించారు. రాష్ట్రంలోని యోగ గురువులు, యోగ టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమై రాత్రి 7 గంటల వరకు ముగుస్తాయన్నారు.రాత్రి ఏడు నుండి ఎనిమిది గంటల వరకు బహుమతి ప్రధానోత్సవం 8 నుండి 9 గంటల వరకు గురుపూజోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మద్ది శంకర్, గంప అనిల్ కుమార్, దామోదర్, శ్రీనివాస్, కుమార్ లయోలా, సాంబయ్య, లక్ష్మణ్, మచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాగ కుంభమేలానగర్ గౌరక్ష సమ్మేళనం

## రెండు రోజులపాటు సమ్మేళనం

## కరీంనగర్ నుంచి బయలుదేరిన గౌరక్షా ప్రముఖులు

కరీంనగర్, ఫిబ్రవరి 17(భారత శక్తి):ఈ నెల 19వతేది నుంచి 20వరకు రెండు రోజుల పాటు ప్రయాగ కుంభమేళా నగర్ లో క్షేత్ర గోరక్ష సమ్మేళనం జరగనుంది.విశ్వహిందూ పరిషత్ అఖిల భారతీయ క్షేత్ర గోరక్షా సమ్మేళనం నిర్వహిస్తున్నారని, సమ్మేళనానికి గోరక్ష ప్రముఖ యాదగిరి రావు, ప్రాంత గోరక్ష ప్రముఖ వెంకన్న, ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్ నింకర్, సభ్యులు వి.రాధాకృష్ణా రెడ్డి, శ్యాం, శ్రీధర్, తిరుపతి, యాదవ్, మహిళా



ఉపాధ్యక్షురాలు శ్రీమతి మంగళంలు బయలుదేరారు.

# పత్తి రైతులను అప్పుల పాలు చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు.

## పత్తి కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని సీపీఎం అధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం.

### సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్



చెన్నూర్ /మంచిర్యాల,ఫిబ్రవరి 17,(భారత శక్తి): చెన్నూరు సిపిఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సీసీఐ ద్వారా తక్షణమే పత్తి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం చెన్నూరు ఏరియా కార్యదర్శి బోడెంకి చందు మాట్లాడుతూ పత్తి మిల్లుల వద్ద గత 15 రోజులుగా కొనుగోళ్లు లేకపోవడం వల్ల రైతులు పత్తి లోడింగ్ తో వచ్చిన ట్రాక్టర్ల,వ్యాన్లతో ఇక్కడనే ఉండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూన్నారు. 15 రోజులుగా లోడింగ్ లో ఉంటే , వెయిటింగ్ చార్జీ పెరుగుతుంది మరియు అప్పులు కూడా చెల్లించలేని దుస్తితి ఏర్పడడం జరిగింది.

దిక్కులేని స్థితిలో మధ్య దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తుందని 6 నుంచి 6500 వరకు మాత్రమే క్వింటాలకు మధ్య దళారులు అతితక్కువ ధరకు కొనడం జరుగుతుంది మిల్లర్ల వద్ద అడుగుతే నెట్వర్క్ ఆన్లైన్ లేదని చెప్తున్నారని ఇంకా ఎన్ని రోజులు కొనుగోలు చేస్తారు తెలియని పరిస్థితిని ఇప్పటికే 15 రోజులుగా అక్కడే రోడ్డు మీద పడుకుని తిండి తిండికి నీళ్ళకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే సీసీఐ ద్వారా కొనుగోలు వేగవంతం చేయాలని లేదంటే రైతులందరిని కలుపుకొని పెద్ద ఉద్యమంలో ఉధృతం చేయాల్సి వస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బోడెంకీ చందు( సీపీఎం చెన్నూర్ ఏరియా కార్యదర్శి), సిడం సమ్మక్క ఏరియా నాయకులు,దుంపల రంజిత్ కుమార్ (జిల్లా కమిటీ సభ్యులు) పాల్గొన్నారు.

# బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలి:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముస్తఫా నగర్ బ్రాంచ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 17:బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముస్తఫానగర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రభుత్వ రంగ బ్యాంకు నూతన బ్రాంచ్ మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం సంతోషకరమైన అంశమని అన్నారు. సమాజంలో ధరలు పెరుగుతున్నాయని, పెరుగుతున్న ధరల ప్రకారం బ్యాంకులలో డబ్బులు జమ చేసినప్పుడు విలువ తగ్గకుండా వడ్డీ అందుతుందని అన్నారు. నూతన వ్యాపారాలు ప్రారంభించడం, పై చదువులు చదవడం, ఇంటి నిర్మాణాలకు బ్యాంకులు రుణాలు అందించడం ద్వారా మన అభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు.

ఆరు నెలల పాటు తాను కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో పనిచేయడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. సామాన్య ప్రజల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులు పని చేస్తాయని అన్నారు. వీధి వ్యాపారులు, స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు, చిన్న, సన్న కారు రైతులకు రుణాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పు తీసుకుని వస్తాయని అన్నారు. బ్యాంకు మేనేజర్ గదిలోకి ప్రతి కస్టమర్ కు అనుమతి ఉండాలని, పేదలను కష్టాల నుంచి బయటకు తీసుకువచ్చేందుకు బ్యాంకులు ఉపయోగపడాలని, మహిళలకు డబ్బు అంటే భయం పోవాలని, బ్యాంకింగ్ లావాదేవీలు, వడ్డీ రేటు, ఈఎంఐ లపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.దేశంలో అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి చేరాలంటే బ్యాంకింగ్ వ్యవస్థను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

మహిళలు సొంత బ్యాంకింగ్ ఖాతాలు ప్రారంభించి, మనం చేసే వ్యాపారాలకు సంబంధించిన సంపూర్ణ లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్వహించాలని అన్నారు. బ్యాంకు నూతన బ్రాంచ్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పరిసరాల్లో ఉన్న ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, సేవింగ్స్, డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్ వంటి అనేక సేవలు అందించడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగవు తాయని అన్నారు.

బ్యాంకులు అందించే రుణాలను మంచి పనులకు వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. బ్యాంకింగ్ సేవలు అందడం ద్వారా సమాజంలో స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ 25 మంది లబ్ధిదారులకు పీఎం విశ్వకర్మ కింద 22 లక్షల 50 వేలు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన క్రింద 11 మంది లబ్ధిదారులకు కోటి 75 లక్షలు, 124 స్వ శక్తి సంఘాల మహిళలకు 21 కోట్ల 56 లక్షల 50 వేల బ్యాంకు లింకేజ్ రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఏ. హనుమంత రెడ్డి, ఏజీఎం లు టి. సర్వేష్, ఎన్. సుధాకర్ రావు, చీఫ్ మేనేజర్ ఆర్. రాజా ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ షేక్ సల్మా పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో అగ్నిప్రమాదం.. భారీగా ఆస్తినష్టం

%జనగామ: జనగామ జిల్లా కేంద్రంలో తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పెద్ద ఎత్తున ఆస్తినష్టం వాటిల్లింది. జనగామ పట్టణంలోని జై భవాని ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్, పెయింట్స్ దుకాణంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో దుకాణాలు పూర్తిగా కాలిపోయాయి. దుకాణాల



దగ్గరలోని ఇళ్లలో ఉన్న ప్రజలను పోలీసులు అప్రమత్తం చేశారు. రూ. 50 లక్షలకు పైగానే ఆస్తి నష్టం జరిగినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. అగ్నిమాపక వాహనాలు వచ్చే సరికి విలువైన పరికరాలు, సామాగ్రి పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి.

సంఘటన జరిగిన స్థలానికి జనగామ డీపీసీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ చేతన్ నితిన్ , జనగామ సీఐ దామోదర్ రెడ్డి, నర్మెట్ట సీఐ అబ్బయ్య చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి వచ్చి మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. భారీగా ఆస్తి నష్టం జరగడంతో దుకాణ యజమానులతో పాటు కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# రైతులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు..

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17 : కాళేశ్వరం ప్రాజెక్ట్ నీరు వాడుకోకుండా ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్ నీటిని 9వ ప్యాకేజీ కాల్వద్వారా రైతులకు అందిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. దీన్ని స్వాగతించాల్సింది పోయి బీఆర్ఎస్ రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తోందని ఆరోపించారు. ఎల్లారెడ్డిపేట మం డలం అల్మాస్‌పూర్ గ్రామ శివారులోని 9వ ప్యాకేజీ కాల్వకు సరఫరా అవుతున్న నీటిని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగంలతో కలిసి ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



మాట్లాడుతూ ఎగువ ప్రాంత రైతులకు సాగు నీరందించే 9వ ప్యాకేజీ కాల్వ పనులను పూర్తిచేయడంలో కేటీఆర్ విఫలమయ్యారన్నారు. కొండపోచమ్మ, మల్లన్నసాగర్‌లకు నీటిని తరలించుకుపోయిన ఎందుకు పట్టించుకోలేరని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా మేడిగడ్డ వద్ద కుంగిపోయి సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో వరద నీటిని నిల్వచేస్తే ప్రమాదం పొంచి ఉ ంటుందని నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు ఆదేశిస్తే గేట్లు ఎత్తి వేయడం వల్ల నీరంతా సముద్రంలో కలిసిపోయింద న్నారు. గత బీఆర్ఎస్ కాళేశ్వరం నీటితో 1.30లక్షల మెట్రిక్ టన్ను ల వరి ధాన్యం పండితే గొప్పలు చెప్పుకున్నారన్నారు. కుంగిపోయిన కాళేశ్వరం నీటిని వాడుకోకుండానే నాటి కాంగ్రెస్ హయాం లో నిర్మించిన ప్రాజెక్ట్‌ల ద్వారా సాగు నీటిని అందించి 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారన్నారు. సాగు నీటిని తీసుకువచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు క్షీరాభిషేకం చేయాలని సూచించారు. మల్కపేట నుంచి సింగసముద్రం చెరువు వరకు కాల్వ ద్వారా నీటిని అందిం చామని రానున్న రోజుల్లో ఎత్తిపోతలతో ఎగువ మానేరు జలాశయా న్ని నింపుతామని ఆది శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్, రాంరెడ్డి, రాజయ్య, బాలయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, బాబు, బుచ్చాగౌడ్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, అంజయ్య, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి : డీఎంహెచ్‌వో జయశ్రీ

ఆర్మూర్ : ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని డీఎంహెచ్‌వో జయశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. సమయపాలన పాటించని వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆసుపత్రిలో వైద్యం ఎలా అందుతుందని రోగులకు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు ఎప్పటికప్పుడు ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.

# ఘనంగా ఆకాశవాణి 35 వ వార్షికోత్సవ వేడుకలు

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి 17: హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్లో గల నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఆకాశవాణి వరంగల్ కేంద్రం ఏర్పాటుచేసి 35 సంవత్సరాలు అవుతున్నటువంటి సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను వరంగల్ ఆకాశవాణి క్యాజువల్ అనౌన్సర్స్ మరియు క్యాజువల్ కాంపెరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు డా.మోటె చిరంజీవి మరియు ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం మాట్లాడుతూ వరంగల్ ఆకాశవాణి కేంద్రం ఏర్పాటై 35 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా వివిధ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని అన్నారు.రైతులు, విద్యార్థులు,యువత, మహిళలు, చిన్నారులు, వైద్య, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంతోమందికి ఉపాధినిస్తుందన్నారు. ఎంతోమంది



మేధావులను, ప్రముఖులను కూడా ఇంటర్వ్యూలు చేసి వారి చరిత్రను ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. అలాంటి ఆకాశవాణి వరంగల్ కేంద్రం నిరంతరం శోభాయమానంగా ఉ ండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారు డాక్టర్ పసుల ఎల్లయ్య,కోశాధికారి డాక్టర్ పరంకుశం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు భాగ్య,పింగిలి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్యారా నగర్ వ్యతిరేకంగా డప్పుల దరువులతో నిరసన ర్యాలీ



గుమ్మడిదల(సంగారెడ్డి)భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు జేఏసీ ఆధ్వర్యంలో 13వ రోజు డంపు యార్డుకు వ్యతిరేకంగా డప్పులతో దరువులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీకి భారీగా మహిళలు పలు సంఘాల నాయకులు వచ్చారు. డంప్యాడు రద్దు చేసే వరకు నిరసన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, సంఘాల నాయకులు, ప్రజలు మహిళలు రైతులు పాల్గొన్నారు.

# మేడారంలో కొనసాగుతున్న మినీజాతర

ములుగు జిల్లా: వేడారం ( లో మినీజాతర కొనసాగుతోంది. బుధవారం రాత్రి పూజారులు సమ్మక్క పూజ మందిరం నుంచి పసుపు, కుంకుమ, నైవేద్యం తీసుకువచ్చి సమ్మక్క-సారలమ్మ (%ఝుఎఝునెఝు ఝుతీఝుశ్రీఝుఎఝు%) గద్దెల వద్ద సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఆదివాసీల నృత్యాలు, డోలు వాయిద్యాలతో మేడారం మారు మ్రోగింది. తాడ్వాయి మండలం, మేడారంలో వనదేవతలు సమ్మక్క- సారలమ్మల మినీ జాతర బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ వేడకలో భాగంగా తొలిరోజు ప్రధాన ఘట్టంగా మండమెలిగె కార్యక్రమాన్ని పూజారులు నిర్వహించారు. తెల్లవారుజామున గంగా స్నానాలు ఆచరించారు. అనంతరం మేడారంలోని సమ్మక్క మందిరం, కన్నెపల్లిలోని సారలమ్మల మందిరాన్ని మహిళలు శుద్ధి చేసి తల్లుల ఆది స్థానాలను అలుకుపూతలు చేసి ముగ్గులు వేశారు.

వనదేవతల అంతర్గత మందిరాల్లో సమ్మక్కకు సిద్దబోయిన వంశీయులు, సారలమ్మకు కాక వంశీయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా గ్రామంలోని దేవతలను పూజించారు. దీప దూప నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డోలు వాయిద్యాల నడుమ గ్రామానికి నాలుగు వైపులా ద్వార స్తంభాలు ఏర్పాటు చేసి దిష్టి తోరణాలు కట్టారు. ఈ క్రమంలో వనదేవతల గుడుల్లో మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. ఆనవాయితీలో భాగంగా చర్ప వంశీయులు దివంగత మాజీ ఎమ్మెల్యే చర్ప భోజరావు కుటుంబ సభ్యులు సహా ఊరట్టం గ్రామం నుంచి డోలు వాయిద్యాల నడుమ సెలపెయ్యను గద్దెల వద్దకు తీసుకొచ్చి సమ్మక్క, సారలమ్మ పూజారులకు అందజేశారు.

అనంతరం సాయంత్రం ఇలవేల్పులను ఘనంగా తమ తమ మందిరాలకు చేర్చారు. డోలు వాయిద్యాలు, కొమ్ము శబ్దాల నడుమ మహిళలు నీళ్లు ఆరబోస్తుండగా వడ్డెలు (పూజారులు) గద్దెల వద్దకు చేరుకొని జాగారం చేశారు.

సూర్యోదయానికి ముందు పూజారులు వనదేవతల మందిరాలకు చేరుకొని తల్లులకు శనివారం వరకు అంతర్గత పూజాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. ఇక మినీ జాతర ప్రారంభమైన నేపథ్యంలో మేడారానికి భక్తులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. మండమెలిగె పండుగ సందర్భంగా తల్లుల గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తొలిరోజు సుమారు 2.5 లక్షల మంది మేడారం చేరుకున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు.

శివరాత్రి జాతర వరకైనా నీటిని విడుదల చేయండి..

వేసవికాలం రాకముందే గోదావరి నదిలో నీటి ప్రవాహం పూర్తిగా అడుగంటింది. మంచిర్యాలలో గోదావరి ఒడ్డున సమ్మక్క-సారలమ్మ మినీ జాతర బుధవారం నుంచి ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరుగనున్న జాతరకు జిల్లా వాసులతోపాటు పొరుగు జిల్లాల భక్తులు ఇక్కడకు వచ్చి పుణ్యస్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకుంటారు. ప్రస్తుతం గోదావరిలో స్నానం చేసేందుకు తగినంత నీరు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఈ నెల 26న శివరాత్రి సందర్భంగా జిల్లా కేంద్రంలో జాతరను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గోదావరిలో లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. భక్తులు స్నానాలు ఆచరించేనందుకు నీరు అందుబాటులో లేదు. కనీసం శివరాత్రి జాతర వరకైనా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలనే విజ్ఞప్తులు ఉన్నాయి.

# పిల్లలకు వాహనమిస్తే జైలుకే!

బషీరాబాద్, ఫిబ్రవరి 17

తెలిసీ తెలియని వయస్సు.. పిల్లలకు వాహనం చేతుల్లో ఉ ంటే దూసుకెళ్లే మనసత్వం.. ఇవన్నీ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. 18 ఇళ్లు నిండని వారికి మన దేశంలో వాహనాలు నడపడానికి అనుమతి లేదు. తల్లిదండ్రులు లేదా ప్రమాదాల బారిన పడటం లేదా ఎదుటి వారిని ఢీకొట్టడమో వంటివి చేస్తుంటారు. మైనర్లు వాహనాలతో రోడ్లపై వస్తూ ఎదుటి వారి గుండెల్లో దడ పుట్టిస్తున్నారు. మైనార్లు వాహనాలతో రోడ్లపై పోలీసులకు పట్టుబడితే తాళాలు తీసుకొని పోలీసస్టేషన్‌కు తరలించి, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు.



బంధువుల వాహనాలను తీసుకుని నడపాలని పిల్లలు ఆత్రుత పడుతుంటారు. పెద్దలు ఎదైన పని చెబితే బైక్ ఇవ్వాలని తల్లిదండ్రులతో పిల్లలు మారాం చేయడం, మొండి కేయడం వంటివి చేస్తుంటారు. కొన్నిసార్లు తమ పిల్లలను ఏం అనలేక ఉ దారత చూపుతూ తాళం చెవి ఇచ్చేస్తారు. అయితే పిల్లలు వాహనంతో బయటకు వెళ్లి తిరిగి వచ్చే వరకు ఆందోళన చెందుతుంటారు. ఈ నేపథ్యంలో మైనర్లకు వాహనాలు ఇస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో ప్రతీఒక్కరు తెలుసుకోవాలి.

పోలీసుల తనిఖీల్లో 18 ఏళ్లు నిండని వారు కొందరు వాహనలతో పట్టుబడుతుంటారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రధాన రోడ్లు, జాతీయ రహదారి వంటి ప్రాంతాల్లో మైనార్లు చక్కర్లు కొడుతూ పోలీసులకు చిక్కుతున్నారు. మైనార్లకు నిబంధనలు తెలియక రహదారుల్లో వేగ మార్గదర్శకాలు గుర్తించక బైక్‌పై వెళ్తూ అయినా తల్లిదండ్రుల్లో ఇంకా మార్పు రావడం లేదని పోలీసులు చెబుతున్నారు.

లైసెన్సు కలిగిన వారు రోడ్డు ప్రమాదంలో ఎదుటి వ్యక్తి ప్రాణాలు పోవడానికి కారణమైతే బాలుడు, యజమానిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదవుతుంది. కేసుతో పాటు ఐదేళ్ల కారాగార శిక్షలు పడే అవకాశం ఉందని చట్టం చెబుతోంది.

కౌన్సెలింగ్ ఇస్తున్నాం: పి.శంకర్, ఎస్ఐ బషీరాబాద్

మైనార్లు బైక్‌లు నడుపుతూ పట్టుబడితే వాహనాన్ని సీజ్‌చేసి జరిమానా విధిస్తాం. పిల్లలను, వాహనయజమానులు (తల్లిదండ్రులు)ఎవరైనా ఉంటే పోలీసస్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. మైననర్లను తల్లిదండ్రులు రోడ్లపై పంపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుతం రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ఈ విషయమై ఊరూరా ప్రజలకు అవగాహన కల్పించాం.

# కుల గణన సర్వేతో బీసీ కులాలకు అన్యాయం..

సిరిసిల్ల టౌన్/వేములవాడ, ఫిబ్రవరి 17

కుల గణన సర్వేతో బీసీ కులాలకు తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ మున్నూరు కాపు సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. సిరిసిల్ల పట్టణం ప్రెస్ క్లబ్‌లో బీసీ కులగణన అన్యాయంపై మున్నూరు కాపుల రచ్చబండ కార్యక్రమం ను ప్రారంభించారు. అలాగే వేములవాడలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యం లో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాటాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేలో మున్నూరు కాపులతో పాటుగా అన్ని బీసీ కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఉద్దేశ పూర్వకంగానే సర్వే లో బీసీల జనాభా తగ్గించారని ఆరోపించారు. మున్నూరు కాపులకు జరిగిన అన్యాయంపై వారం రోజుల పాటు రచ్చబండ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నా రు. ప్రభుత్వం చేపడుతున్న రీ



సర్వేతో కూడా మున్నూరుకాపులకు న్యాయం జరుగుతుందని అనుకోవడం లేదన్నారు. ప్రభుత్వం నెలరోజుల సమయం తీసు కొని మున్నూరుకాపుల కులగణను చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగాలలో జనాభ ప్రాతిపదికపై రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించాలని ప్రభు త్వాన్ని జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ కోరారు. ఆయా కార్యక్రమాల్లో మున్నూరుకాపు సంఘం పట్టణ కమిటీ సభ్యులు ఒజ్జల అగ్గిరాములు, కుల్ల సత్తయ్య, దుమాల రవి, చల్ల రవి, మాదం కుమార్, కొడి మ్యాల వేణు, ఎరుకల ప్రకాష్, పల్లికొండ నర్సయ్య, దుమాల రాములు, పడిగెల రాజు, కొట్టె శ్రీనివాస్, లింగంపల్లి రాము, పట్టణ బీసీ సంఘం అధ్యక్షుడు తూపు కారి సత్తయ్య, మాజీ కౌన్సిలర్ మారం కుమార్, కొండ కనకయ్య, సీహెచ్ రామస్వామి గౌడ్, కూరగాయల మల్లేశం, కుంభం రవి, చేను హెలపతి, ఉయ్యా ల భూమయ్య గౌడ్, కంశాని శ్రీధర్, చవాన్ అర్జున్, బోగ శ్రీధర్, ఎట్టం సాయి కృష్ణ, మిద్దె వినీత్ గౌడ్, ఏదుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కలకలం సృష్టిస్తున్న మావోయిస్టు లేఖ.. ఆ భూములు కబ్జా చేశారంటూ..

%హనుమకొండ: అజాం జాహి మిల్లు భూములు అన్యాక్రాంతం అయ్యాయంటూ మావోయిస్టులు విడుదల చేసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. అజాం జాహి మిల్లు కార్మికులకు సంబంధించిన భూములను కొత్త మంది వ్యక్తులు అమ్ముకున్నారంటూ జయశంకర్, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్ పేరుతో లేఖ విడుదలైంది. హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్, వరంగల్ వాసి సుద్దాల నాగరాజు మిల్లుకు సంబంధించిన కార్మిక భవనం, భూమి విషయంలో తప్పుడు పత్రాలు సృష్టించారని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. ఆ పత్రాలతో కార్మికుల భూమిని నమశ్శివాయ అనే వస్త్ర వ్యాపారికి అమ్మేశారని ఆరోపించారు. అజాం జాహి మిల్లుకు సంబంధించిన భూములు, భవనంతోపాటు విలువైన డాక్యుమెంట్లను సైతం అమ్మేశారని ఆరోపించారు.

వరంగల్‌కు చెందిన సుద్దాల నాగరాజు అసంఘటిత కార్మిక సంఘం పేరుతో చలామణి అవుతూ అక్రమంగా ఆస్తులు కూడబెట్టాడని ఆగ్రహించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అజాం జాహి భూముల కబ్జాదారులను శిక్షించకుండా కొమ్ముకాస్తోందంటూ మండిపడ్డారు. పోలీసులకు కార్మికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కబ్జాదారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఆ భూమిని తిరిగి కార్మికులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు కార్మికుల పోరాటానికి మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. కాగా, రాజకీయ, వ్యాపార వర్గాల్లో మావోయిస్టుల లేఖ కలకలం రేపుతోంది.

# రహదారుల పనులను వేగవంతం చేయాలి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17


: హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ (హమ్) కింద గ్రామీణ రహదారుల నిర్మాణాలు, మరమ్మతు పనులను వెంట నే చేపట్టి



సకాలంలో పూర్తిచేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారుల ను ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట-మరిమడ్ల, మండలంలోని వెంకటాపూర్- ముస్తాబాద్ మీదుగా రాజన్నపేట వరకు విస్తరించే రహదారులను ఆదివారం ఆయన పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పక్కా ప్రణాళికతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. హమ్ పథకం కింద గ్రామీణ రోడ్లు, వర్షాలకు కోతకు గురైన రహదారుల నిర్మాణాలు, మరమ్మతులు వల్ల గ్రామీణ ప్రాంతాలు కొత్త రూపును సంతరించుకుంటాయని, పనుల్లో జాప్యంచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వెంట ఆర్ అండ్‌బీ ఈఈ వెంకటరమణయ్య, డీఈ శాంతయ్య, నవీన్, నవ్యశ్రీలు ఉన్నారు.

# రిలయన్స్ మరో ఘనత.. యాపిల్‌ను వెనక్కి నెట్టి టాప్ 2లోకి..

దిల్లీ: భారత అతిపెద్ద, అత్యంత విలువైన కంపెనీగా పేరొందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ( తాజాగా మరో ఘనత సాధించింది. 2024 ఏడాదికి గానూ ఫ్యూచర్‌బ్రాండ్ విడుదల చేసిన అంతర్జాతీయ అత్యుత్తమ బ్రాండ్ ల జాబితాలో ఏకంగా రెండో స్థానంలో నిలిచింది. యాపిల్, నైక్ వంటి దిగ్గజ సంస్థలను వెనక్కి నెట్టి రిలయన్స్ టాప్ 2 బ్రాండ్‌గా అవతరించింది.




మార్కెట్ మార్పులను ముందే ఊహించి వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం, బ్రాండ్ ప్రయోజనాలను ఉత్తమంగా నెరవేర్చడం, కంపెనీ అనుభవాలు తదితర అంశాల ఆధారంగా ఫ్యూచర్‌బ్రాండ్ ఈ జాబితాను రూపొందించింది. ఇందులో దక్షిణ కొరియా దిగ్గజం శాంసంగ్ అగ్ర స్థానంలో నిలవగా.. రిలయన్స్ (రెండో స్థానం దక్కించుకుంది. గత జాబితాలో ఐదో స్థానంలో ఉన్న శాంసంగ్.. ఈ సారి టాప్ 1లో నిలిచింది.

2023లో విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో 13వ స్థానంలో ఉన్న రిలయన్స్.. ఈసారి ఏకంగా 11 స్థానాలు ఎగబాకి టాప్ 2కు చేరుకోవడం విశేషం. యాపిల్, నైక్, వాల్ట్ డిస్నీ, నెట్‌ఫ్లిక్స్, మైక్రోసాఫ్ట్, టొయోటా లాంటి ప్రముఖ బ్రాండ్లను దాటుకుని ఈ ఘనత సాధించింది. అంతేగాక.. ఈ అత్యుత్తమ బ్రాండ్ల జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ బ్రాండ్ ఇదే కావడం మరో ప్రత్యేకం. కాగా.. 2023లో అగ్ర స్థానంలో నిలిచిన యాపిల్.. ఈ సారి మూడో ర్యాంక్‌కు పడిపోవడం గమనార్హం.

అంతర్జాతీయంగా టాప్ 10 బ్రాండ్‌లు ఇవే..

శాంసంగ్ (దక్షిణ కొరియా)

రిలయన్స్ (భారత్)

యాపిల్ (అమెరికా)

నైక్ (అమెరికా)

ఏఎస్ఎంఎల్ సెమీ కండక్టర్స్ (నెదర్లాండ్స్)

డెనహర్ కార్పొరేషన్ (అమెరికా)

ది వాల్ట్ డిస్నీ (అమెరికా)

మౌటాయ్ (చైనా)

టీఎస్ఎంసీ సెమీ కండక్టర్స్ (తైవాన్)

ఐహెచ్‌సీ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్)

# సెల్ఫీ కెమెరా, ఏఐ ఫీచర్లతో వివో వీ50.. ధర, ఇతర వివరాలు ఇవే

చైనాకు చెందిన మొబైల్ తయారీ కంపెనీ వివో మిడ్‌రేంజ్ సెగ్మెంట్‌లో వీ50 పేరిట కొత్త స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. ముఖ్యంగా కెమెరా ప్రియులను టార్గెట్ చేస్తూ ఈ ఫోన్ తీసుకొచ్చింది. వెనకవైపు 50 ఎంపీ డ్యూయల్ కెమెరాతో పాటు సెల్ఫీల కోసం ముందు వైపు కూడా 50 ఎంపీ కెమెరా ఇవ్వడం విశేషం. సర్కిల్ టు సెర్చ్, ట్రాన్స్‌స్క్రిప్ట్ అసిస్ట్, లైవ్ కాల్ ట్రాన్సలేషన్ వంటి ఏఐ ఫీచర్లు ఉన్నాయి.




వివో వీ50 ఫీచర్లు..

వివో వీ50 6.77 అంగుళాల ఫుల్ హెచ్‌డీం క్వాడ్ కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లే అమర్చారు. ఇది 120%ఎ‌ట% రిఫ్రెష్ రేటు, 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. ఇందులో స్నాప్‌డ్రాగన్ 7 జనరేషన్ 3 ప్రాసెసర్‌ను అమర్చారు. ఔటాఫ్‌ది బాక్స్ ఆండ్రాయిడ్ 15తో కూడిన ఫన్‌టచ్ ఓఎస్ 15తో వస్తోంది. కెమెరా విషయానికొస్తే.. వెనకవైపు 50 ఎంపీ ప్రధాన కెమెరా ఉంది. ఇది ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో వస్తోంది. 50 ఎంపీ అల్ట్రావైడ్ షూటర్ ఉంది. ముందు వైపు కూడా 50 ఎంపీ కెమెరా ఇచ్చారు. ఆరా లైట్, ఏఐతో పనిచేస్తే ఫొటో ఎడిటింగ్ ఫీచర్లు ఇందులో ఉన్నాయి. 6000 ఎంఏహెచ్ బ్యాటరీ ఇచ్చారు. 90%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. ఇన్-డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ అమర్చారు. ఐపీ 68, ఐపీ 69 రేటింగ్‌తో వస్తోంది.

ధర, విక్రయాలు

వివో వీ50 మూడు రకాల ర్యామ్, స్టోరేజీ వేరియంట్లతో వస్తోంది. 8జీబీ ం 128జీబీ వేరియంట్ ధరను రూ.34,999గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీం 256జీబీ వేరియంట్ ధర రూ.36,999గా పేర్కొంది. టాప్ వేరియంట్ 12జీబీం512జీబీ స్టోరేజీతో వస్తోంది. దీని ధరను రూ.40,999గా పేర్కొంది. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, వివో ఇండియా ఇ-స్టోర్‌లో ఫిబ్రవరి 25 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ప్రీ బుకింగ్స్ మొదలయ్యాయి.



# ట్రంప్ టారిఫ్‌లు.. భారత ఎగుమతులపై తక్కువ ప్రభావమే..

తమ దేశ ఉత్పత్తులపై సుంకాలను విధిస్తున్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతి సుంకాలతో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ఇందులో మిత్ర దేశమైన భారత్‌కు కూడా ఎలాంటి మినహాయింపు ఉండబోదని ఇటీవల ప్రధాని మోదీ సమక్షంలోనే తేల్చి చెప్పారు. దీంతో మన దేశంపై వాణిజ్య ఆంక్షలు ఉండొచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే, అమెరికా సుంకాల ) పెంపు వల్ల భారత ఎగుమతులపై తక్కువ ప్రభావమే ఉంటుందని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ఓ నివేదికలో వెల్లడించింది.

"ఇప్పుడున్న అంచనాల ప్రకారం, భారత ఉత్పత్తులపై అమెరికా అత్యధికంగా 15-20 శాతం వరకు సుంకాలు విధించినా ఆ ప్రభావం మనపై పరిమితంగానే ఉంటుంది. మన ఎగుమతల పై కేవలం 3 నుంచి 3.5శాతం మాత్రమే ప్రభావం పడుతుంది. దాన్ని కూడా ఎగుమతుల లక్ష్యాలు పెంచుకొని తగ్గించుకునే అవకాశం మనకు ఉంది" అని ఎస్‌బీఐ తమ నివేదికలో పేర్కొంది.

అంతేగాక.. ఎగుమతుల్లో వ్యూహాత్మక వైవిధ్యం, విలువలు పెంచుకోవడం, కొత్త వాణిజ్య మార్గాలను అన్వేషించడం వంటి చర్యలతో అమెరికా సుంకాల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని ఎస్‌బీఐ అంచనా వేస్తోంది. ఐరోపా, మధ్యప్రాచ్యం, ఇతర దేశాలతో న్యూదిల్లీ వాణిజ్య బంధం పెరుగుతున్న వేళ.. సరఫరా గొలుసును బలోపేతం చేసుకునే అవకాశాలపై భారత్ దృష్టి పెట్టొచ్చని తెలిపింది. అప్పుడే ఎగుమతుల్లో స్థిరత్వం సాధించొచ్చని అభిప్రాయపడింది.

భారత్ ఉత్పత్తులపై అమెరికా గత కొంతకాలంగా స్థిరమైన సుంకాలను విధిస్తోంది. ప్రస్తుతం మన దేశ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న టారిఫ్‌ల సగటు రేటు 3.3% అయితే అమెరికా ఉత్పత్తులపై మన దేశం విధిస్తున్న టారిఫ్‌ల సగటు రేటు 17 శాతంగా ఉంది. భారత్‌కు అమెరికా ఎగుమతి చేస్తున్న వస్తువుల విలువలో 75% వరకు సగటు టారిఫ్ 5% లోపే ఉంది. అందువల్ల సుంకాలు పెంచినా మనపై ప్రభావం తక్కువేనని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మన దేశం నుంచి గత ఆర్థిక సంవత్సరంలో 27.8 బిలియన్ డాలర్ల ఔషధాలు ఎగుమతి కాగా, ఇందులో అమెరికాకే 31.35% చేరాయి.

# నిత్యావసరాలు చిన్న ప్యాక్‌ల్లో.. ప్రీమియం ఉత్పత్తులు ఈఎంఐల్లో

దేశంలో మధ్య తరగతి ప్రజల వ్యయాల ధోరణి సంక్లిష్టంగా మారుతోంది. ధరలు అధికంగా ఉన్నందున, రోజువారీ వాడుకునే బిస్కెట్లు, స్నాక్స్, సబ్బుల వంటి ఉత్పత్తులను చిన్న ప్యాక్‌లలో కొనుగోలు చేస్తున్నారు. టీవీలు, రిఫ్రిజరేటర్లు, వాషింగ్‌మెషీన్లు, స్మార్ట్‌ఫోన్లకు వస్తే నాణ్యమైనవి - అధిక సామర్థ్యంతో ఉన్న ప్రీమియం ఉత్పత్తులనే కొనేందుకు ఇష్టపడుతున్నారు. ఇందుకోసం నెలవారీ వాయిదా పద్ధతి (ఈఎంఐ)ని ఎంచుకుంటున్నారు. పొదుపు-మదుపు కోసం బ్యాంక్ డిపాజిట్లు, షేర్లతో పాటు బంగారం నెలవారీ పెట్టుబడి పథకాలను ఆశ్రయిస్తున్నారు.



రుణ సదుపాయం సులభమైనందునే

ఖరీదైన గృహోపకరణాలను రుణంపై కొనడం గతం నుంచీ ఉన్నా, ఇప్పుడు మరింత పెరిగింది. గతంలో తమ తాహతకు తగ్గట్లు అందుబాటు ధరలో ఉన్న వాటితో మధ్యతరగతి వర్గీయులు సంతృప్తి పడేవారు. ఇప్పుడు మాత్రం ఖరీదు ఎక్కువైనా, విక్రయానంతర సేవలు బాగుండే బ్రాండెడ్ ఉత్పత్తులవైపు మొగ్గుచూపుతున్నారని విజయ్ సేల్స్ డైరెక్టర్ నీలేశ్ గుప్తా వెల్లడించారు. ఈఎంఐలపై కొనుగోళ్లు అయిదేళ్ల క్రితం ఇవి 55-60 శాతంగా ఉంటే, ప్రస్తుతం 75 శాతానికి పైగా పెరిగాయని వివరించారు. రుణ మంజూరు ప్రక్రియ సులభం కావడం, వస్తువుల వినియోగ ధోరణి మారడం ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు.

రుణ రేట్ల కోత కలిసొస్తుంది

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో, ఎస్‌బీఐ సహా బ్యాంకులు రుణ రేట్లలో 0.25% కోత విధించాయి. ఇందువల్ల కొత్త రుణాలకు ఈఎంఐ, ప్రస్తుతం కంటే తగ్గుతుంది. ప్రీమియం ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరిగేందుకు ఇది కారణమవుతుంది. ఉద్యోగాలు చేస్తున్న యువత అభిరుచి కారణంగా ప్రీమియం ఉపకరణాలకు గిరాకీ అధికమవుతోందని పానసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ ఇండియా ఎండీ ఫుమియాసు ఫుజిమోరీ వెల్లడించారు.

పొదుపు చేస్తూ పసిడి ఆభరణాలు

పసిడి ఆభరణాల కొనుగోళ్లకు కూడా ఫ్లెక్సిబుల్ చెల్లింపుల పథకాలను కొన్ని సంస్థలు అందిస్తున్నాయి. నెలవారీగా డబ్బులు కడితే, 12 నెలల తరవాత పోగైన మొత్తంతో బంగారు ఆభరణాన్ని తరుగు, మజూరు ఛార్జీలు లేకుండా కొనుగోలు చేసుకోవచ్చని కొన్ని సంస్థలు, 11 నెలలు కొనుగోలుదార్లు డబ్బులు కడితే, 12వ నెల వాయిదా తామే కడతామని మరికొన్ని ఆభరణాల సంస్థలు ప్రకటిస్తున్నాయి. మధ్య తరగతి కొనుగోలుదార్లు ఈ పథకాలను ఎంచుకుంటున్నారని మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎంపీ అహమ్మద్ వెల్లడించారు.

మధ్య తరగతి చేతుల్లోకి మరింత నగదు

ఇటీవలి బడ్జెట్‌లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.7 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచారు. ఈ అనూహ్య నిర్ణయంతో దేశంలో కోటి మంది ప్రజలకు రూ.80,000 వరకు పన్ను ఆదా అవుతుందని చెబుతున్నారు. దీంతో ప్రయాణాలు, ఫ్యాషన్ ఉత్పత్తుల కొనుగోళ్లు, ఫాస్ట్ ఫుడ్ వినియోగం పెరిగే అవకాశం ఉందని మారికో ఎండీ సౌగటా గుప్తా వెల్లడించారు. ఈ అదనపు ఆదాయం అన్ని రంగాల్లోకి సమానంగా వెళ్లకపోవచ్చని, కాకపోతే మన్నికైన వినిమయ వస్తువులపై అధికంగా వెచ్చిస్తారని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# పీఎఫ్ ఖాతాలు బోగస్ కంపెనీలకు అనుసంధానం

హైదరాబాద్: రాజధాని హైదరాబాద్‌కు చెందిన ఓ ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు డబ్బు కోసం బెదిరిస్తూ కాల్ చేశారు. ఇవ్వనని చెప్పడంతో ఆయన పీఎఫ్ ఖాతా(యూఏఎన్)ను వారు బోగస్ కంపెనీకి అనుసంధానం చేశారు. ఆ విషయం తెలియని ఉద్యోగి మరో కంపెనీలో ఇంటర్వ్యూకు వెళ్లగా.. ఒకే సమయంలో రెండు కంపెనీల్లో పనిచేసినట్లు (మూన్‌లైటింగ్) సర్వీసు హిస్టరీలో కనిపించింది. దీంతో ఆయన ఉద్యోగావకాశం కోల్పోయారు. ఇలాంటి ఖాతాలను తొలగించాలంటే ఈపీఎఫ్‌వోకు పరిపాలన, సాంకేతిక అడ్డంకులు ఎదురయ్యేవి. ఇప్పుడు దీనికి పరిష్కారం లభించింది. ఉద్యోగులే సొంతంగా బోగస్ కంపెనీ వివరాలు తొలగించుకునేందుకు వీలుకల్పిస్తూ.. 'డీలింక్' ఆప్షన్ అందుబాటులోకి తెచ్చింది.

ఈపీఎఫ్‌వో నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ఏకకాలంలో రెండు సంస్థల్లో పనిచేయకూడదు. దీన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరస్థులు.. ఉద్యోగులను డబ్బు డిమాండ్ చేస్తున్నారు. ఇవ్వని ఉద్యోగుల పీఎఫ్ ఖాతాలను ఒడిశా, యూపీ, రాజస్థాన్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో నమోదైన బోగస్ కంపెనీల్లో పనిచేస్తున్నట్లు లింకు చేశారు. ఇలాంటి మోసాలపై ఇటీవల ఈపీఎఫ్‌కు, పోలీసులకు ఫిర్యాదులు పెరిగాయి. పీఎఫ్ ఖాతాకు అనుసంధానమైన బోగస్ కంపెనీల వివరాలు తొలగించాలంటే ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారించి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చేది. ఈపీఎఫ్‌వో ఇప్పుడు ఈ పద్ధతిని మార్చింది. చందాదారులకు తెలియకుండా పీఎఫ్ ఖాతాకు అనుసంధానమైన బోగస్ కంపెనీల వివరాలను వారే వ్యక్తిగతంగా తొలగించుకునే ఆప్షన్‌ను అమలులోకి తెచ్చింది

చందాదారులు ఈపీఎఫ్ మెంబర్ పోర్టల్‌లో యూఏఎన్ నంబరు, పాస్‌వర్డ్ నమోదు చేసి లాగిన్ కావాలి.

# పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును తగ్గించిన కోటక్

కోటక్ మహీంద్రా బ్యాంకు రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షలు, ఆపై బ్యాలెన్స్ ఉన్న పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును తగ్గించింది. ఖాతా బ్యాలెన్స్ ఆధారంగా పొదుపు ఖాతాలపై బ్యాంక్ వివిధ వడ్డీ రేట్లను అందిస్తుంది. బ్యాంకు రూ.5 లక్షల వరకు పొదుపు ఖాతాలపై 3% వడ్డీ ఇస్తోంది. రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు మొత్తాలపై ఉండే వడ్డీ రేటును 3.50% నుంచి 3%కు తగ్గించింది. రూ.50 లక్షలకు పైబడిన బ్యాలెన్స్ గల పొదుపు ఖాతా వడ్డీ రేటును 4% నుంచి 3.50%కు బ్యాంకు తగ్గించింది. నాన్ రెసిడెంట్ పొదుపు ఖాతాలపై కూడా ఇవే వడ్డీ రేట్లు అమల్లో ఉంటాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం, కొత్త రేట్లు 2025, ఫిబ్రవరి 17 నుంచి వర్తిస్తాయి.

భారత శక్తి


# ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ లో భారత్.. మిగతా మూడింటిని జయించాలంటే?

ఏడాది వ్యవధిలో భారత్ మూడో ఐసీసీ ట్రోఫీ బరిలోకి దిగుతోంది. గత రెండింట్లో ఒకదానిని కైవసం చేసుకోగా.. మరొక ఫైనల్‌లో ఓడి రన్నరప్‌గా నిలిచింది. ఇక ఫిబ్రవరి 19 నుంచి టాప్ -8 జట్లు తలపడే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సిద్ధమైంది. మరి విజేతగా నిలవాలంటే తొలుత గ్రూప్ స్టేజ్‌ను అధిగమించాలి. మరి మన గ్రూప్‌లో ఏ జట్లు ఉన్నాయి? ఏ జట్టు



ప్రమాదకరం? అనే విషయాలపై ఓ లుక్కేద్దాం..

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 (ఎడిషన్‌లో భారత్ గ్రూప్ %ూ%లో తలపడనుంది. ఇందులో టీమ్ఇండియా కాకుండా.. పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ ఉన్నాయి. ఈసారి వన్డే ఫార్మాట్‌లో మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే, ఒక్క మ్యాచ్ ఓడినా.. సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారిపోతాయి. ఏమాత్రం భారీ ఓటమి ఎదురైనా సరే ఇంటిముఖం పట్టాల్సిందే. గ్రూప్‌లోని ప్రతి జట్టూ ప్రమాదకరమే. టీమ్ఇండియా మ్యాచులన్నీ దుబాయ్‌లోనే జరుగుతాయి. అక్కడి పరిస్థితులు కాస్త అటు ఇటుగా భారత్‌ను పోలి ఉంటాయనే ఉద్దేశంతో ఐదుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగేందుకు సిద్ధమైంది. ఆతిథ్యం ఇస్తోన్న పాక్, తాజాగా ముక్కోణపు సిరీస్‌ను సొంతం చేసుకున్న న్యూజిలాండ్, సంచలనాలు సృష్టించడంలో ముందుండే బంగ్లాదేశ్‌తో ప్రమాదం పొంచి ఉందనేది క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం.

సంచలనాల బంగ్లా

గ్రూప్ %ూ%లో భారత్ ఆడబోయే తొలి మ్యాచ్ బంగ్లాదేశ్‌తోనే ఫిబ్రవరి 20న ఈ మ్యాచ్ జరగనుంది. ఈ గ్రూప్‌లో కాస్త బలహీనమైన జట్టు బంగ్లానే. అలాగని ఏమాత్రం అజాగ్రత్త వహించినా పెను ప్రమాదం తప్పదు. 2007వన్డే ప్రపంచకప్‌లో టీమ్ఇండియాకు బంగ్లా షాక్ ఇచ్చిన సంగతి గుర్తుందిగా.. భారత్‌తో మ్యాచ్ అంటే బంగ్లాదేశ్ ప్లేయర్లు ఇంకాస్త మెరుగైన ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తారు. కానీ, ఇప్పుడున్న ఆ జట్టు పరిస్థితిని బట్టి మ్యాచ్‌లో గెలవడం భారత్‌కు కాస్త సులువే. గత ఆరు వన్డేల్లో ఐదింట్లో బంగ్లాదేశ్ ఓడిపోయింది. ఆ జట్టు ప్లేయర్లకు ఇప్పుడు 50 ఓవర్ల క్రికెట్ ప్రాక్టీస్ కూడా లేదు. వీరంతా నేరుగా బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (%ధ్రూ%) నుంచి వచ్చారు.

కెప్టెన్ షాంటోతోపాటు మహ్మదుల్లా, ముష్ఫికర్ రహీం, ముస్తాఫిజుర్‌పైనే బంగ్లా ఎక్కువగా ఆధారపడి ఉంది. దుబాయ్‌లో స్పిన్ హవా నేపథ్యంలో.. స్పిన్నర్ రిషద్ ప్రభావం చూపిస్తాడని బంగ్లా ఆశాభావంతో ఉంది. అయితే, బంగ్లాదేశ్ తో మ్యాచ్‌లో భారత్ భారీ విజయం సాధిస్తే మాత్రం సెమీస్ అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. ఇతర జట్లూ ఇదే లక్ష్యంతో ఆడతాయనడంలో సందేహం లేదు.

అంచనాలకు అందని పాక్

ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూసే మ్యాచుల్లో దాయాదుల పోరు ఒకటి. ఫిబ్రవరి 23న భారత్ - పాకిస్థాన్ జట్ల మధ్య దుబాయ్ వేదికగా మ్యాచ్ జరగనుంది. ఆతిథ్య హోదాలో బరిలోకి దిగుతున్న పాక్‌కు ఈ టోర్నీ అత్యంత కీలకం. కేవలం భారత్‌తో జరగబోయే మ్యాచ్ మాత్రమే దుబాయ్‌లో ఆడే పాక్.. తన మిగతా మ్యాచుల్లో సొంత మైదానాల్లోనే తలపడనుంది. తాజాగా ముక్కోణపు సిరీస్ ఫైనల్‌లో ఓటమి చవిచూసిన పాక్.. గత మ్యాచుల్లో మాత్రం అద్భుతమైన క్రికెట్ ఆడింది. ఇదే సిరీస్‌లో అత్యధిక టార్గెట్‌ను ఛేదించి పాక్ ఘన విజయం సాధించింది. అంతేకాకుండా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్‌పైనే పాక్ విజయం సాధించి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. ఆ మ్యాచ్ ఓటమికి ఇప్పుడు టీమ్ఇండియా ప్రతీకారం తీర్చుకోవాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు.

కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, సల్మాన్ అఘా మంచి ఫామ్‌లో ఉండటం వారికి కలిసొచ్చే అంశం. స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్నాడు. అలాగే, యువ సంచలనం సయీమ్ అయుబ్ గాయం కారణంగా వైదొలగడం పాక్‌కు నష్టమే. అదే సమయంలో బుమ్రా లేకుండానే టీమ్ఇండియా ఆడనుంది. ఇక పాక్ పేస్ త్రయం షహీన్, రవూఫ్, నసీమ్ భారత్‌పై అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తారు. టీమ్ఇండియాకు స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ నుంచి ప్రమాదం తప్పదని విశ్లేషకుల అంచనా.

డేంజరస్ కివీస్

ఐసీసీ టోర్నీల్లో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చే జట్లలో న్యూజిలాండ్ ఒకటి. ఈసారి కూడా భారత్‌కు కివీస్ నుంచి కఠిన సవాల్ తప్పదు. ఆ జట్టులోని ప్రధాన బ్యాటర్లు డేవన్ కాన్వే, టామ్ లేథమ్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ మంచి ఫామ్‌లో ఉన్నారు. తాజాగా పాక్, దక్షిణాఫ్రికాతో జరిగిన ముక్కోణపు సిరీస్‌ను కివీస్ సొంతం చేసుకుంది. ఫైనల్‌లో పాక్‌ను ఓడించింది. అయితే, ప్రధాన పేసర్లు టిమ్ సౌథీ, ట్రెంట్ బౌల్ట్, లాకీ ఫెర్గూసన్ లేకుండానే ఆడనున్న నేపథ్యంలో పేస్ విభాగం కాస్త బలహీనంగానే ఉంది. ఆ జట్టు కెప్టెన్ మిచెల్ సాంట్నర్ నుంచి టీమ్ఇండియాకు ప్రమాదం తప్పదు. గతేడాది భారత్ పిచ్‌లపైనే సాంట్నర్ విజృంభించిన సంగతి తెలిసిందే. ఇక ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర తలకు బలమైన గాయం కారణంగా అతడి రాకపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. కివీస్ బౌలింగ్‌తో పోలిస్తే బ్యాటింగ్ బలంగా ఉంది. ఇది టీమ్ఇండియా బౌలింగ్‌కు పరీక్ష ఎదురుకానుంది.

చివరిగా..: ఎలాంటి సమస్యలు లేకుండా సెమీస్‌కు చేరుకోవాలంటే భారత్ మూడు మ్యాచుల్లోనూ గెలవాలి. అలా కాకుండా, ఏమాత్రం ఒక్క అడుగు పొరపాటున పడినా.. గ్రూప్ స్టేజ్‌ను దాటడమూ కష్టమే అవుతుంది. ఆసియా కప్ 2022లో గ్రూప్ స్టేజ్‌లో భారత్ ఒకే ఒక్క మ్యాచ్‌ను గెలిచింది. దీంతో సెమీస్‌కు కూడా చేరలేక విమర్శలను ఎదుర్కొన్న సంగతిని గుర్తుంచుకోవాలి.



# భారత్‌దే ట్రోఫీ.. టాప్ స్కోరర్‌గా రోహిత్: ఆసీస్ మాజీ కెప్టెన్

ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా టీమ్ఇండియా నిలుస్తుందని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ జోస్యం చెప్పాడు. అలాగే భారత కెప్టెన్ రోహిత్ శర్మ అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలుస్తాడని క్లార్క్ వ్యాఖ్యానించాడు. ఒక్కసారి అతడు కుదురుకుంటే ఆపడం ఎవరి వల్లా కాదని.. తాజాగా ఇంగ్లండ్‌తో సిరీస్‌లో ఫామ్ అందుకోవడం టీమ్ఇండియాకు కలిసొచ్చే అంశమని స్పష్టం చేశాడు.

"భారతే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలవబోతుందని చెబుతున్నా. సారథి రోహిత్ శర్మ మళ్లీ ఫామ్‌లోకి రావడం బాగుంది. అందుకే, టీమ్ఇండియా టైటిల్‌ను సొంతం చేసుకోగలదని భావిస్తున్నా. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించే బ్యాటర్‌గానూ నిలుస్తాడు. ఇక టాప్ వికెట్ టేకర్‌గా జోఫ్రా ఆర్చర్ అవుతాడనుకుంటున్నా. జట్టుపరంగా ఇంగ్లండ్‌కు టైటిల్ అవకాశాలు తక్కువే. కానీ, ఆ జట్టులో అతడే సూపర్ స్టార్. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ట్రావిస్ హెడ్ నిలుస్తాడనుకుంటున్నా. ఐపీఎల్ ఫామ్ కొనసాగిస్తాడని ఆశిస్తున్నా. గత వన్డే ప్రపంచ కప్‌లోనూ కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు" అని క్లార్క్ వెల్లడించాడు.

గేల్ రికార్డుపై విరాట్ గురి

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగుతోన్న విరాట్ కోహ్లీ ముంగిట ఓ రికారు ఉంది. అదీనూ యూనివరుల్ బాస్ క్రిస్ గేల్ రికార్డు కావడం గమనార్హం. ఇప్పటి వరకు ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో విరాట్ కోహ్లీ 13 మ్యాచుల్లో 529 పరుగులు చేశాడు. కెరీర్‌లో ఇదే చివరి ఛాంపియన్స్ ట్రోఫీగా భావిస్తోన్న విరాట్ మరో 263 పరుగులు చేస్తే.. టోర్నీలోనే అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా అవతరిస్తాడు. ప్రస్తుతం క్రిస్ గేల్ (791) అందరికంటే ముందున్నాడు. ఈ జాబితాలో శిఖర్ ధావన్ (701) మూడో స్థానంలో ఉన్నాడు. ఫిబ్రవరి 19 నుంచి టోర్నీ ప్రారంభం కానుండగా.. భారత్ తన తొలి మ్యాచ్‌లో ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఫిబ్రవరి 23న పాక్‌తో, మార్చి 2న న్యూజిలాండ్‌తో భారత్ ఆడనుంది.



# అలా కొడితే బౌండరీయే అన్న రోహిత్.. 'క్యా షాట్ హై' అని మెచ్చుకున్న పంత్

ఇంగ్లండ్‌ను వన్డే సిరీస్‌లో వైట్ వాష్ చేసి టీమ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీలోకి మరింత ఆత్మవిశ్వాసంతో అడుగుపెట్టింది. గత శనివారం దుబాయ్‌కు భారత జట్టు (చేరుకుంది. బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఆటగాళ్లు నెట్స్‌లో తీవ్రంగా సాధన చేస్తున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, షమీ తదితరులు ప్రాక్టీస్ చేశారు. ఈ సమయంలో ఆటగాళ్లు, కోచింగ్ స్టాఫ్ ఎంతో ఉత్సాహంగా కనిపించారు. మధ్య మధ్యలో ఆటగాళ్లు జోకులు వేసుకుంటూ సరదా సంభాషణలు కొనసాగించారు.

'అంచనా వేసి బంతిని ఆడండి.. కవర్ ఫీల్డర్‌ను అధిగమిస్తే అది బౌండరీయే' అని రోహిత్ శర్మ అనగా కెమెరాలు అతడివైపు తిరిగాయి. ఆ తర్వాత హార్దిక్.. రవీంద్ర జడేజాతో గుజరాతీలో ఏదో మాట్లాడుతూ కనిపించాడు. అనంతరం రోహిత్ టెన్నిస్ బాల్‌తో క్యాచ్‌ల ప్రాక్టీస్ సెషన్ నిర్వహించగా.. ఆటగాళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఇక బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసిన హార్దిక్ పాండ్య (తనలో తాను మాట్లాడుకోవడం నవ్వులు తెప్పించింది. బంతిని అంచనా వేయడంలో తప్పు చేసినట్లు గ్రహించిన హార్దిక్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. "బంతి బ్యాట్ బాటమ్ పార్ట్‌ను తాకింది. కొట్టాలనుకుంటే కొట్టు" అని తనలో తాను మాట్లాడుకున్నాడు. ఇక గిల్ పక్కనే బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసిన కోహ్లీ.. 'ఆటను ఎంజాయ్ చేయ్' అని అన్నాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్‌కు సలహాలు ఇస్తూ హార్దిక్ కనిపించాడు.

ఆ తర్వాత కెమెరాలు 'షాట్ ఆఫ్ ది డే'ను క్యాప్చర్ చేశాయి. అది కొట్టింది ఎవరో కాదు.. హర్షిత్ రాణా. బంతి చాలా దూరం వెళ్లడంతో.. రిషభ్ పంత్ 'క్యా షాట్ హై' అంటూ ప్రశంసించాడు. అయితే.. బ్యాటింగ్ కోచ్ నాయర్ మాత్రం కాస్త దూకుడు తగ్గించాలని రాణాకు సూచించాడు.

# ఆష్లీ అదరహో

గుజరాత్ జెయింట్స్ అదరగొట్టింది. ఈ ఏడాది మహిళల ప్రీమియర్ లీగ్‌లో తొలి విజయాన్నందుకుంది. ఫామ్‌ను కొనసాగిస్తూ ఆష్లీ గార్డ్‌నర్ ఆల్‌రౌండ్ మెరుపులు మెరిపించిన వేళ.. యూపీ వారియర్స్‌ను గుజరాత్ అలవోకగా ఓడించింది. డాటిన్, ప్రియా మిశ్రా, హర్లీన్ డియోల్ కూడా గుజరాత్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ డబ్ల్యూపీఎల్‌లో వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఛేదించిన జట్టే నెగ్గడం విశేషం.

వదోదర: మహిళల ప్రీమియర్ లీగ్‌లో తొలి మ్యాచ్‌లో ఓటమి చవిచూసిన గుజరాత్ జెయింట్స్.. ఆదివారం తన రెండో మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో యూపీ వారియర్స్‌పై విజయం సాధించింది. మొదట వారియర్స్ 9 వికెట్లకు 143 పరుగులే చేయగలిగింది. ప్రియా మిశ్రా (3/25), డాటిన్ (2/34), ఆష్లీ గార్డ్‌నర్ (2/39) ఆ జట్టుకు కళ్లెం వేశారు. దీప్తి శర్మ (39బీ 27 బంతుల్లో 6ఐ4) టాప్ స్కోరర్. ఆష్లీ గార్డ్‌నర్ (52బీ 32 బంతుల్లో 5ఐ4, 3ఐ6)తో పాటు హర్లీన్ డియోల్ (34 నాటౌట్‌బీ 30 బంతుల్లో 4ఐ4), డాటిన్ (33 నాటౌట్‌బీ 18 బంతుల్లో 3ఐ4, 2ఐ6) మెరవడంతో లక్ష్యాన్ని గుజరాత్ 18 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. సోఫీ ఎకిల్‌స్టోన్ (2/16) బంతితో రాణించింది. గార్డ్‌నర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. పేలవంగా మొదలైనా..: స్వల్ప ఛేదనలో ఆరంభంలోనే గుజరాత్‌కు షాక్ తగిలింది. ఆ జట్టు రెండు పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఆ దశలో పట్టుదలతో నిలిచిన ఆష్లీ గార్డ్‌నర్.. ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. ధాటిగా బ్యాటింగ్ చేసిన ఆమె.. సైమా ఓవర్లో రెండు సిక్స్‌లు బాదేసింది.

# హార్దిక్.. బుమ్రా టాలెంట్‌ను అప్పుడలా గుర్తించాం: నీతా అంబానీ



: ముంబయి ఇండియన్స్ (జట్టులో అద్భుతమైన టాలెంటెడ్ ప్లేయర్లు ఉన్నారు. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్.. ఇలా చెబుతూపోతే పెద్ద లిస్టే ఉంది. హార్దిక్, బుమ్రా వంటి నాణ్యమైన ప్లేయర్లను తాము ఎలా గుర్తించామనే విషయాన్ని రిలయన్స్ ఫౌండేషన్ ఫౌండర్, ఛైర్‌పర్సన్ నీతా అంబానీ వెల్లడించారు. బోస్టన్ వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో నీతా అంబానీ మాట్లాడారు.

"ఐపీఎల్‌లో మాకు ఫిక్స్‌డ్ బడ్జెట్ ఉంటుంది. ప్రతి జట్టూ ఆ మొత్తాన్ని వెచ్చించాలి. దీంతో టాలెంటెడ్ క్రికెటర్లను గుర్తించేందుకు చాలా మార్గాలను అన్వేషించాం. ప్రతి రంజీ మ్యాచ్‌కు వెళ్లడం నాకు ఇప్పటికీ గుర్తుంది. దేశవాళీ మ్యాచ్‌లను వీక్షించడం వల్ల నాణ్యమైన క్రికెటర్లను తెలుసుకోవడం సులువుతుందని మా బృందం అర్థం చేసుకుంది. ఇలా ఓ రోజు మా బృందం ఇద్దరు కుర్రాళ్లను ఎంపిక చేసి క్యాంప్‌నకు తీసుకొచ్చింది. అప్పటికి వారిద్దరూ చాలా బక్కపలచగా ఉన్నారు. వారిద్దరితో నేను మాట్లాడా. గత మూడేళ్ల నుంచి కేవలం మ్యాగీ, నూడుల్స్ మాత్రమే తినేవాళ్లమని చెప్పారు. ఎందుకు అని అడిగితే.. తమవద్ద తగినంత డబ్బులు లేవనేది వారి సమాధానం. అలాంటి పరిస్థితుల్లోనూ వారిలో నేను ఆటపట్ల నిబద్ధత, ఉత్సాహం, అభిరుచిని గమనించా. ఆ ఇద్దరే ప్రస్తుతం ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్య, కృనాల్ పాండ్య సోదరులు. ఇదంతా 2015లో జరిగింది. పాండ్యను తొలిసారి 10వేల యూఎస్ డాలర్లకు వేలంలో తీసుకున్నాం. ఇప్పుడు అతడు మా సారథి.

# భాగ్యశ్రీ బోర్సేకి మరో బంపర్ ఆఫర్.. స్టార్ హీరో సరసన ఛాన్స్

'మిస్టర్ బచ్చన్'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి తన డ్యాన్స్‌తో ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే ( ఆ సినిమా తర్వాత ఈ బ్యూటీ వరుస ఆఫర్లు అందుకుంటూ అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా భాగ్యశ్రీ ఓ బంపర్ ఆఫర్ అందుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమిళ స్టార్ హీరో సూర్య సరసన ఓ సినిమాలో నటించనున్నట్లు కోలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది.



సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ సినిమా రానున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్‌గా భాగ్యశ్రీని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఆమెతో చర్చలు జరిపారని ఈ ప్రాజెక్ట్‌కు ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. ఈ ఏడాది మే నెలలో దీని షూటింగ్ ప్రారంభించనున్నారట సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈ సినిమా రానుందని జీవీ ప్రకాశ్ దీనికి సంగీతం అందించనున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే రానున్నరోజుల్లో భాగ్యశ్రీ బిజీ హీరోయిన్‌గా మారడం ఖాయమంటున్నారు అభిమానులు.

ఇప్పటికే భాగ్యశ్రీ చేతిలో వరుస సినిమాలు ఉన్నాయి. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'కాంత' ఇందులో దుల్కర్ సరసన భాగ్యశ్రీ కనిపించనున్నారు. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్ఘీస్ నిర్మాతలు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. మహేశ్ దర్శకత్వంలో యంగ్ హీరో రామ్ పోతినేని నటిస్తున్న చిత్రంలోనూ భాగ్యశ్రీ నటిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. వీటితో పాటు విజయ్ దేవరకొండ- గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో రానున్న 'కింగ్‌డమ్'లో ( ఈమెను ఎంపిక చేసినట్లు సమాచారం.

# వారిపై కామెంట్స్.. క్లారిటీ ఇచ్చిన నిర్మాత

'రిటర్న్ ఆఫ్ డ్రాగన్' ( ఈవెంట్‌లో 'బేబీ' నిర్మాత ఎస్‌కేఎన్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. సోషల్‌మీడియాలో చర్చనీయాంశంగా మారిన దీనిని ఉద్దేశించి తాజాగా ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ పెట్టారు. "సరదా కోసమో, ఫ్లోలో చెప్పడంలోనే ఓ కాంట్రావర్సీకి రూట్ వేసే స్టేట్‌మెంట్ ఇచ్చారు. కానీ దాన్ని హీరోయిన్ వైష్ణవీ చైతన్యకు ముడిపెట్టి చూడడం సరి కాదేమో?" అని ఓ విలేకరి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టగా.. "ఈ మధ్య చాలా మంది వినోదం కన్నా వివాదానికే ఆసక్తి చూపిస్తున్నారు. ఏం చేస్తాం చెప్పండి" అని సమాధానం ఇచ్చారు.



అసలేం జరిగిందంటే..:

ప్రదీప్ రంగనాథన్ నటించిన లవ్, రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో ఇది తెరకెక్కింది. తెలుగులో ఈ సినిమాను 'రిటర్న్ ఆఫ్ డ్రాగన్' పేరుతో విడుదల చేస్తున్నారు. ఫిబ్రవరి 21న తమిళ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లో జరిగింది. ఇందులో పాల్గొన్న ఎస్‌కేఎన్ మాట్లాడుతూ.. "మేము ఆ అమ్మాయిలను అభిమానిస్తాం. ఎందుకంటే.. ఆ భాష వచ్చిన అమ్మాయిలను ప్రోత్సహిస్తే ఏమౌతుందో ఈమధ్యే తెలుసుకున్నాం. ఇకనుంచి వారిని ప్రోత్సహించకూడదని నేను, దర్శకుడు సాయిరాజేశ్ నిర్ణయించుకున్నాం" అని అన్నారు. ఆయన వ్యాఖ్యలు వైరల్‌గా మారడంతో పలువురు నెటిజన్లు.. 'బేబీ' కథానాయిక వైష్ణవీ చైతన్యను ఉద్దేశించే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని మాట్లాడుకున్నారు. 'బేబీ' దర్శక నిర్మాతలను ఆమె ఇబ్బంది పెట్టిందని.. అందుకే ఆయన ఈవిధంగా మాట్లాడారని ఆరోపణలు చేశారు.

# బికినీ కంటే ఘాటుగా శ్రీముఖి గ్లామర్ ట్రీట్

టెలివిజన్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న యాంకర్ శ్రీముఖి, ఇప్పుడు తన సోషల్ మీడియాలో గ్లామర్ తో మరింతగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఆమె కెరీర్ ప్రారంభంలోనే ఎనర్జిటిక్ యాంకరింగ్‌తో అభిమానులను సంపాదించుకుంది. బుల్లితెరపై వరుసగా రియాలిటీ షోలు, ఈవెంట్ హోస్టింగ్ చేస్తూ, ఆ తర్వాత వెండితెరకు అడుగుపెట్టింది.

మొదటి సినిమాలు పెద్దగా విజయవంతం కాకపోయినా, ఆమె యాంకరింగ్‌తో తిరుగులేని క్రేజ్‌ను అందుకుంది. శ్రీముఖి కెరీర్‌లో కీలక మలుపు బిగ్ బాస్ షోతో వచ్చింది. ఈ షో ద్వారా ఆమెకి ప్రేక్షకుల్లో మరింత క్రేజ్ పెరిగింది. సీనియర్ యాంకర్ల సరసన నిలిచేందుకు ప్రయత్నించిన శ్రీముఖి, తన స్టైల్, హాస్యప్రాయం, గ్లామర్ మేకోవర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.

ఇప్పుడు టెలివిజన్ ప్రోగ్రామ్స్ తో పాటు వెబ్ షోలు, ఓటీటీ కంటెంట్, ప్రత్యేక ఈవెంట్లకు హోస్ట్‌గా మారుతూ తన మార్కును కొనసాగిస్తోంది. ఇటీవల శ్రీముఖి తన సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. థాయిలాండ్‌లోని ఫుకెట్ బీచ్‌లో శ్రీముఖి బ్లాక్ బీచ్ వేర్ లో స్టన్నింగ్ లుక్‌లో



కనిపించింది. బీచ్ బ్రీజ్, సముద్రపు వెన్యూ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేస్తూ ఉంది.మోకాళ్ల వరకూ ఉన్న స్కర్ట్, నెట్ మేస్ టాప్‌తో ఆమె లుక్ మరింత గ్లామర్‌గా కనిపిస్తోంది. శ్రీముఖి స్టైల్‌లోని ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ అభిమానులకు న్యూ ఫీల్ ఇస్తోంది. ఈ ఫోటోలపై నెటిజన్లు పాజిటివ్‌గా స్పందిస్తున్నారు. 'బికినీ కంటే స్టైలిష్ గా ఉంది', 'ట్రెడిషనల్ యాంకర్ గ్లామర్ డోస్ పెంచింది' అంటూ కామెంట్లు పెడుతున్నారు. శ్రీముఖి సాధారణంగా ట్రెడిషనల్, స్టైలిష్ లుక్స్‌లోనే కనిపించే అలవాటు ఉండగా, ఈసారి మరింత ఘాటుగా కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచింది.

# అలియా ఘనత.. అత్యంత ప్రభావవంతమైన నటిగా గుర్తింపు

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియాభట్ మరోసారి ఘనతను సాధించారు. ఇన్‌స్టాలో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన నటీమణుల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ హైప్ ఆడిటర్ తాజాగా విడుదల చేసిన నివేదికలో అలియా రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలను వెనక్కినెట్టి అలియా టాప్‌లో ఉండడం విశేషం. దీంతో అలియా సినీరంగంలో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు.



సోషల్ మీడియాలో ఈ స్టార్ హీరోయిన్‌కు ఉన్న ఫాలోయింగ్ తెలిసిందే. ఇన్‌స్టాలో ఈ బ్యూటీని ఏకంగా 8 కోట్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఎప్పుడూ తన సినిమా విశేషాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా అలియా అభిమానులతో పంచుకుంటుంటారు. ఫొటోషూట్‌లతో నిత్యం ఆకట్టుకుంటుంటారు. ఇక అలియా గతేడాది కూడా టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఆఫ్ 2024' (ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు) జాబితాలో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే.

సినిమాల విషయానికొస్తే.. చివరిసారి 'జిగ్రా'తో అలియా పలకరించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రం మిశ్రమ ఫలితాలకు పరిమితమైంది. కొన్ని రోజులుగా ఈమెకు సంబంధించిన పలు వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్- హనురాఘవపూడి కాంబినేషన్‌లో రానున్న సినిమాలో అలియా యువరాణి పాత్రలో మెరవనున్నట్లు టాక్ వినిపిస్తోంది. అలాగే టాలెంటెడ్ దర్శకుడు నాగ్ అశ్విన్ సినిమాలోనూ ఆమె నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# ఈ ఈవెంట్‌ను జీవితాంతం గుర్తుపెట్టుకుంటా..: తమన్

తలసీమియా బాధిత చిన్నారుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ (%ఉష్ట్రుఝఎఝఅ%) మ్యూజికల్ నైట్ నిర్వహించిన విషయం తెలిసిందే. దీనిని ఉద్దేశించి తాజాగా తమన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని తాను ఎప్పటికీ మర్చిపోనని అన్నారు.




"ఈ ఈవెంట్‌ను జీవితాంతం మర్చిపోలేను. ఇలాంటి అవకాశాన్ని కల్పించిన నారా భువనేశ్వరి మేడమ్‌కు ధన్యవాదాలు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, లోకేశ్, బాలకృష్ణల ఎదుట పెర్ఫార్మెన్స్ ఇవ్వడం ఆనందంగా ఉంది. మన ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఈవెంట్‌ను బ్లాక్‌బస్టర్ చేసినందుకు ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు.

శనివారం సాయంత్రం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన 'యుఫోరియా మ్యూజికల్ నైట్' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. తన బృందంతో కలిసి తమన్ పలు సినిమా పాటలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఇందులో పాల్గొన్న పవన్ కల్యాణ్ ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. తలసీమియా బాధితుల చికిత్స కోసం త్వరలోనే ఎన్టీఆర్ ట్రస్ట్‌కు రూ.50లక్షలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు.

# రాజమౌళి సినిమాలకు లాజిక్ అవసరం లేదు: కరణ్ జోహార్

: గొప్ప సినిమాలకు లాజిక్‌తో అవసరం లేదని బాలీవుడ్ ప్రముఖ నిర్మాత, దర్శకుడు కరణ్ జోహార్ అన్నారు. దర్శకుడికి తన కథపై నమ్మకం ఉంటే సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు. అగ్ర హీరోల సినిమాలకు దర్శకత్వం వహించిన కరణ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమా విజయంపై తన అభిప్రాయాలను వివరించారు. రాజమౌళి, సందీప్ వంగా (%ఝఅనవవజూ =వఽఎ ఝఅష్ట్రు%), అనిల్ శర్మల చిత్రాల గురించి ప్రస్తావించారు.

"కొన్ని సినిమాలు లాజిక్ కంటే నమ్మకం ఆధారంగా హిట్ అవుతాయి. గొప్ప దర్శకుల సినిమాల్లో ఈ విషయం స్పష్టంగా తెలుస్తుంది. సినిమాపై నమ్మకం ఉంటే ప్రేక్షకులు లాజిక్ గురించి పట్టించుకోరని వారు నిరూపించారు. ఉదాహరణకు రాజమౌళి సినిమాలను పరిశీలిస్తే.. ఆయన చిత్రాల్లో లాజిక్‌ల గురించి ప్రేక్షకులు ఎప్పుడూ మాట్లాడరు. ఆయనకు తన కథపై పూర్తి నమ్మకం ఉంటుంది. ఎలాంటి సన్నివేశాన్నైనా ప్రేక్షకులకు నమ్మకం కలిగేలా తెరకెక్కించగలరు. ఆర్ఆర్ఆర్, యానిమల్, గదర్ ఇలాంటివాటికి కూడా ఇదే వర్తిస్తుంది. వీటి హిట్‌కు ఆయా దర్శకులపై ఉన్న నమ్మకం కూడా ఒక కారణం. ఒక వ్యక్తి హ్యాండ్ పంప్‌తో 1000 మందిని కొడుతున్నట్లు చూపించినా అది సాధ్యమా, కాదా అని ఎవరూ చూడరు. సన్నీ దేవోల్ ఏదైనా చేయగలడని దర్శకుడు అనిల్‌శర్మ నమ్మారు. దాన్నే తెరపై చూపించారు. దీంతో ప్రేక్షకులు కూడా నమ్మారు. ఫలితంగా 'గదర్ 2' బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. సినిమా విజయం పూర్తిగా విశ్వాసంపై ఆధారపడి ఉంటుంది. లాజిక్‌ల గురించి ఆలోచించడం వల్ల ఉపయోగం ఉండదు. సినిమాను వినోదం కోసం మాత్రమే చూడాలి" అని కరణ్ అన్నారు.





1998లో 'కుచ్ కుచ్ హోతా హై' సినిమాతో దర్శకుడిగా కరణ్‌జోహార్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. అప్పటినుంచి వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ధర్మ ప్రొడక్షన్స్ పేరుతో నిర్మాణసంస్థను ప్రారంభించారు. దర్శకుడిగా, నిర్మాతగా, రచయితగా వర్క్ చేస్తున్నారు. గతేడాది ఐదు సినిమాలకు నిర్మాతగా వ్యవహరించిన కరణ్ ప్రస్తుతం 'ధడక్ 2'తో బిజీగా ఉన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదినం వేడుకలు

## నగర పార్టీ ఆధ్వర్యంలో 71 కేజీల భారీ కేక్ కటింగ్

## టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు







కరీంనగర్, ఫిబ్రవరి 17(భారత శక్తి):కారణజన్ముడు, తెలంగాణ ఉద్యమ వ్యూహకర్త, బంగారు తెలంగాణ రూపశిల్పి, అపర భగీరథుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం వేడుకలు నగర్ బిఆర్ఎస్, బిఆర్ఎస్వీ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం నగరంలోని తెలంగాణ చౌక్ లో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్, బీ ఆర్ ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కెసిఆర్ 71వ పుట్టినరోజును పురస్కరించుకొని 71 కేజీల భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసారు.. అలాగే శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి పూలు పండ్లు, మొక్కల పంపిణీ చేశారు. అనంతరం కూరగాయలు అమ్మవారికి అల్పాహార వితరణ చేశారు. అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు జివి.రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డివేణి మధు, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, మండల పార్టీ అధ్యక్షులు కాసారం శ్రీనివాస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు సౌకత్, పార్టీ యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్, పార్టీ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ, మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ డివిజన్ ఇంచార్జీలు, పార్టీ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పదవికి అన్యాయం చేసే కంటే రాజీనామా చేయటమే మేలు : అడ్వకేట్ జక్కుల వీరయ్య.



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 17:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ లుకలుకలు బయటపడ్డాయి. ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు జక్కుల వీరయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన రాజీనామాను బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కమిటీకి లేఖ వ్రాయడం జరిగిందని చెప్తూనే తన రాజీనామాకు గల కారణాలను బయటకు చెప్పి అసోసియేషన్ పరువును తగ్గించదల్చుకోలేనని తెలిపారు. కానీ సమాజానికే దిక్సూచిగా ఉండవలసిన న్యాయవాదులు,(కమిటీ) కనీసం లోపాలను, తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించలేని పరిస్థితుల్లో ఉండటం సమాజానికి, అసోసియేషన్ కు మంచిది కాదని పేర్కొన్నారు. కనీసం కమిటీలో మెంబర్లు కూడా కానీ న్యాయవాదులు మొత్తం కార్యకలాపాలు నిర్వహించటం, ఇదేమిటని ప్రశ్నిస్తే అధ్యక్షులు చెప్పారని చెప్పటం చివరకు తీర్మానంలో కూడా అధ్యక్షులు లేదా ప్రధాన కార్యదర్శి సంతకం చేయవలసిన చోట వేరే వారితో చేయించడం,అంటే కమిటీ సభ్యులందరూ కీలుబొమ్మలుగా ఉండాలని పరోక్షంగా ఎద్దేవా చేస్తుంటే, వారితో ప్రత్యక్ష గొడవకు దిగి న్యాయవాద వృత్తిని చిల్లర చేయదలుచుకోలేదన్నారు. అలాగని మౌనంగా ఉండి తన వ్యక్తిత్వాన్ని చంపుకోలేనని తాను ఎన్నికై దాదాపు సంవత్సరం దాటిన కనీసం ఒక్క సమావేశం లేదని, మెంబర్ షిప్ లేదని కనీసం న్యాయవాదుల సమస్యలు వినే పరిస్థితి కూడా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కు లేదని, ఈ పరిస్థితుల్లో తాను బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా ఉండి ఆ పదవికి అన్యాయం చేసే కంటే రాజీనామా చేయటమే మంచిదని భావించి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. నేటి వరకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని జక్కుల వీరయ్య తెలిపారు.

::కమిటీలో అధ్యక్షుడు తప్ప మిగతావారందరు డమ్మీలే::

రాజకీయ నాయకుడుగా బీఆర్ఎస్ పార్టీలో తన దృష్టికి వచ్చిన అనేక సమస్యలను ఎదుర్కొని నాటి ఎమ్మెల్యే పనితీరును బహిరంగంగానే ప్రశ్నించి పార్టీ నుండి బహిష్కరించబడి అనేక పరిణామాల తర్వాత కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న న్యాయవాది జక్కుల వీరయ్య తన చుట్టూ జరిగే అవినీతి అక్రమాలను ఖండిస్తూ తన పోకడకు ఎవరు అడ్డం వచ్చినా లెక్క చేయక ముక్కుసూటిగా పనిచేసే వ్యక్తిత్వం గల నాయకుడిగా పేరుగాంచాడు. బార్ అసోసియేషన్ లో అదే తరహాలో తన ప్రమేయం లేకుండానే ఎలాంటి సమావేశాలు నిర్వహించకుండానే తన సంతకాలను కూడా ఇతరులు పెడుతున్నారన్న ఆవేదన ఒకపక్క, అసలు బార్ అసోసియేషన్ కమిటీలో అధ్యక్షుడు తప్ప మిగతావారందరు డమ్మీలేనని నేటి వరకు ఎలాంటి అడ్వకేట్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసిందే లేదని ఫాల్స్ ప్రెస్టేజ్ కోసం తాను ప్రధాన కార్యదర్శి పదవిని తను చేయలేనంటూ బహిర్గతంగా రాజీనామా చేయడం ప్రజల్లో చర్చనీయాంశమైంది.

# అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఫిబ్రవరి,17(భారత శక్తి ) : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని, కడప మండలం దౌలతాపురం కు చెందిన సీతంగారి నాగరాజు అభయ హస్తం పెన్షన్ మంజూరు చేయసలని అభ్యర్థించారు. వి.ఎన్. పల్లి మండలం కీర్తిపల్లి కు చెందిన రామ లింగా రెడ్డి తన భూమి బెంగుళూరు – విజయవాడ రోడ్డు విస్తరణ లో పోయిందని నష్టపరిహారం వచ్చేలాగున చర్యలు తీసుకోవాలని కోరారు.కడప అక్కాయపల్లికి చెందిన వి. స్వరూప జనన ధృవీకరణ పత్రం ఇప్పించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి:హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి17:ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వై. వి. గణేష్ వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 70 వినతులను ప్రజలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో శ్రీను, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కుటుంబ అభిమానంతో రాజకీయాల్లోకి రజితా రెడ్డి

## రాజకీయ బ్యాక్ గ్రౌండ్ ఏమీలేదు

## పార్టీలో చురుకైన కార్యకర్తగా గుర్తింపు

## డిసిసి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియామకం





కరీంనగర్, ఫిబ్రవరి 17(భారత శక్తి):రాజకీయాల్లోకి రావాలన్న, ఎదుగాలన్న, ఉన్నతమైన పదవులు పొందాలన్న, పార్టీలో కొనసాగాలన్న రాజకీయ గురువు, బ్యాక్ గ్రౌండ్ లేకుండా రాజకీయాల్లో ఎదగలేమనేది నానుడి ఉవాచ.రాజకీయాల్లో ఎలాంటి అనుభవం లేదు కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వై ఎస్ రాజశఖర్ రెడ్డి కుటుంబ అభిమానంతో 2021వ సంవత్సరం నుంచి చురుకైన మహిళా కార్యకర్తగా గుర్తింపు పొంది ముందుకు సాగుతుంది వెన్నం రజితా రెడ్డి. 2021లో తెలంగాణ రాష్ట్రంలో వై ఎస్ ఆర్ కుమార్తె వై ఎస్ షర్మిల స్థాపించిన వై ఎస్ ఆర్ టి పి లో చేరి జిల్లా పార్టీలో జిల్లా అధ్యక్షురాలిగా కొనసాగారు.అలాగే షర్మిల తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన పాదయాత్రలో చురుగ్గా పాల్గొని వై ఎస్ ఆర్ కుటుంబంలో మంచి పేరును సంపాదించారు. అయితే 2023వ సంవత్సరంలో వై ఎస్ ఆర్ తెలంగాణ పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం కాకముందు, కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మహిళా కార్యకర్తగా చేరారు. అప్పటి నుంచి పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ నాయకుల మన్ననలను పొందింది..ఆ క్రమంలోనే కార్యకర్త స్తాయి నుంచి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ నియామకం అయింది.నిత్యం పార్టీలో అందరితో కలిసిపోయి ఉండటంతో, కార్యక్రమాలకు అందుబాటులో ఉండటంతోనే పార్టీలో రజితారెడ్డి కి పేరుంది.

ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పాల్గొంటుందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి సమక్షంలో వెన్నం రజితా రెడ్డిని డిసిసి మహిళా కాంగ్రెస్ విభాగం ఉపాధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా రజితా రెడ్డి మాట్లాడుతూ పార్టీ అప్పగించిన కార్యక్రమాన్ని పార్టీ పెద్దల సహకారంతో విజయవంతం చేస్తానని చెప్పారు. నాపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షురాలికి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు కె. సత్యనారాయణ,సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు సత్యప్రసన్నరెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు.

# మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి: స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్ రావు




కరీంనగర్, ఫిబ్రవరి 17(భారత శక్తి):విద్యను వ్యాపారం చేయలేదని సేవచేస్తున్నానని, మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రులను కోరారు. సోమవారం వాల్మీకి పాఠశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాపారం చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని నిస్వార్థంగా సేవ చేయలేరన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని వేల కోట్ల సంపాదించిన కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి, పార్టీలు కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుతలేదనీ ఆరోపించారు.తనను గెలిపిస్తే ఆరు సంవత్సరాలలో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి కోచింగ్ సెంటర్లు, రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని హామీచ్చారు.. ఎమ్మెల్సీ అభ్యర్థులు వేలకోట్ల రూపాయలతో ఎన్నికలకు వస్తున్నారనీ పట్టభద్రులు ఆలోచించాలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు మాటలు వేశారని, ప్రస్తుతం రియంబర్స్మెంట్ రాక చాలామంది విద్యార్థులు చదువును కొనసాగించలేక పోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రస్మ తరుపున ప్రతి ఒక్క పాఠశాల 500 ఓటర్లను బాధ్యతగా తీసుకొని డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసి తన గెలుపు కోసం ప్రణాళిక రచించామన్నారు. జర్నలిస్టులకు ఇండస్థలాలు, ఉపాధ్యాయులకు సమస్యలను శాసనమండలిలో వినిపిస్తానన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటిల్లో మానేరు విద్యార్థులకు పతకాలు: మానేరు ఛైర్మన్ అనంతరెడ్డి

కరీంనగర్, ఫిబ్రవరి 17(భారత శక్తి):రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన తొలి రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీల్లో కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. పోటిల్లో పాఠశాల నుంచి 5 గురు విద్యార్థులు పాల్గొనగా టీం ఓవరాల్ చాంపియన్ షిప్ తో పాటు ఆర్ నిక్సిత్, ఎన్ ప్రకాశ్, కె వికాస్‌లు బంగారు, ఐ రాంతేజ, టీ మహావీర్‌లు కాంస్య పతకాలను కైవసం చేసుకొన్నారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. ఆత్మరక్షణకు, ఆత్మస్థైర్యానికి కరాటే క్రీడ దోహదపడుతుందన్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో జాతీయ పోటిల్లో బంగారు పతకాలు సాధించి




తెలంగాణకు, జిల్లాకు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్‌లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy